22-8Pg1exHMNWJQEBLT.qxd:22-8Pg1exHMNWJQEBLT.qxd 1/1/02 6:45 AM Page 1

సాహిత్య గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 204 పేజీలు: 12 వెల: 6.50

జార్ఖండ్ మాజీ సిఎం చంపయి సోరెన్ కొత్త పార్టీ 2లో

జన్ పోషణ్ కేంద్రాలుగా రేషన్ షాపులు 5లో




# భారత్ బంద్ ప్రశాంతం

## కొన్ని చోట్ల లాఠీ-ఛార్జి, ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చని చెపుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసన తెలుపుతూ దళిత ఆదివాసీ వర్గాలు నిర్వహించిన భారత్‌బంద్ కొన్ని రాష్ట్రాల్లో ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఎస్సీఎస్టీ కేటగిరీలో ఉపకులాల వర్గీకరణ చేసుకోవచ్చన్న తీర్పు కొందరు ఎస్సీ ఎస్టీలకు నచ్చలేదు. దీనితో వారంతా దేశవ్యాప్తబంద్‌కు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్‌కు మిశ్రమ స్పందన కనిపించింది. రాజకీయ, సామాజిక సంస్థలు, సంఘాలనుంచి అంతంతమాత్రంగానే స్పందన వచ్చింది. బీహార్‌లో వాహనట్రాఫిక్‌కు కొన్ని జిల్లాల్లో అంతరాయం కలి గింది. రైళ్ల రాకపోకలను నిరసనకారులు దర్భంగా, బుక్సర్ రైల్వే స్టేషన్లలో అడ్డుకున్నారు. పాట్నా, హాజీపూర్, దర్భంగా, జెహనాబాద్, బెగు సరాయి జిల్లాల్లోకూడా కొంతమేర బంద్ ప్రభావం కనిపించింది. స్వతంత్ర లోక్‌సభ ఎంపి పూర్నియా ప్రతినిధి రాజేష్ రంజన్ అలియాస్ పప్పుయాదవ్ ఆయన మద్దతుదారులు కూడా పాట్నా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఎస్సీఎస్టీ రిజర్వేషన్లకు ఎన్డీయే ప్రభుత్వం వ్యతిరేకమని, అందుకే వర్గీకరణను ఆమోదిస్తూ సుప్రీంకోర్టుకు నివేదికిచ్చిందని మండిపడ్డారు. ఆర్జేడీ, ఇతర ఇండియా బ్లాక్ కూటమి నేతలు కూడా బంద్‌కు మద్దతు ప్రకటించారు. జార్ఖండ్‌లో పాక్షికంగా అల్లర్లకు దారితీసింది. రాష్ట్రరోడ్డురవాణా బస్సులు నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన పలాము జిల్లా పర్యటనను రద్దుచేసుకున్నారు. యుపిలో బంద్ విఫలం అయింది. సాధారణ జనజీవనానికి ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు. ప్రయాగరాజ్, ఆగ్రాలలో నిరసనకారులు కలెక్టరేట్ గేటు ఎక్కి నిరసన ప్రదర్శన చేసారు. వీధుల్లో షాపులను మూయించేశారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు లాఠీఛార్జికూడా చేసారు. మధ్యప్రదేశ్‌లో అయితే రాష్ట్ర హోంశాఖ కట్టుదిట్టమైన శాంతిభద్రతల నిర్వహణకు ఆదేశాలిచ్చింది. కాంగ్రెస్ వృద్ధనేత దిగ్విజయ్‌సింగ్ బంద్‌కు తన మద్దతును ప్రకటించారు. తూర్పుప్రాంతంలో ఒడిశాలో కూడా నిరసనలు కొనసాగాయి. భువనేశ్వర్, సంబల్‌పూర్ ప్రాంతాల్లో రైలు, రోడ్డు ట్రాఫిక్‌లకు అంతరాయం కలిగించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు మాత్రం యధావిధిగాపనిచేసాయి. రాజస్థాన్‌లో కొన్ని జిల్లాల్లో షాపులు పూర్తిగా మూతపడ్డాయి. మరికొన్ని చోట్ల పాక్షిక ప్రభావం కనిపించింది.



ఎస్ ఎన్సియా కంపెనీలో బుధవారం మంటలనార్పుతున్న ఫైరింజన్లు

# పేలిన రియాక్టర్

### అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదం

### 16 మంది మృతి.. 50 మందికి గాయాలు


### పది మంది పరిస్థితి విషమం

**అనకాపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఎస్ ఎన్సియా కంపెనీలో భోజనం సమయంలో రియాక్టర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో 16మంది మృతి చెందగా సుమారు 50మంది వరకూ గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. భోజనం సమయంలో రియాక్టర్ పేలడం వలన ప్రమాద తీవ్రత తగ్గిందని లేకుంటే మరింత మంది మృత్యువాత పడేవారమని కార్మికులు చెబుతు

>>2

# పటిష్టంగా శాంతిభద్రతలు

- పోలీసు వ్యవస్థ బలోపేతానికి చర్యలు
- గత ఐదేళ్లలో 46.8% పెరిగిన క్రైమ్ రేటు
- నేర నిరోధానికి అవసరమైతే కొత్త చట్టాలు: సిఎం చంద్రబాబు
- హోంమంత్రి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రభృతుల హాజరు



**విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసింగ్ స్పష్టమైన మార్పు కన్పించే విధంగా కార్యచరణ రూపకల్పన చేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. గత అయిదేళ్లల్లో ఆంధ్రప్రదేశ్‌లో క్రైమ్‌రేట్ భారీగా పెరిగిపోయినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసు శాఖ పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేదన్నారు. పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ఆడబిడ్డలపై ఎవ్వరైనా అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందనే భయం కలిగించాలన్నారు. విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే తానే ఆ ఘటనా స్థలానికి వెళ్తానన్నారు. బుధవారం హోంశాఖపై సిఎం చంద్రబాబునాయుడు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, రాష్ట్ర హోంమంత్రి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు, హోంశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్యాయాలను, అక్రమాలను, రౌడీయిజాన్ని, గంజాయి అక్రమ రవాణాను, మాదక ద్రవ్యాలను పెంచి పోషించిందన్నారు. వీటిని తమ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. 2014-10తో పోల్చితే 2019-24 మధ్య క్రైమ్‌రేటు 46.8శాతం పెరిగిందన్నారు. మహిళలపై నేరాలు 36శాతం, పిల్లలపై క్రైం 152శాతం, మిస్సింగ్ కేసెస్ 84శాతం, సైబర్ క్రైం నేరాలు 134శాతం పెరిగినట్లు అధికారుల నివేదికలు తెలుపు తున్నాయన్నారు. రాష్ట్రంలో పోలీసింగ్‌లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సిఎం అన్నారు. విపత్తు నిర్వహణ సంస్థకు తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25 శాతం నిధుల ఇవ్వక పోగా కేంద్ర నుంచి వచ్చిన నిధులనూ డైవర్ట్ చేశారని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది ఒక రకంగా నేరం అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడ సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. నాటి తెలుగుదేశం హయాంలో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో సిఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో కేంద్రానికి నివేదికలు ఇవ్వాలని తద్వారా కేంద్రం నుంచి నిదులు తెచ్చుకుని ప్రజలకు సాయం చెయ్యవచ్చని సీఎం అన్నారు. సైబర్ క్రైంను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక అధికారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న

>>2



### గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే

# వెలిగొండ ఆలస్యం

### -మంత్రి నిమ్మల

**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమైనాయని, తాము అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఆ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసే చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అధికారుల అంచనా మేరకు రెండేళ్ల కాకుండా ఒక సంవత్సరంలోనే ఆ ప్రాజెక్టు పనులు పూర్తిచేసేం

>>2

### రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో

# సైబర్ క్రైమ్ స్టేషన్లు

## నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

### అరాచక శక్తులను కఠినంగా అణచివేస్తాం: హోంమంత్రి అనిత



**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిసి కెమెరా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, ఎక్కడిక్కడ నేర నియంత్రణకు నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించే అరాచక శక్తులను చట్టప్రకారం నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ప్రజాసమాచార సమావేశ ప్రాంగణంలో ఆమె పాత్రికేయ మాధ్యమాల ప్రతినిధులతో బుధవారం మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల కారణంగా నిఘా వ్యవస్థ దాదాపు నిర్వీర్యమైందన్నారు. ఏపీలో గతంలో 15వేల సిసి కెమెరాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయంలో వీటి నిర్వాహణలో తగిన శ్రద్ధ చూపలేదన్నారు. చాలా చోట్ల వేల సంఖ్యలో సిసి కెమెరాలు పనిచేస్తున్న పరిస్థితి లేదన్నారు. అందువలన నూతనం సిసి కెమెరా వ్యవస్థను విస్తరించుతామన్నారు. నిఘా వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంటుందన్నారు.

నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలు, విమెన్స్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు హోంశాఖపై చేసిన సమీక్షలో స్పష్టం చేసారన్నారు. పోలీసులకు కొత్తవాహనాలు కొనుగోలు చేయాలని సిఎం ఆదేశించారన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ వద్ద 6 సిసి కెమెరాలు పెట్టాలని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. అయినప్పటికి జగన్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. దీనికిసంబంధించిన నిధులు తక్షణం విడుదల చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారని చెప్పారు.

>>2



### పంచాయతులకు ఇక మంచి

# రోజులు

### రూ. 1452 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన స్థానిక సంస్థలకు మంచి రోజులొస్తున్నాయి. కూటమి ప్రభుత్వం మంగళవారం ఒకేరోజు రూ.1452 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే తమ ప్రభుత్వం నిధులిచ్చి బలోపేతం చేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వీటిని ఆర్థికంగా పరిపుష్టం చేయడం ద్వారా అభివృద్ధికి కూటమి ప్రభుత్వ బాటలు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది అని మంత్రి కేశవ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోలా నిధుల్లో నుంచి విద్యుత్తు ఛార్జీల బకాయిల పేరుతో కోతలు, ఇతర అవసరాలకు మళ్లింపు వంటి వాటికి ఆస్కారం లేకుండా నేరుగా స్థానిక సంస్థల బ్యాంకు ఖాతాలకు ప్రస్తుత ప్రభుత్వం జమ చేస్తోంది.

ఒకేసారి భారీగా నిధుల విడుదలతో బ్లీచింగ్ డబ్బు ల్లేక కొన్నాళ్లుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పంచాతీలకు ఈ పరిణామాలు ఊరట కలిగించాయి. తీవ్ర నిరాశానిస్పృహలతో ఉన్న సర్పంచుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వైఎస్సార్సీ ప్రభుత్వం గత ఐదేళ్లలో పంచాయతీలను తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన స్టాంపు డ్యూటీ, తలసరి ఆదాయం, సీనరేజ్ ఛార్జీలు సరిగా విడుదల చేయక

>>2

# ఆళ్ల పిటిషన్లను తోసిపుచ్చిన 'సుప్రీం'

### రాజకీయ కక్షలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని హితవు

**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు నోటను కేసులో వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని ఈ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జ్‌షీట్లు దాఖలయ్యాయని జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనలు సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్ హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరపు న్యాయవాదులు తెలిపారు.

ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకునోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో

>>2



# అడుగంటిన జలాశయాలు

## కొండపై నీటి కొరత!

### నీటిని పొదుపుగా వాడాలంటున్న అధికారులు

### 'వార్త' ముందే సూచించినా పట్టించుకోని టిటిడి

**పి.పద్మనాభమ్/తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడి....పెరిగిన నీటి వినియోగం....అడపాదడపా జోరు వానలు కురుస్తున్నా ఆశించిన స్థాయిలో చేరని నీరు....వెరసి వర్షాభావ పరిస్థితితో తిరుమలలో నీటికొరత సమస్య ఎదురైంది. ప్రతిరోజూ కొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా మిగిలిన నీరు చంద్రగిరిలోని కల్యాణిడ్యామ్‌నుండి సరఫరా అవుతోంది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో 14,304లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం కాగా ప్రస్తుతం 5,800లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 120 రోజులుమాత్రమే అవసరాలకు సరిపోతుంది. ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్‌లో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా సెలవులు రద్దీ ఊహించిన నేపథ్యంలో తిరుమలలో ముందుగానే నీటికొరత సమస్య ఎదురవడంతో టిటిడి ఉన్నతాధికారులు తలలుపట్టుకునే పరిస్థితి నెలకొంది. గత పాలకుల తప్పిదాలు, నిర్లక్ష్యం.. టిటిడి అధికారుల ముందుచూపులేని అవగాహన రాహిత్యంతో తిరుమలలో నీటికొరత సమస్య ఎదురవడం భక్తులకు కష్టాలు తప్పవు.

ఇప్పటికే నీటికొరతతో స్థానికులకు, భక్తులకోసం ఏర్పాటుచేసిన కొళాయిలు, పబ్లిక్ బాత్‌రూమ్‌లకు నీటిసరఫరాలో రేషన్ విధానం అమలుచేసే దిశగా టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. తిరుమలలో వర్షాకాలంలో, బ్రహ్మోత్సవాలకు ముందు నీటి సమస్య తలెత్తుతుందని

>>2

# ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా

**విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎపిపిఎస్సీ గ్రూప్ - 1మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. త్వరలోనే ఈ పరీక్షల షెడ్యూల్ ప్రకటిస్తామని ఎపిపిఎస్సీ వెల్లడించింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 2 నుంచి 9వరకు ఈ పరీక్షలు జరగాల్సి ఉంది. శెలవు కారణగా 7వ తేది మినహాయింపు ఇచ్చారు. ఈ పరీక్షలను కొన్ని సాంకేతిక కారణాలు, అంతకు మించి కాండిడేట్స్ నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎపిపిఎస్సీ తెలిపింది. సవరించి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు పేర్కొంది. ఏపీలో మొత్తం 81 గ్రూప్1 పోస్టుల భర్తీకి మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. మొత్తం 1,48,881 మంది పరీక్షను దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మాత్రమే అర్హత సాధించారు.

>>



బుధవారం పోలండ్‌లోని వార్సా మిలటరీ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

# అచ్యుతాపురంలో పర్యటించనున్న సిఎం

**విజయవాడ.ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా అచ్యుత పురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్ధాయి విచారణకు ఆదేశించారు. ప్రమాదంపై విచారణ నివేదికను అనుసరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు.గురువారం అచ్యుతాపురంలో సిఎం చంద్రబాబు పర్యటించ నున్నారు.

ఫార్మా కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించ నున్నారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శిస్తారు,. గాయపడిప 41 మందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.క్షత గ్రాతుని పరిస్దితిని బట్టి మెరుగైన వైద్య చికిత్స కోసం ఎయిర్ అంబులెన్స్‌లో విజయవాడ. హైదారా బాద్ ఆస్పత్రికి తరలించారు.

**మృతుల కుటుంబం ఒక్కింటి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలి: మాజీ సిఎం జగన్**

అనకాపల్లి జిల్లా అచ్యుత పురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.1కోటి ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేసారు. క్షేతగాత్రుల కుటుంబాలను ఆదుకో వాలని, మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాదా నికి కారణాలు అన్వేషించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# జార్ఖండ్ మాజీ సిఎం చంపయి సోరెన్ కొత్తపార్టీ

**రాంచీ,ఆగస్టు 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సోరెన్‌కు అత్యంత విధేయుడిగా నిలిచిన చంపయి సోరెన్ వారం రోజుల్లో కొత్తపార్టీ ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. కలిసివచ్చే పార్టీలు, నాయకులతో పొత్తుపెట్టు కుంటానని చెప్పారు. హటాత్తుగా ఢిల్లీకి వెళ్లిన ఆయన బిజెపిలో చేరిపోతారంటూ ఊహగా నాలు ఎక్కువ వచ్చాయి. అయితే తన భవి ష్యత్తు రాజకీయ ప్రణాళికపై చంపయి సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మూడు సాధ్యాసాధ్యాలపై నేనుప్రస్తా వించాను. పదవీ విరమణ, కొత్తపార్టీ లేదా వేరే పార్టీలో చేరిక, నేను పదవీ విరమణచేయను. కొత్తపార్టీని బలోపేతంచేస్తా మంచి స్నేహితుడిని కలిస్తే వారితో ముందుకుకలిసి సాగుతా అని చంపయి స్పష్టంచేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్తపార్టీ స్థాపించేందుకు ఎక్కువ సమయం లేదన్న ప్రశ్నపై చంపయి స్పందిస్తూ అది మీ సమస్య కాదని, ఒకరోజులో 30 వేలనుంచి 40 వేలమంది కార్యకర్తలు చేరగలరని, కొత్తపార్టీని ఏర్పాటుచేయడంలో నాకు సమస్య ఏముంటుందని వారంలోగా పార్టీని ఏర్పాటుచేస్తా అని అన్నారు. మరోవైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువభాగం జెఎంఎంకే అంకితంచేసానని, అయితే పార్టీలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నట్లు చంపయి ఆరోపించారు.

# పటిష్టంగా శాంతిభద్రతలు

>> సమయంలో ప్రారంభించారని ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సిఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఎపి పోలీసు అకాడమీ ఎపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్ ఎపి పోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నిధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సిఎం ఆదేశించారు. గంజాయి నివారణ,నియంత్రణ విషయంలో ఎటువంటి ఉపేక్షలేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి నియమించిన ప్రత్యేక కమిటీ నివేదికలను అనుసరించి నియంత్రణ చర్యలు ఉండాలన్నారు. ఎపిలోని శాంతి భద్రతలు,మహిళల రక్షణపై చర్చ,ఆస్పత్రుల్లో గొడవలు జరగ్గకుండా తీసుకోవాల్సి ప్రత్యే భద్రత,గంజాయి నివారణ, నియంత్రణకు తీసుకోవాల్సిన అంశాలపై సమావేశంలో ప్రస్తావించారు.ఏపీ యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్సు(ఎపీ-ఎన్‌టీఎఫ్)పై కీలకంగా చర్చించారు. ఎన్నికల ముందు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేసింది. త్వరలో రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చే అవకాశముంది. దీనిపై కూడా ఈ రోజు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అదనంగా 2 వేల బస్సులు 3500 మంద్రి డ్రైవర్ల నియామకంపై చర్చలు జరగాయి. ఎపిలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమల్లోకి వస్తే రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అదనంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఖాళీలున్న డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలని అధికారులు ఇప్పటికే నివేదిక సిద్దం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండగా వాటిలో సొంత బస్సులు 8220, మిగిలినవి అద్దె బస్సులు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలువస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా కనీసం 2 వేలకొత్త బస్సులు అవసరమవుతాయని అధికారులు అంచనావేశారు. ఈ పథకంలో రాష్ట్రంలో ఆర్టీసీకి ప్రతి నెల సుమారు రూ. 250 కోట్ల ఆదాయం తగ్గే అవకాశముంది. ఈ నష్టాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే ఆదాయంలో 25 శాతం ప్రభుత్వం తీసుకుంటోంది. మహిళలకు ఉచిత ప్రయానం అమలు చేస్తే ఆ మొత్తాన్ని ప్రభుత్వం తీసుకుపోగా తిరిగి అదనంగా నెలకు సుమారు రూ.125 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుందని అంచనా, ఈరోజు జరుగుతున్న సమీక్షలో మహిళలకు ఉచిత ప్రయాణంపై సిఎం చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

# ఇన్ఫార్మర్ నెపంతో మహిళను హత్య చేసిన మావోయిస్టులు

## చెన్నాపురం అటవీ ప్రాంతంలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త:** ఇన్ఫార్మర్ నెపంతో ఓ మహిళను మావోయిస్టులు హత్య చేసారు. మావోయిస్టులు ఉద్యమంలో ఉంటు పోలీసులకు ఇన్ఫార్మర్‌గా మారి దళాల సమాచారం పోలీసులకు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం ఇస్తున్నారనే నెపంతో నిల్సే(బండి రాధ) మావోయిస్టులు తెలంగాణ ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు చెన్నాపురం గ్రామ సమీపంలో హత్యచేసారు. ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ స్పెషల్ ఓనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట ఘటనా ప్రాంతంలో లేఖ సైతం వదిలారు. హైదరాబాద్ బాలాజీ నగర్(న్యూ ఇందిరా నగర్)కు చెందిన బంటి బాలయ్య బాలమ్మల కుమార్తె నిల్సో(రాధ) ఇంటర్ చదివి డిఎంఎల్‌టి పూర్తి చేసి 2018 మావోయిస్టు ఉద్యమంలో జాయిన్ అయ్యిందని అన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఏవోబీలో పనిచేస్తూ దళ సభ్యురాలుగా జోన్ మిలటరీ ఇన్ స్ట్రక్టర్‌గా నాయకత్వ రక్షణ దళ కమాండర్‌గా పనిచేసిందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేయకుండా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో క్రమశిక్షణా రహితంగా వ్యవహరిస్తూ వచ్చిందని ఆరోపించారు. పార్టీని క్రమ క్రమంగా పక్కదారి పట్టించడం వంటివి పూనుకుందని అన్నారు. నిల్సోను పోలీసులు కోవర్టుగా మార్చుకునేందుకు ఆమెపై మొదట ఒత్తిడి తెచ్చారని వినకపోవడంతో కుటుంబ సభ్యులను పోలీసులు లొంగదీసుకొని ఆమెపై ఒత్తిడి తెచ్చారని, ఈ క్రమంలో ఆమె కోవర్టుగా మారిందని అన్నారు. పార్టీలోని కొందరిని తమ వైపుకు తిప్పుకొని కోవర్టులు ఓ టీమ్‌ను తయారు చేసి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను పూనుకుందని అన్నారు. పార్టీ ముందుగానే విషయాన్ని పసిగట్టి వారి కుట్రను బగ్నం చేయ్యడం జరిగిందని, పోలీసు ఇంటెలిజెన్స్ వర్గాలు తమ చెయ్యికి మట్టి అంటకుండా ఇటువంటి వారిని తమ చెవుచేతల్లో పెట్టుకొని పార్టీ నిర్మూలను పూనుకుంటుందని ఈ క్రమంలో వారి ఎత్తుగడను తిప్పికొట్టడం జరిగిందని అన్నారు. ఉద్యమానికి ద్రోహం చేసే వారిపై పార్టీ ఎప్పటికప్పుడు నిఘా పెట్టి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట వెలసిన లేఖలో పేర్కొని ఉంది.



రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# పేలిన రియాక్టర్

>> న్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను అచ్యుతాపురంలోని పవన్ సాయి ఆసుపత్రిలో 13మంది మెడ్ రైజ్ ఆసుపత్రిలో 14మంది చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి 11మందిని తరలించారు. మరో పదిమందిని అనకాపల్లిలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిస్దితి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అక్కడ పరిస్దితులను పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు కాగా మృతుల బంధువులు క్షతగాత్రుల బంధువులు సాయంత్రం కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు.

# సైబర్ క్రైమ్ స్టేషన్లు

>> నేరపరిశోధనలో కీలకమైన వేలి ముద్రల గుర్తింపు కోసం కుడా గత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోలేదన్నారు.గంజాయి సాగు,రవాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు సూచించారన్నారు.గంజాయి నియంత్రణకు రాష్ట్ర వ్యాప్త ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయించనున్నట్లు చెప్పారు.యాంటినార్కోటిక్ టాస్క్‌పోర్సు కుడా ఏర్పాటు చేసామన్నారు.సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరిగిందని దీన్ని అరికట్టేలా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్‌స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయించినట్లు మంత్రి అనిత స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం ఎవ్వరిపైన కక్షసాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేసారు.గత ప్రభుత్వంలో నిక్కచ్చిగా ఉన్నవారు ఎవ్వరికి భయపడనవసరం లేదు,ఎదో తప్పు చేసారు కాబట్టే భుజాలు తడుముకుంటున్నారన్నారు.

# వెలిగొండ ఆలస్యం

>> దుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.4 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యానికి తమ ప్రభుత్వమే కారణ మంటూ నిందలు వేయడాన్ని ఖండించారు. జలవనరుల అభివృద్ధికి గతంలో తమ హయాంలో రూ.68 వేల కోట్లు వెచ్చిస్తే గత ప్రభుత్వం హయాంలో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం లోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశాన్ని పరిశీ లించమని అధికారులను ఆదేశించడం జరిగింద న్నారు. ప్రకాశం జిల్లాకు త్రాగు సాగు నీటిని సాద్యమైనంత త్వరగా అందించే విధంగా యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టమైందన్నారు.వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు, మొదటి, రెండవ టన్నల్ లైనింగ్ పనులు ఫీడర్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు మరియు నిర్వాశితులకు ఆర్ అండ్ ప్యాకేజికై మొత్తం 4 వేల కోట్లు వెచ్చించాల్సి ఉందన్నారు.

ఇందుకై స్టేజ్ 1 లో రూ.1422 కోట్లు స్టేజ్ 2 లో రూ.2157 కోట్లు మరియు ఫీడల్ కెనాల్ స్ట్రక్చర్ లైనింగ్ పనులకు రూ.400 కోట్లు వెరసి మొత్తం రూ.4 వేల కోట్లు వెచ్చించి యుద్ద ప్రాతిపదిక పనులను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు.

# తోసిపుచ్చిన 'సుప్రీం'

>> వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్టారెడ్డి తరపు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు ఇప్పుడ వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 243680
2nd Prize Rs.7000/- 53755
3rd Prize Rs.3500/-
09321 12147 13225 28707 31662
51720 51969 54418 67348 85326
4th Prize Rs.200/-
1084 1159 1431 1775 5662
7210 7373 7547 8488 8744
5th Prize Rs.100/-
0188 0892 2886 3741 4377
4409 7441 7854 8696 8922
6th Prize Rs.50/-
0032 1797 3616 5407 6971 8567
0037 1874 3637 5459 7134 9030
0255 2206 4000 5494 7290 9089
0377 2224 4001 5611 7344 9107
0533 2254 4017 5854 7374 9121
0584 2600 4041 5988 7393 9216
0614 2648 4115 6071 7408 9437
0794 2992 4296 6107 7472 9476
0942 3001 4448 6108 7508 9536
0956 3232 4647 6130 7673 9733
1189 3287 4805 6161 7783 9738
1317 3338 4942 6282 8055 9813
1361 3431 4987 6300 8083 9818
1429 3518 5011 6555 8098 9824
1432 3542 5178 6805 8335 9847
1616 3599 5290 6860 8502
1622 3607 5295 6926 8564

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 488092
2nd Prize Rs.7000/- 82019
3rd Prize Rs.3500/-
32978 34201 47599 48857 50543
62156 76725 83890 87321 93408
4th Prize Rs.200/-
1243 3638 5339 6648 6935
7308 7551 8888 9394 9571
5th Prize Rs.100/-
0087 0793 1488 3773 4238
4654 5912 7702 7948 8442
6th Prize Rs.50/-
0046 1775 3326 4927 7019 8819
0134 1958 3487 4962 7088 8834
0135 1994 3534 5005 7389 8897
0318 2088 3575 5037 7393 8920
0381 2097 3606 5380 7654 9114
0463 2101 3677 5555 7730 9203
0481 2124 3787 5821 7795 9268
0571 2402 3992 5866 7998 9281
0589 2677 4219 5886 8032 9388
0733 2778 4332 6217 8037 9546
0849 2811 4365 6468 8049 9573
1057 2877 4514 6484 8147 9762
1211 2966 4533 6493 8159 9894
1347 3025 4568 6496 8239 9970
1545 3136 4686 6660 8278 9983
1665 3218 4884 6745 8715
1705 3288 4900 6988 8775

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 344362
2nd Prize Rs.7000/- 04287
3rd Prize Rs.3500/-
24558 29597 38695 49141 51492
68360 85320 86427 93527 94289
4th Prize Rs.200/-
0340 1142 1851 2365 5124
6221 6724 6789 9162 9482
5th Prize Rs.100/-
0066 0166 1401 2877 3369
4922 5626 6146 9170 9541
6th Prize Rs.50/-
0044 1247 2910 4528 6978 8618
0107 1464 3147 4665 6983 8659
0211 1524 3170 4735 7115 8718
0244 1545 3178 4839 7341 8871
0274 1658 3302 4946 7433 8922
0333 1696 3492 5070 7438 8926
0439 1719 3522 5248 7495 8991
0551 1771 3533 5309 7509 9063
0587 1871 3862 5335 7533 9157
0603 1909 3917 5441 7570 9161
0712 2041 4044 5659 7650 9199
0748 2128 4095 5661 7714 9220
0780 2168 4187 5710 7856 9259
0827 2262 4275 6294 7993 9646
0924 2311 4337 6433 8065 9877
1055 2426 4426 6445 8162
1212 2865 4513 6649 8450

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 628715
2nd Prize Rs.7000/- 92837
3rd Prize Rs.3500/-
36901 38217 41063 61743 64308
65950 75084 81282 83514 91770
4th Prize Rs.200/-
1321 1626 2197 2206 3146
5447 7674 8659 8971 9777
5th Prize Rs.100/-
2058 2067 2569 2933 3536
6653 7102 8456 9228 9294
6th Prize Rs.50/-
0126 1714 2835 4669 6638 8597
0191 1785 2931 4750 7004 8676
0237 1789 3083 4807 7027 8701
0291 1893 3106 5205 7062 8724
0427 1941 3187 5312 7613 8894
0492 2033 3352 5445 7711 8981
0543 2173 3714 5471 7822 9194
0549 2189 3761 5505 8085 9204
0744 2413 3935 5629 8145 9252
0773 2418 3981 5690 8196 9513
0894 2441 3991 5754 8201 9520
0947 2484 4126 5892 8205 9598
1384 2508 4145 6349 8327 9671
1468 2527 4343 6472 8428 9915
1633 2548 4356 6553 8446 9979
1638 2681 4576 6576 8475
1650 2699 4625 6602 8482

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 846814
2nd Prize Rs.7000/- 85903
3rd Prize Rs.3500/-
01197 16256 28938 31013 42527
52616 62796 62936 73501 78202
4th Prize Rs.200/-
0372 0674 0984 2968 3133
4507 6447 7645 8604 8891
5th Prize Rs.100/-
0288 1480 2811 4200 5604
5890 7569 7780 8451 9900
6th Prize Rs.50/-
0007 1753 3127 5218 6787 8171
0166 1895 3154 5232 7015 8212
0270 1941 3433 5254 7110 8368
0293 2123 3573 5271 7192 8448
0452 2179 3587 5335 7195 8502
0496 2231 3588 5351 7397 8526
0606 2337 3656 5535 7517 8717
0696 2471 3776 5655 7543 8787
0828 2500 4018 5800 7556 8932
0839 2601 4312 5813 7677 8988
0870 2680 4424 5917 7711 9319
1027 2873 4525 6003 7719 9453
1090 2940 4592 6069 7787 9619
1232 2959 4632 6261 7813 9792
1276 3007 4641 6452 7972 9993
1367 3061 4852 6649 7997
1487 3120 4888 6731 8119

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 778623
2nd Prize Rs.7000/- 20288
3rd Prize Rs.3500/-
02269 18784 23989 39358 47164
57991 60417 61012 64325 75909
4th Prize Rs.200/-
1875 3410 4187 4239 4741
5461 5974 6122 6155 7707
5th Prize Rs.100/-
0494 1663 1684 2805 3086
4185 5855 7899 8118 8830
6th Prize Rs.50/-
0022 1893 3455 4882 6598 8149
0042 1949 3911 4997 6647 8304
0093 1989 3995 5000 6667 8479
0148 2102 4061 5097 6677 8575
0164 2136 4083 5133 6680 8605
0268 2145 4183 5526 6861 8714
0427 2498 4192 5617 6957 9030
0690 2717 4353 5729 7015 9403
0882 2786 4381 5903 7352 9414
0956 2875 4494 5975 7482 9549
1013 2918 4521 6095 7546 9613
1123 2954 4549 6230 7565 9667
1138 2993 4553 6309 7593 9849
1353 3037 4595 6327 7700 9860
1378 3080 4610 6561 7712 9998
1752 3314 4659 6570 7863
1813 3422 4866 6590 7993

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 884303
2nd Prize Rs.7000/- 38779
3rd Prize Rs.3500/-
02957 07001 13223 14450 24808
33759 48543 53696 75998 97253
4th Prize Rs.200/-
1132 2500 2821 3904 4789
4883 5936 7054 7279 9976
5th Prize Rs.100/-
1667 4189 4722 6378 8010
8193 8251 8693 9793 9821
6th Prize Rs.50/-
0060 1812 4038 6339 7556 8673
0100 1890 4088 6512 7807 8748
0127 2053 4122 6569 7867 8759
0199 2132 4475 6620 7894 8795
0226 2332 4935 6632 7895 8984
0239 2339 5018 6674 7944 9038
0370 2363 5218 6800 7950 9089
0391 2451 5383 6843 7997 9334
0399 2476 5527 7012 8016 9482
0427 2777 5623 7069 8033 9599
0717 2865 5705 7076 8040 9608
0913 2998 5745 7114 8319 9806
1087 3077 5822 7132 8335 9808
1158 3230 5851 7138 8419 9975
1325 3339 5942 7323 8448 9977
1584 3425 6151 7409 8530
1695 4031 6338 7443 8540

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 344242
2nd Prize Rs.7000/- 13423
3rd Prize Rs.3500/-
08548 08570 26457 37256 37841
60194 75460 85906 98658 99786
4th Prize Rs.200/-
0053 2808 3431 3701 4334
5103 6075 6913 8534 8805
5th Prize Rs.100/-
1120 1632 2200 2380 3336
4293 6324 7539 9800 9935
6th Prize Rs.50/-
0178 2027 3499 5390 6655 8605
0184 2161 3524 5414 6689 8639
0685 2307 3678 5432 6692 8663
0711 2378 3711 5453 6848 8685
1002 2445 3744 5630 6874 8820
1085 2518 3888 5894 7065 8916
1192 2843 3949 5992 7303 8993
1236 2865 3995 6076 7377 9047
1483 3072 4046 6152 7421 9194
1607 3089 4123 6177 7423 9228
1659 3161 4144 6196 7515 9387
1695 3239 4198 6322 7532 9439
1740 3327 4219 6344 7718 9451
1798 3365 4322 6448 8007 9696
1946 3414 4575 6474 8022 9709
1971 3435 4579 6558 8062
1993 3459 4623 6630 8330

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 734751
2nd Prize Rs.7000/- 20342
3rd Prize Rs.3500/-
02718 19387 26586 26755 28144
29658 43371 48402 90372 92272
4th Prize Rs.200/-
0201 0720 1499 1634 2034
2913 4640 7083 9417 9726
5th Prize Rs.100/-
1649 1973 2168 4238 4271
4848 6309 6781 7556 8163
6th Prize Rs.50/-
0000 1963 3378 4723 6739 8794
0109 2003 3420 4737 6751 8852
0224 2112 3522 4793 6811 8858
0282 2142 3727 4879 7135 8920
0285 2252 3778 5017 7601 9071
0572 2259 3816 5040 7717 9112
0673 2287 3841 5052 7792 9113
0681 2368 3860 5192 7852 9125
1004 2404 3947 5270 7875 9222
1020 2416 3985 5442 7907 9410
1050 2471 4061 5443 8089 9563
1509 2797 4073 5459 8125 9621
1621 2886 4182 5975 8235 9725
1652 2983 4195 6048 8309 9823
1770 3203 4272 6091 8411 9880
1799 3232 4495 6419 8510
1874 3305 4591 6465 8611

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 281607
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
13240 13646 24263 24590 35964
46444 46581 57286 57830 79215
4th Prize Rs.200/-
1823 2025 2582 4344 4854
6680 7037 7740 7950 8878
5th Prize Rs.100/-
0367 1092 1348 2537 2596
4268 4297 4937 7144 9047
6th Prize Rs.50/-
0103 1584 3072 5134 6216 8439
0289 1647 3095 5284 6324 8473
0364 1845 3306 5331 6441 8501
0371 1893 3380 5338 6447 8761
0388 1927 3413 5420 6542 8901
0418 2294 3430 5567 6547 8911
0473 2383 3642 5596 6967 9187
0656 2445 3765 5640 7080 9373
0818 2545 3834 5673 7102 9493
0839 2623 4028 5747 7119 9505
0882 2692 4384 5796 7626 9525
0934 2721 4430 5922 7651 9686
1265 2740 4541 5993 7737 9700
1330 2771 4611 6052 7831 9790
1378 2798 4767 6058 7862 9962
1492 2881 4907 6184 7879
1548 3016 5132 6192 8108

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 434852
2nd Prize Rs.7000/- 78383
3rd Prize Rs.3500/-
12780 23158 34379 45598 56299
56898 67547 78693 89526 91619
4th Prize Rs.200/-
0316 1867 2580 2937 5110
5670 6751 8886 9112 9674
5th Prize Rs.100/-
0940 3014 4261 5785 6980
7850 7879 8010 9533 9631
6th Prize Rs.50/-
0129 1752 3358 5932 7194 8741
0152 1898 3436 5934 7230 8811
0181 1942 3602 6144 7294 8856
0309 2234 3819 6191 7336 8924
0452 2251 3929 6497 7407 8965
0572 2330 4040 6520 7476 8984
0586 2478 4063 6570 7523 9048
0792 2543 4291 6571 7611 9282
0941 2800 4738 6689 7762 9417
1169 2816 4766 6745 7794 9421
1216 2902 4914 6783 7825 9493
1226 2983 4964 6798 7912 9510
1237 2999 5461 6799 7946 9672
1328 3107 5571 6951 8141 9746
1377 3210 5626 6972 8280 9907
1622 3272 5793 7161 8432
1739 3275 5892 7191 8607

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 974424
2nd Prize Rs.7000/- 74251
3rd Prize Rs.3500/-
09661 10716 38019 55452 59776
73458 75084 81438 94988 97467
4th Prize Rs.200/-
0064 2145 2898 2960 3929
4287 4477 6649 8199 8342
5th Prize Rs.100/-
0889 1679 2776 3636 4196
4920 6344 6938 7518 7833
6th Prize Rs.50/-
0052 1318 2817 4958 7011 8739
0166 1320 2876 4981 7033 8794
0184 1360 2968 5315 7074 8814
0270 1411 3040 5351 7253 8912
0391 1434 3182 5396 7415 9080
0406 1544 3226 5417 7418 9208
0495 1721 3382 5509 7703 9224
0588 1906 3561 5817 7705 9323
0599 1919 3834 5838 7977 9635
0614 2073 3841 6144 8203 9641
0814 2228 3893 6199 8394 9719
0937 2270 4313 6456 8399 9786
1028 2552 4517 6467 8484 9804
1070 2582 4572 6539 8524 9899
1185 2719 4587 6582 8592 9960
1293 2765 4595 6680 8614
1312 2782 4674 6722 8663

# అఫ్ఘాన్‌లో గడ్డంపెంచలేదని 281 మంది భద్రతా సిబ్బంది తొలగింపు

**కాబూల్, ఆగస్టు 21:** ఆఫ్ఘనిస్తాన్‌లో నిరంకుశ పాలనసాగిస్తున్న తాలిబన్ ప్రభుత్వం విచిత్రమైన కారణాలతో 281 మంది భద్రతా సిబ్బందిని విధులనుంచి తొలగించింది. ఈ ఉద్యోగులు గెడ్డం పెంచడంలో విఫలం కావడమేనని తేలింది. ఇలా వారికి గడ్డంలేని కారణంగా విధులనుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇస్లామిక్ చట్టాలప్రకారం తమ ప్రభుత్వంలోపనిచేసే ప్రతి ఒక్కరూ గడ్డం పెంచాల్సిందేనని ఈసందర్భంగా తాలిబన్లు పేర్కొన్నారు. లేనిపక్షంలో ఉద్యోగాలనుంచి తొలగిస్తానని తాలిబన్ సర్కారు హెచ్చరించింది. ఇక గత ఏడాది కాలంగా దేశంలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన 13 వేలమందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఇక 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్‌ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా మంత్రిత్వశాఖను రద్దుచేసి నైతిక మంత్రిత్వశాఖనున ఏర్పాటుచేసింది. కాగా ఈ మంత్రిత్వ శాఖ ఏర్పడిన తర్వాత నుంచి అక్కడి ప్రజలకు భావప్రకటనా స్వేచ్ఛ లేకుండాపోయింది ముఖ్యంగా మహిళల పట్ల కఠినంగా వ్యవహరిస్తోంది.

# ఇక మంచి రోజులు

>> పోగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.5500 కోట్ల 14,15వ ఆర్థిక సంఘం నిధులు కూడా మళ్లింపచేసింది. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. రహదారుల నుంచి తాగునీటి వరకు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కాలువపై పాడైన సిమెంట్ పలక కూడ సర్పంచులు మార్చుకోలేకపోయారు. కేంద్ర నిధులు మళ్లించడంపై సర్పంచులు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా, ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులకు ఫిర్యాదు చేసినా జగన్ సర్కార్ పట్టించుకోలేదు. ఎన్నికల ముందు 2023-24 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం ఇచ్చిన రూ.998 కోట్లు కూడా విడుదల చేయలేదు. కూటమి ప్రభుత్వం సర్పంచులకు ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్‌లోని ఆ రూ.998 కోట్లు పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్తులకు మంగళవారం విడుదల చేసింది. పుర, నగర పంచాయతీలకు మరో రూ.454 కోట్లు ఇచ్చింది. ఒకేరోజు మొత్తం రూ.1452 కోట్లు విడుదల చేసి స్థానిక సంస్థల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడుతాయన్న ఆశాభావాన్ని సర్పంచులు వ్యక్తం చేశారు.

# జలాశయాలు

>> ముందుగానే 'వార్తరెండునెలల క్రిందట ప్రత్యేక కథనం ప్రచురించింది. అయినా టిటిడిలో కొత్తగా వచ్చిన అధికారులు పూర్తిగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తీసుకురావడానికి సమయం అవసరం. ఈ నేపథ్యంలో తాజాగా బుధవారం రాత్రి టిటిడి అధికారులు తిరుమలలో నీరు 130 రోజులకు మాత్రమే సరిపోతుందని. భక్తులు, స్థానికులు నీటిని పొదుపుగా వినియోగించాలని,నీటి వృధాను అరికట్టాలని,అనవసరంగా వృధాచేయరాదని ప్రకటన వెలువడించింది.

**దాహమేసినపుడే బావితవ్వుతారా!?:**

నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలక్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బాలాజీరిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా 2019లో మళ్లీ ఆగిపోవడంతో 'బాలాజీ రిజర్వాయర్' కలగానే మారింది. నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై గత ఐదేళ్లలో అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీరిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు.అయితే దీనికి గ్రహణం వీడలేదు.

తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు ,పాపవినాశనం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. అడపాదడపా వర్షాలు కురిసినా నీరుచేరలేదు.

## వారం - వర్జ్యం

తేది : 22-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
తదియ మ.1.46,
ఉత్తరాభాద్ర రా.10.05
వర్జ్యం ఉ.9.10-10.36,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.16-4.07,
శుభసమయం : ఉ.7.40-8.30, సా.4.15-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు చకచకా పూర్తి చేస్తారు.

**వృషభం :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మిథునం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో విశేష గౌరవం పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల సంతోషం కలుగుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా వుండును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కోర్టుకేసుల నుండి బయటపడతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి,సాయం అందిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-8Pg3exHMNWJQE.qxd:22-8Pg3exHMNWJQE.qxd 1/1/02 5:56 AM Page 1



# సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడుని సన్మానించిన సిఎం చంద్రబాబు



సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడుని సన్మానించి జ్ఞాపికను అందిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్యనాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అదించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19 వ గేటు కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితి గాడని పట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్‌గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీలు నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ నిబంధన అమలులో పోలీసుల వైఖరిని తప్పుపట్టిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** హెల్మెట్ ధరించాలనే నిబంధనను అమలులో పోలీసు వైఖరిని ఏపీ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది.వారి పనితీరు పట్ల అహసనం వ్యక్తం చేసింది.మోటారు వాహనాల చట్టం నిబంధనలు పాటించే విధంగా పోలీసులను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది వృత్తిలో ఉన్న తాండవ్‌యోగేష్ ఏపీ హైకోర్టు పిటిషన్ దాఖలు చేసారు. ఈ అంశంపై ఎలక్ట్రానిక్ విజిలెన్స్‌ను అమలు చేయడం లేదని పిటిషనర్ ఆరోపించారు. బుధవారం ఈ పిటిషన్‌ను పై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది, వాహనదారులు హెల్మెట్ ధరించడంలేదని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భాలను పోలీసులు పట్టించుకోవడం లేదని,కేసులు నమోదు చేయడంలో విఫల మవుతున్నారని న్యాయస్థానం అగ్రహం వ్యక్తం చేసింది,ఈ విషయమై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించే విషయంలో పోలీసులు తమ బాధ్యతను విస్మరించడం సరికాదని సూచించింది.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బంద్ ప్రశాంతం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ఎసీ ్స వర్గీకరణపైసుప్రీంకోర్టు ఇచ్చిన తీరు ్పను పున:పరిశీలన చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా బుధవారం బంద్ నిర్వహించారు.అందులో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నేషనల్ దళిత్ సూ ్టడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా ప్రశాంతంగా జరిగింది. ఉదయం 10గంటలకు ఎన్‌డిఎస్ఎఫ్ విద్యా ర్థులు ప్లకార్డులతో ఆయా విభాగాలను కలియ తిరుగుతూ బంద్ నిర్వహించారు.తరగతి గదులతో పాటు పరీక్షాభవన్,దూరవిద్య కేంద్రం,బ్యాంకులు,పరిపాలన భవనం వంటి కార్యాలయాల్లో బంద్ నిర్వహించారు.వర్సిటీ ముఖద్వారం దగ్గరకు వచ్చి నినాదాలు చేశారు.అనంతరం ఎన్‌డిఎస్ఎఫ్ అధ్యక్షుడు రత్నసాగర్,ఉపాధ్యక్షుడు రత్నకిషోర్,సెక్రటరీ గణేష్‌లు మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విభజించు పాలించు అనే నినాదాన్ని నిలుపుదల చేయాలని కోరారు.దేశవ్యాప్తంగా దళితులంతా ఒక్కటే అని పేర్కొన్నారు.ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన దళితులను కేటగిరీల వారిగా విభజించేందుకు రాజకీయ వ్యక్తులు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.రిజర్వేషన్ కు సంబంధించి జరుపుతున్న కుట్రలను వివరిస్తూ బంద్ పాటించారు.ఈ బంద్‌కు విద్యార్థులు, ఉద్యోగులు,అధ్యాపకులు సహకరించటంతో ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. పరిశోధకులు హర్షవర ్ధన్,పవనమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని జిల్లాల్లో చేనేత ఎగ్జిబిషన్లు

## బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



ఫ్యాషన్ వాక్‌లో పాల్గొన్న కళాకారులతో మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో 14 రోజుల పాటు నిర్వహించిన గాంధీ బునకర్ చేనేత మేళా విజయవంతమైందని ప్రజల నుంచి వచ్చిన స్పందన దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో మిగిలిన జిల్లాలోనూ చేనేత వస్త్ర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత తెలిపారు. ఈ నెల ఏడో తేదీ నుంచి నగరంలోని మేరీ స్టెల్లా కాలేజి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన మంగళవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 14 రోజుల పాటు నిర్వహించిన చేనేత వస్త్ర మేళావిజయవంతం కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా నేతన్నలకే ఆర్థిక మేలు కలగజేయాలన్న ఉద్దేశించి ఈ ప్రదర్శన నిర్వహించామన్నారు. చేనేత వస్త్రాలకు మరింత ప్రాచుర్యం కల్పించాలన్న ఉద్దేశంతో చేనేత మరియు జౌళి శాఖాధికారులు నిర్వహించిన సంప్రదాయమైన చేనేత వస్త్రాలతో యువతీయువకుల ఫ్యాషన్‌షోల ఆకట్టుకుంది. ప్రస్తుత ట్రెండ్ అనుగుణంగా చేనేత వస్త్రాలతో రూపొందించిన ఫ్రాగ్‌లు గౌన్లతో యువతుల ఫ్యాషన్ వాక్ విశేషంగా ఆకట్టుకుంది. యువతులతో కలిసి మంత్రి సవిత ఫ్యాషన్ వాక్ పాల్గొన్నారు. దీంతో సభికులంతా హర్షద్వానాలు వ్యక్తం చేశారు.

డాక్టర్ పద్మజారెడ్డి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. పద్మజారెడ్డి బృంద సభ్యులను మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పవన్ మూర్తి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు సీఈవో వీఆర్ నాయక్, జేడీ కన్నబాబు చేనేత కార్మికులు నగర ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి విద్యార్థి దుర్మరణం

- మరో విద్యార్థికి తీవ్ర గాయాలు
- అధికారుల నిర్లక్ష్యమే కారణం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల నివారణకు కృషి
- ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి

**కడప క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యుత్తు తీగలు తగిలి విద్యార్థి మృతి చెందిన ఘటన నగరంలోని బెల్లంమండిలో ఇంటర్నేషనల్ కల్యాణమండపం వద్ద చోటు చేసుకుంది. నగరంలోని విద్యాసాగర్ స్కూలులో 5వ తరగతి చదువుతున్న బెల్లంమండివీధికి చెందిన రహిమాన్(11)కు మరో విద్యార్థి షేక్ అద్నాన్(11)కు విద్యుత్తు తీగలు వేలాడుతుండడంతో పొరపాటు తీగలు తగలడంతో రహిమాన్ మంటలు చెలరేగి శరీరం కాలింది. అలాగే అద్నాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం తరలించడంతో చికిత్స పొందుతూ రహిమాన్ మృతిచెందాడు. విద్యుత్తు శాఖాధికారుల నిర్లక్ష్యంతో ఘటన చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డిలు పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వవారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బాధ్యులపై చర్యలు తీసుకొనేలా అధికారులతో చర్చించారు.

# వైఎస్సార్సీ రౌడీల బారి నుంచి రక్షణ కల్పించండి

## మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక విద ్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు బుధవారం విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో 29వ రోజు "ప్రజా దర్బార్"కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు.వృదా ్ధప్య,వితంతు,దివ్యాంగ పెన ్షన్ అందించాలని వైద్యానికి ఆర్థికసాయం చేయాలని,భూకబ్జాదారులను తరమివేయాలని, సొంతింటి కల నెరవేర్చాలని,విద్య,ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లో కేష్ నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తిచేశారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచా ్చరు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విన్నపాలు. వైసీపీ రౌడీలు గొంతుపై కత్తిపెట్టి ఇంటిని,పొలాన్ని కబ్జా చేశారు. వైసీపీ రౌడీలు తన గొంతుపై కత్తిపెట్టి ఇంటిని,పొలాన్ని కబ్జా చేశారని గుంటూరు జిల్లా తెనాలి కి చెందిన రిటైర్డ్ రైల్వే డ్రైవర్ పిల్లి అబ్రహాం,కుమార్తె పిల్లి సుధారాణి మంత్రి నారా లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత దుగ్గిరాల జెడ్పిటీసీ దానరి వీరయ్య,అతని అనుచరులైన రౌడీషీటర్,తెనాలి వన్‌టౌన్ వైసీపీ కౌన్సిలర్ గెద్దేటి న ం ెం ం ద్ర , గె ద్దె టి బాలయ్య,రౌడీషీటర మహం కాళి, పిల్లి తిరుప తయ్య, మహేష్‌లు కలసి వేధిస్తున్నారని కన్నీటిపర్యంత మయ్యారు. వృద్ధుడినైన తనపై దాడిచేసి చంపుతామని బెదిరిస్తున్నారని,ఇంటిని ధ్వంసం చేసి బయటకు గెంటేశారని వాపోయారు. దిక్కుతోచని స్థితిలో పోలీసులకు ఫిర్యాదుచేసినా న్యాయం జరగలేదన్నారు. పలు భూకబ్జాలు, హత్యలు, సెటిల్ మెంట ్ల కేసుల్లో ముదా ్దయిలైన వైసీపీ రౌడీల బారి నుండి ప్రాణరక్షణ కల్పించి తగిననాయ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృదా ్ధప్య పెన్షన్‌ను పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన నందూరి మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగ పెన్షన్ కోసం గత ప్రభుత్వం లో పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదని, ఎలాంటి ఆధారం లేని తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని యర్రబాలెంకు చెందిన షేక్ కరిమూన్ కోరారు. అద్దె ఇంట్లో జీవనం సాగించే తమకు ఇంటిస్థలం కేటాయించాలని మంగళగిరి ఏ.పుష్పావతి విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు నివాసంపై దాడిలో రెండవ సారి విచారణకు హాజరైన జోగి రమేష్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విపక్షనేత ఉన్న సమయంలో ఆయన ఇంటిపై దాడికి పాల్పడిన కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ రెండవ సారి మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు,బుధవారం సాయంత్రం ఆయన తన న్యాయవాది వెంకటేశ్వర శర్మతో స్టేషన్ వచ్చారు.దాడి సమయంలో జోగి రమేష్ విని యోగించిన సంచార వాణి(సెల్) పరికర సిమ్ కార్డుల వివరాలు అందజేయాలని పోలీసులు ఆయనకు నోటీసులు పంపించారు.అయితే నిందితుడి నుంచి సంచారవాణి పరికర సిమ్‌కార్డును, ఆ పరికరాన్ని తీసుకోవద్దని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. తీర్పును ఉటంకిస్తూ జోగిరమేష్ న్యాయవాది మంగళగిరి గ్రామీణ పోలీసులకు వివరాలు అందించారు.దీనిపై సంతృప్తి చెందని పోలీసుల వాటి వివరాలు అందజేయాలని రమేష్‌కు మళ్ళీ నోటీసులు ఇచ్చారు.దీంతో జోగి రమేష్ మంగళగిరి పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఆయనతో మాజీ ఎవిఎజీ పొన్నవోలు సుధారకర్‌రెడ్డి, ఫైబర్‌నెట్ మాజీ ఛైర్మన్, సీనియర్ న్యాయవాది గౌతమరెడ్డి,న్యాయవాది వెంకటేశ్వరశర్మ మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు.


# దాడిరోజు సిసిపుటేజ్ సమర్పించండి - వైఎస్సార్సీ ఆఫీసుకు నోటీసులు అంటించిన పోలీసులు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి రోజు సీసీ పుటేజ్‌ను సమర్పించాలని పోలీసులు వైకాంగ్రెస్‌పార్టీ సెంట్రల్ ఆఫీస్‌కి నోటీసులు అంటించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి ఘటన జరిగిన రోజు వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఎవరెవ్వరు బయల్దేరానే అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు.2021 అక్టోబరు19 నాటికి సీసీ పుటేజ్ సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఇదే ఘటనకు సంబంధించి వైకాంగ్రెస్‌పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్‌క పోలీసులు నోటీసులు ఇచ్చారు. గుణదలలోని ఆయన ఇంటికి అంటించారు. తాము చేప్పిన రోజు విచారణకు రావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే దేవినేని అవినాష్ దుబాయ్ వెళ్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆయనను అడ్డగించి, వెనక్కు పంపారు.పోలీసులు అన్ని ఎయిర్‌పోర్టులకు దేవినేని అవినాష్‌కు సంబంధించి లుక్‌అవుట్ నోటీసులు పంపించారు.టీడీపీ దాడి విషయంలో పలు ప్రముఖులు నిందితులున్నారు.వారంతా ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.హైకోర్టు వారిని తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.అయితే వీరంతా ముందస్తు బెయిల్ పిటిషన్లు హైకోర్టు విచారణ పరిధిలో ఉన్నాయి.

# రూ.3,63 కోట్లతో ఎగ్ పఫ్‌లు తిన్నారని తప్పుడు పోస్టులు పెట్టారు: పేర్ని నాని

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ సీఎంగా చేసిన మంచిని కూటమి ప్రభుత్వం చూడలేకపోతోందని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఇవాళ ఏపీలోని తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల బాగోగులు వదిలేసి జగన్ పై అబాండాలు వేస్తున్నారని చెప్పారు. రూ 3.63 కోట్లతో ఎగ్ పఫ్‌లు తిన్నారని తప్పుడు పోస్టులు పెట్టారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు చంద్రబాబు నాయుడి కూటమి చేతిలో ఉందని, జీఏడీ డిపార్మెంట్ పేరు పెట్టి ఆ పోస్టులు పెట్టించాలని పేర్ని నాని అన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఆ లెక్కలు బయటపెట్టాలని జీఏడీ చంద్రబాబు చేతిలో ఉందిగా అని చెప్పారు. జగన్ గవర్నమెంట్లో అలాంటి తప్పుడు పనులు చేయలేదని చంద్రబాబు హయాంలో బల్లులు, బొద్దింకలు ఎలుకలను పట్టుకునేందుకు కోట్లరూపాయలు చెల్లించారని ఆ ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని అన్నారు.

# ఎమ్మెల్సీగా బొత్సతో ప్రమాణం చేయించిన కౌన్సిల్ చైర్మన్ మోషేన్‌రాజు



**సచివాలయం,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఇటీవల ఎన్నికైన మాజీమంత్రి బొత్స సత్యనారాయణచే బుధవారం రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్‌రాజు ఆయన చాంబర్‌లో బొత్సతో ఎమ్మెల్సిగా ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,సంయుక్త కార్యదర్శి ఎం. విజయరాజు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## భారత్ బంద్ పిలుపుతో తిరుపతిలో భారీ భద్రత

### - నగరంలో పూర్తిగా పోలీసు పికెట్లు

**తిరుపతి,ఆగస్ట్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణకు నిరసనగా భారత్‌బంద్‌కు ఆ వర్గాల నేతలు పిలుపునివ్వడంతో పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతిలో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లుచేశారు. ఇక్కడకు దేశం నలుమూలల నుండి వచ్చే యాత్రికులు, నగరవాసులు, ఇతర ప్రాంతాలవాళ్లకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో ఈస్ట్ డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, ఈస్ట్ సిఐ మహేశ్వర్‌రెడ్డి, అలిపిరి సిఐ రామ్‌కిశోర్, వెస్ట్ సిఐ పి.రామకృష్ణ తమతమ పరిధిలో గట్టి భద్రత ఏర్పాట్లుచేశారు.

ఉదయం నుండి రాత్రి వరకు ప్రధానంగా ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్, టిటిడి వసతిసముదాయాలు, నగరంలోకి ప్రవేశించే అన్ని ముఖ్య కూడళ్ల వద్ద పోలీసు పికెట్లు ఏర్పాటుచేశారు. గట్టినిఘాలో రవాణాసౌకర్యం, ఇతర వ్యాపారకేంద్రాలు యధావిధిగా నడిచాయి. పూర్తిస్థాయిలో పోలీసులతో నిఘా ఉంచడంతో తిరుపతిలో ప్రశాంతవాతావరణం నెలకొంది.

## పుట్టినరోజుకు తిరుమలలో సినీనటుడు చిరంజీవి



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు,మాజీకేంద్రమంత్రి పద్మవిభూషణ్ చిరంజీవి తన పుట్టినరోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత జరుపుకునేందుకు బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని అతిధిగృహం వద్దకు కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. సినీనటుడు కావడంతో ఆయనను చూసేందుకు అభిమానులు పెద్దసంఖ్యలో తిరుమలకు వచ్చారు. అతిథదిగృహం పరిసరాల్లో గట్టి భద్రత కల్పించారు. కాగా గురువారం వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలో చిరంజీవి కుటుంబం దర్శించుకోనుంది.

## తిరుమల పుణ్యక్షేత్రంలో అపవిత్రం !

### - వాహనమండపం వద్ద గుట్టలుగా పాదరక్షలు



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరింతగా పరిరక్షించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటున్నా ఆచరణలో అమలుకావడం లేదు. సాధారణంగా తిరుమల పవిత్రతను భక్తులు కూడా కాపాడుతారు.అయితే ఇక్కడ ఉన్న పరిస్థితుల్లో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తరలివస్తున్న లక్షమందిభక్తులకు పైగా ధరిస్తున్న పాదరక్షలు ఇబ్బడిముబ్బడిగా ఆలయం ఎదురుగా వాహన మండపం సమీపంలో, ఆస్థానమండపం వద్ద, బేడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ,వాహనమండపం, తూర్పుగేట్ వద్ద పాదరక్షలు వదలిపెట్టేయడం నిజంగా ఆలయ పవిత్రతకు భంగం కలిగించే విషయంగా మారింది.తిరుమలపుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను మరింత పెంపొందించే దిశగా కూడా తీసుకున్న నిబంధనల్లో ఆలయ మాఢవీధుల్లో పూర్తిగా పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఈ నిబంధనలు పక్కగా అమలవుతున్నాయి. భక్తులు కూడా ఆలయం ముందు గొల్లమండపం ప్రాంతం, మాఢవీధుల్లో,చివరకు లడ్డూప్రసాదాల వితరణశాల, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కల్యాణకట్ట తదితర ప్రాంతాల్లో పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఇది కొంతవరకు దశాబ్ధాల తరబడి అమలవుతోంది. అయితే తిరుమలకు వస్తున్న భక్తులు తమతమ దర్శనం సమయం, క్యూకాంప్లెక్స్‌లలోకి త్వరగా ప్రవేశించే సమయాల్లో ,భక్తుల రద్దీ పెరిగినపుడు అదనపు క్యూలైన్లు అమలైతే ప్రవేశమార్గాల ప్రాంతాల్లో భక్తులు తమ పాదరక్షలు వదలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళడం ఇతర భక్తులకేగాక పవిత్రంగా వెంకన్న సేవలో తరిస్తున్న టిటిడి ఉద్యోగులు,చివరకు శ్రీవారిసేవకులు కొంత ఇబ్బందిపడుతున్నారు. మనోభావాలు దెబ్బతినేలా పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ వదలిపెట్టేయడంతో ఇదో సమస్య ఎదురవుతోంది. గతంలో తిరుమలలో 11చోట్ల తాత్కాలిక పాదరక్షల స్టాండ్‌లు ఏర్పాటుచేశారు.వీటిపర్యవేక్షణ విజిలెన్స్ సిబ్బంది,శ్రీవారిసేవకులు చూసేవారు. అయితే ఈ వ్యవస్థ చక్కగా పనిచేస్తున్నా పర్యవేక్షణ, ఆదరణ కొరవడటంతో విఫలమైంది. మళ్ళీ ఇప్పుడు పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ అపవిత్రంగా వదలిపెట్టేస్తున్నారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావున ఇలా అపవిత్రతకు చెక్‌పెట్టడానికి తిరుమలలో ఉచిత పాదరక్షల స్టాండ్‌లు మరిన్ని ఏర్పాటుచేయాలని, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

## భక్తుల ఆరోగ్యభద్రత టిటిడి ప్రధమ కర్తవ్యం

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సరసమైన ధరలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం టిటిడి ప్రధమకర్తవ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తుల ఆరోగ్యభద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి ఆరోగ్యవిభాగం, ఆహారభద్రత విభాగాలతో కలసి తిరుమలలోని హోటళ్ళ నిర్వాహకులకు, యజమానులకు శ్రీవారిసేవాసదన్‌లో బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ తిరుమలలోని హోటళ్ళు అన్ని రకాల తినుబండారాలను ఆహారభద్రత విభాగం నిర్ధేశించిన ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల ఆరోగ్యభద్రత దృష్టిలో ఉంచుకుని పుడ్‌సేఫ్టీ ప్రమాణాల ప్రకారం హోటళ్ళను నిర్వహించాలన్నారు. హోటళ్ళలో పరిశుభ్రత పాటించాలన్నారు. న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫైడ్ శిక్షకుడు సిహెచ్ ఆంజనేయులు మాట్లాడుతూ పుడ్‌సేఫ్టీ మేనేజ్‌మెంట్ విధానంలో అన్ని హోటళ్ళు ,ఫాస్ట్‌పుడ్ కేంద్రాలలో తినుబండారాలలో అనుసరించాల్సిన పరిశుభ్రత,పారిశుధ్య పద్దతులు, ఆహారం చెడిపోవడం వల్ల కలిగే వృధా వంటి వాటి గురించి వివరించారు.

# దుర్గమ్మ సేవలో తనికెళ్ల భరణి



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



తనికెళ్ల భరణికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 21, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం సినీనటుడు తనికెళ్ళ భరణి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- స్వర్ణతాపడం పనులకు విరాళందుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు రు.1,75,000లు మరియు శాశ్వత అన్నదాన పథకానికి రు.1,50,000లను విరాళంగా బుధవారం ఖమ్మంకుచెందిన జి కోటేశ్వరరావు, నిర్మల లు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన భక్తిసంగీతం :** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి భక్తులను అలరించింది. విఘ్నేశ తవశరదిం,

కనకదుర్గమ్మ కనకదుర్గమ్మ కైలాసరాణి, ఓంహర శంకర, గంగాఝటాధర, శంభోమహదేవ, అంబవరమీయవే, కాళిమహేశ్వరి, అమ్మల గన్నయమ్మ, అంబస్తవం, మూల పుటమ్మ హారతులను నాదెండ్ల ఫణిరాజకుమారి బృందం ఆలపించగా ఆహుతులు హర్షధ్వానాలు తెలిపారు.

# పథకాలను అమలు చేయడంలో టిడిపి నిర్లక్ష్యం

## - కాంగ్రెస్ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి తులసిరెడ్డి

**తొట్టంబేడు, ఆగస్టు 21 ప్రభాతవార్త** ప్రజలకు ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలను అమలు చేయడంలో తెలుగుదేశంపార్టీ నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.బత్తెయ్యనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి ఒక్క ఎన్టీఆర్ ఫించను పథకం మాత్రమే అమలు చేసి మిగతా ఐదు పథకాలు మాత్రం ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్య దోరణి వివరిస్తున్నారు. ప్రతిపక్షనాయకులుగా తాము ప్రశ్నిస్తే శ్వేతపత్రాల పేరిట సాకు పత్రాలు చూపిస్తూ ప్రజలను మభ్యపెడు తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సూపర్‌సిక్స్ పథకాలు ఎప్పుడు పూర్తిస్థాయిలో అమలు చేస్తారో తెలియజేయా లన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా మన హక్కు అయితే ప్రధాని నరేంద్రమోడీ ఉన్నంతవరకు రాదని మోడీ మారితే మాత్రమే ప్రత్యేకహోదా రాష్ట్రానికి సాధ్యమన్నారు. అనంతరం తులసిరెడ్డిని దుశ్శాలువతో సత్క రించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట ముని, శివయ్య, రమణయ్య నాయుడు, వడి వేలు, చిరంజీవులు, మోహన్, వీరరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తులసిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

# నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 పై రివ్యూ చేశారు. కొత్త పాలసీపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటే దేశంలోనే సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి ఎపి అతిపెద్ద కేంద్రం అవుతుందని సీఎం అన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీలో 2014-19 మధ్య కాలంలో దేశంలోనే టాప్‌లో ఉన్న ఎపి 2019 తరువాత వచ్చిన ప్రభుత్వ విధానాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని సీఎం అన్నారు. రాష్ట్రంలో సోలార్, విండ్ పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ, బయో ఎనరిజకి ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగేలా కొత్త పాలసీ ఉండాలని సూచించారు. పర్యావరణ హితంగా టెక్నాలజీ ఉపయోగంతో తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సాధించేలా పాలసీ రూపకల్పనపై చర్చించారు. ఈ పాలసీ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా వినియోగదారులకు తక్కువ ధరకే విద్యుత్ సరఫరా చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాల్లో సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను మరింత విస్తృతంగా స్టడీ చేసి కొత్త పాలసీకి రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. 2029కి 2047 నాటికి విద్యుత్‌క అవసరాలు, ఉత్పత్తిని మదింపు చేసి పాలసీ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. రాష్ట్రంలో కనీసం 500 చోట్ల ఈవీ చార్జింగ్ స్టేషన్లు పెట్టాల్సిన ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు



సంస్థలు స్వయంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడం, తమ అవసరాలు తీరిన తరువాత మిగిలిన విద్యుత్ ను అమ్ముకోవడాన్ని సులభతరం చేసేలా పాలసీ తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో లభించే క్వార్ట్ ఖనిజం ద్వారా సోలార్ విద్యుత్ పానెళ్ళు తయారు చేస్తారని ఈ కారణంగా సోలార్ ప్యానెళ్ల తయారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించే అంశంపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.

# పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు

## ఓటర్ల లిస్టు సిద్ధం చేయండి,అధికారులకు సూచించిన ఎన్నికల కమిషనర్ పార్ధసారథి

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్ధసారధి అధికారులను సూచించారు. బుధవారం పంచాయతీలకు జరగవలసిన 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా వార్డువారీ, గ్రామ పంచాయతీల వారీగా ఓటర లిస్టుల తయారీ, ప్రచురణ కోసం ఎన్నికల అధికారి పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, అధికారులు సంగ్రామ్‌తో ఎలక్షన్ కమిషన్ అధికారులతో చేయవలసిన ఏర్పాట్ల విషయంలో సమీక్షించారు. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా, గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 6న వార్డు, గ్రామపంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టులు జిల్లాలో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచా యతీ అధికారులు తయారు చేసి గ్రామపంచాయతీలలో ప్రచురణ చేస్తారన్నారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు సెప్టెంబరు 9, 10 తేదీలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు జరిపి వారి సూచ నలు, సలహాలు స్వీకరిస్తారన్నారు.



ఈ డ్రాఫ్ట్ ఓటరు లిస్టుపై సెప్టెంబరు 7వ తేది నుంచి 13వ తేది వరకు సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు/ మండల అభి వృద్ధి అధికారులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి వాటికి 19న తేదిలోగా పరిష్కరించి 21వ తేది వార్డు వారీ, గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటరు జాబితాను సంబంధిత గ్రామపంచాయతీల, మండల పరషత్‌లలో ప్రచురిస్తారన్నారు. ఈ ఓటరు లిస్టుల తయారీ ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో రాష్ట్ర ఎన్నికలక కమిషన్ ఈనెల 29న వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తారని అధికారులు పేర్కొన్నారు.

# భారీ బందోబస్తు మధ్య రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ

## హెచ్ఎండిఏ వెంచర్‌కు తూర్పు భాగంలో 30 మీటర్ల దూరం సవరించాలని డిమాండ్

## చిన్నపాటి సవరణ చేసి తమకు న్యాయం చేయాలని ప్లాట్లు కోల్పోతున్న బాధితుల విన్నపాలు



తహశీల్దార్‌కు విన్నవిస్తున్న ప్లాట్లు కోల్పోతున్న బాధితులు

**చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** చౌటుప్పల్ రెవి న్యూ పరిధిలో బుధవారం రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ సర్వే నిర్వహించారు. భూ సేకరణపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడంతో ఎలాంటి అటంకాలు లేకుండా భూ సేకరణ సర్వే చేసేందుకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేసి భూ సేకరణ నిర్వహించారు. గత వారం రోజుల నుంచి భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ వలిగొండ రోడ్డులో గల హెచ్ఎండిఏ వెంచర్‌లోని ప్లాట్ల యజమానులు ఆర్డిఓ, కలెక్టర్‌తో సహా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు వేర్వేరుగా విన్నవిం చుకున్నారు. ఈ తరుణంలో ప్లాట్ల యజమానులు, పలువురు రైతులు తమకు అడ్డు వస్తారన్న ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు బలగాల మధ్య సర్వే కొనసాగించాలని నిర్ణయానికి వచ్చిన అధికారులు బుధవారం ఉదయం తహశీల్దార్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో సర్వేయర్లు భూ సేకరణ నిర్వహించి ట్రిపుల్ ఆర్‌కు హద్దులు ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి పెద్దఎత్తున పోలీసు బలగాలతో అక్కడ మోహరింపజేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. హెచ్ఎండిఏ వెంచర్‌లోని ప్లాట్లు కోల్పోతున్న పలువురు యజమానులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్లాట్ల మీదుగా వెళ్తున్న ట్రిపుల్ ఆర్ మార్కింగ్‌ను జంక్షన్ వద్ద మాత్రమే తూర్పు వైపు ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు 30 మీటర్లు జరిపితే తమకు నష్టం ఉండదని, కొద్ది మార్పులు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు వేడుకున్నారు. తాము మొదటి సారి ట్రిపుల్ ఆర్ గుర్తులను వెంచర్‌కు 150 మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వెంచర్‌లోకి వచ్చి తమ ప్లాట్లను కొల్లగొడుతున్నారని నిర్వాసితులు



ఆరోపించారు. తాము అన్ని రకాలుగా రక్షణ ఉంటుందని హెచ్ఎండిఏ వెంచర్‌ను ఎంచుకుని ప్లాట్లను రూ.20 వేలకు గజం చొప్పున కొనుగోలు చేశామని, ప్రస్తుతం మార్కెట్ విలువ 2 వేలకు గజం ఉందని, తమకు వెంచర్‌లోకి ట్రిపుల్ ఆర్ జంక్షన్ రాకుండా

తూరు ్ప భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు మల్లించాలని వేడుకు న్నారు. అలా కాని పక్షంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని బాదితులు తమ గోడును సర్వేకు వచ్చిన తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సర్వేలో ఆర్ఐ కొప్పుల సుధాకర్ రావు, సర్వేయర్లు, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌కు మరో అవకాశం

## దరఖాస్తుల్లో తప్పులు సరి చేసుకునే వీలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌కు అర్హులై ఉండి లబ్ధిపొందని వారికి మరోసారి అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో చేసుకున్న దరఖాల్లో తప్పొప్పుల సవరణకు వీలును కల్పించింది. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కొందరికి మాత్రమే ప్రస్తుతం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలవుతోంది. దీంతో చాలా మంది అర్హులైన వినియోగదారులకు ఈ పథకం లబ్ధి పొంద లేకపోతున్నారు. ఈ క్రమంలో దరఖాస్తుల్లో పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్దుకునే అవకాశం మరోసారి కల్పించింది. కాగా ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లోని వివరాలను కొందరు ఆపరేటర్లు సక్రమంగా ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచ లేదు. మరి కొందరు అవగాహన లేక కొన్ని పథకాలకు టిక్ చేయలేదు. ఇలా ఎవరైతే దరఖాస్తుల్లో పథకం ఎదుటి బాక్స్‌లో టిక్ చేయలేదో వారికి మొన్నటి వరకూ నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చింది. దీంతో అర్హులైన వారు ఉచిత విద్యుత్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చిన బాక్స్‌లో టిక్ పెట్టే వీలు లేకపోవడంతో అర్హులైన వారు ప్రభుత్వానికి వినతులు పెట్టుకున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం మొన్నటి వరకూ కేవలం సవరణకు మాత్రం వీలు కల్పించింది. ఇప్పుడు నాట్ అప్లయ్ అనే ఆప్షన్‌ను కూడా సవరించుకునేం దుకు కొత్త ఐచ్ఛికాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో వివరాలను మరల అప్‌డేట్ చేయించుకుందుకు అవకాశం ఏర్పడింది. గతంలో

ఏ మండలం పరిధిలో దరఖాస్తు చేసుకున్నారో అదే మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలకు గతంలో చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిలుల్లోని యుఎస్‌సి నం బరును తీసుకెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది.

# జార్ఖండ్ మాజీ సీఎం చంపయి సోరెన్ కొత్తపార్టీ

**రాంచీ,ఆగస్టు 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సోరె న్‌కు అత్యంత విధేయుడిగా నిలిచిన చంపయి సోరెన్ వారం రోజుల్లో కొత్తపార్టీ ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. కలిసివచ్చే పార్టీలు, నాయకులతో పొత్తుపెంటుకుంటానని చెప్పారు. హటాత్తుగా ఢిల్లీకి వెళ్లిన ఆయన బిజెపిలో చేరిపోతారంటూ ఊహాగానాలు ఎక్కువ వచ్చాయి. అయితే తన భవిష్యత్తు రాజకీయ ప్రణాళికపై చంపయి సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మూడు సాధ్యా సాధ్యాలపై నేను ప్రస్తావించాను. పదవీ విరమణ, కొత్తపార్టీ లేదా వేరే పార్టీలో చేరిక, నేను పదవీ విరమణచేయను. కొత్తపార్టీని బలోపేతం చేస్తా మంచి స్నేహితుడిని కలిస్తే వారితో ముందుకుకలిసి సాగుతా అని చంపయి స్పష్టం చేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్తపార్టీ స్థాపించేందుకు ఎక్కువ సమయం లేదన్న ప్రశ్నపై చంపయి స్పందిస్తూ అది మీ సమస్య కాదని, ఒకరోజులో 30 వేలనుంచి 40 వేలమంది కార్యకర్తలు చేరగలరని, కొత్తపార్టీని ఏర్పాటుచేయడంలో నాకు సమస్య ఏముంటుందని వారంలోగా పార్టీని ఏర్పాటుచేస్తా అని అన్నారు. మరో వైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం జెఎంఎంకే అంకితం చేసానని, అయితే పార్టీలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నట్లు చంపయి ఆరోపించారు. సీఎంగా తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తనకు చెప్పకుండా రద్దుచేయడం



చాలా అసంతృప్తిని కలిగించిందని చెప్పారు. తనకు అధికారంపై అశ లేదని, అందుకే మౌనంగా ఉన్నానన్నారు.

# ఎఫ్‌టిఎల్‌లో ఎవరి భూములున్నా కూలగొట్టుడే

## జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమనిర్మాణంపై గొంతు విప్పిన రేవంత్‌ను జైల్లో పెట్టారు: భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ఎఫ్‌టిఎల్ లో ఎవరి భూములు ఉన్నా ఆధారాలు ఇస్తే కూలగొట్టుడే చివరికి కాంగ్రెస్ మంత్రుల ఫాంహౌజ్‌లే ఉన్నా కూల్చేస్తామని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహం రోడ్డు మీద పెట్టాలని చూశాడని మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం పెట్టి గుండెల్లో పెట్టుకోవాలని చూస్తున్నామని తెలిపారు. పదేళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మీరు గాడిద పండ్లు తోమారా అని కిరణ్ ప్రశ్నించారు. మేం ఆరునెలలోరుణమాఫి పూర్తిచేశాం అని ఆయన అన్నారు. కెటిఆర్ చెప్పిందే కరెక్టు అనుకుంటున్నారు రిప్లే ఇద్దామనుకుంటే కెటిఆర్ నా అకౌంట్ బ్లాక్ చేసిండు వాళ్ళ ట్విలర ముఖా బ్లాక్ చేస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమ నిర్మాణంపై మాట్లాడితే రేవంత్‌రెడ్డిని తీవ్రవాదులు ఉండే జైళ్ళలో పెట్టింద్రు అని ఆయన గుర్తుచేసు కున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు త్వరగా అమలు చేయాలి

## మంత్రి దామోదరకు మందకృష్ణ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు త్వరితగతిన అమలయ్యేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మందకృష్ణతో పాటు ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యేల్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును త్వరితగతిన అమలయ్యేలా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని ఎమ్మెల్యేలు, దళిత మేధావులు, సామాజికవేత్తలు మంత్రి దామోదరను కోరారు.ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాగా, ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# కోవర్టుగా మారిందని మెడికో రాధను కాల్చివేసిన మావోయిస్టులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పోలీసులకు మావోయిస్టు కదలికలపై పూర్తిసమాచారం చేరవేస్తున్నట్లు అనుమానించి పార్టీ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నదని వైద్య విద్యార్థిని అయిన రాధను మావోయిస్టులు హతమార్చారు. రాధా అలియాస్ నీల్సో ఆరేళ్లక్రితం మావోయిస్టు పార్టీలోచేరింది పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచంరతో మావోయిస్టు పార్టీ మరణశిక్ష విధించింది. పోలీసులకు లొంగిపోయి పూర్తిగా రాధా సోదరుడు సూర్యం ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని మావోయిస్టుపార్టీ లేఖలో పేర్కొంది.

రాధాపై అనుమానం రావడంతో మూడు నెలల క్రితం కమాండర్ బాధ్యతలనుంచి సస్పెండ్ చేసారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇంటెలిజెన్స్ అధికా రులతో సంబంధాలున్నాయని మావోయిస్టుపార్టీ అను మానం వ్యక్తంచేసింది. రాధా ద్వారా పార్టీ కీలక సమా చారాన్ని



ఇంటెలిజెన్స్ అధికారులకు వెల్లడించిందని మావోయిస్టుపార్టీ తన లేఖలో వెల్లడించింది. పార్టీ నిర్ణయాను సారమే రాధకు మరణశిక్ష విధిం చామని పార్టీ కరపత్రం విడుదల చేసినట్లు సమాచారం. దీనితో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గతంలో రాధాను శిల్పా, దేవేంద్ర అనే వ్యక్తులు మావోయిస్టు పార్టీవైపు మళ్లించారు. శిల్పాకేసులో ఎపి, తెలంగాణలో గతంలో ఎన్ఐఎ సోదాలుచేసి పలువురినిఅరెస్టుచేసింది. పార్టీని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడల్ని తిప్పికొడదామని పోలీసుల కోవర్టు కుట్రలోభాగమయి విప్లవద్రోహిగా మారినందుకు నీల్సో అలియాస్ రాధను చంపేసామని మావోయిస్టులు ఒకప్రకటన విడుదల చేసారు.

# సభ్యత్వ నమోదులో పదేళ్లు పూర్తి

## కొత్తగా నమోదుతోపాటు పాతసభ్యత్వ పునరుద్ధరణ

## స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిజెపి పోటీ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 21,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 2014లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని,ఇప్పటికీ పదేళ్లు పూర్తి చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి,బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని క్లాసిక్ గార్డెన్ లో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024లో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సభ్యత్వ నమోదు తో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నుంచి మొదలు ప్రతి ఒక్కరూ పాత సభ్యత్వ పునరుద్ధరణ (రెన్యువల్) చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు.ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీగా భారతీయ జనతాపార్టీ గుర్తింపు తెచ్చుకుందని ఆయన పేర్కొన్నారు. గతంలో చైనా కమ్యూనిస్ట్ అతిపెద్ద పార్టీగా ఉండేదన్నారు.2014 తర్వాత కమ్యూనిస్ట్ పార్టీని వెనక్కు నెట్టివేసి బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సన్నాహక సమావేశాలు,వర్క్‌షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ సేకరణపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ సారి తెలంగాణాలో రైతులు




బుధవారం క్లాసిక్ గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,లక్ష్మణ్,ఈటల,ఏలేటి,చంద్రశేఖర్ తదితరులు

మహిళలు,యువత ప్రధాన లక్ష్యంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలియజేసారు.గత ఎన్నికల్లో సుమారు 77లక్షల మంది ప్రజలు బీజేపీకి అనుకూలంగా మద్దతు తెలిపారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా పరిస్థితులు మారలేదన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం మేలు కోసమే పాలన చేసారు తప్పితే ప్రజలకు చేసిందేమి లేదన్నారు.సుమారు 400 పై చిలుకు హామీలు,6 గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టిందన్నారు.ప్రజలు నమ్మి ఓట్లేస్తే అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని చిత్త శుద్ధితో అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో మసిపూసి మారేడు కాయ చేస్తున్నట్లుగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించినప్పటికీ ఇప్పటికీ కేసీఆర్ కుటుంబంతో పాటు ఆ పార్టీ నాయకుల ఆలోచన మారలేదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో కాంగ్రెస్ కు ఓటేశారు తప్పితే కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో కాదన్నారు.

**ఫ్లెక్సీ కూలిపోయి మహిళలకు గాయాలు...పానీ పూరి బండి ధ్వంసం:** క్లాసిక్ గార్డెన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,డా.లక్ష్మణ్,ఈటెల రాజేందర్ తదితర నేతలకు స్వాగతం పలుకుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రశిడెంట్ జె.రామకృష్ణ పేరుతో బాలంరాయి కమాన్,క్రాస్



రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కూలిపోయిన ఘటనలో అక్కడ పానీ పూరీ బండి నిర్వహకురాలు జయసుధ తో పాటు మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ ఘటనలో పానీ పూరీ బండి ధ్వంసమైంది.అయితే స్థానిక బీజేపీ నేతలు జరిగిన ఘటన గురించి తెల్సుకుని బాధితురాలికి వైద్యం చేయించి,కొత్త బండి ఇప్పిస్తామని చెప్పినట్లు తెల్సింది.ఈ ఘటనపై బేగంపేట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

22-8pg5.qxd:22-8pg5.qxd 1/1/02 6:28 AM Page 1



# జన్‌పోషణ్ కేంద్రాలుగా రేషన్ షాపులు!



## ప్రయోగాత్మకంగా నాలుగు రాష్ట్రాల్లో 60 షాపులు ఎంపిక


## పనితీరు ఆధారంగా దేశవ్యాప్తంగా అమలు యోచనలో కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న రేషన్ దుకాణాలను ఇకపై అన్ని ఉత్పత్తుల పంపిణీకేంద్రాలుగా నిర్వహించేందుకు కేంద్ర ఆహార ప్రజాపంపిణీశాఖ కసరత్తులుచేస్తోంది. ఇందుకు సంబంధించి వీటన్నింటినీ ఇకపై జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చి గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5.38 లక్షల వరకూ చౌకధరల దుకాణాలున్నాయి. పైలట్ ప్రాజెక్టుగా ముందు నాలుగు రాష్ట్రాల్లో 60 దుకాణాలను ఎంపికచేసింది. అవి ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో 15, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 15, రాజస్థాన్‌లోని జైపూర్‌లో 15, తెలంగాణలోని హైదరాబాద్‌లో 15 కేంద్రాలను జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చేందుకు నిర్ణయించింది. సబ్సిడీతో కూడిన ఆహార ఉత్పత్తులను ఈ కేంద్రాల ద్వారానే అందించేందుకు నిర్ణఇంచింది. ఆధునీకరించిన షాపులు ఇకపై చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు,డెయిరీ ఉత్పత్తులు, నిత్యావసరాలుకూడా వీటిద్వారానే విక్రయించే పథకాన్ని షురూచేస్తోంది.

ఇదే అమలుకు వస్తే రేషన్ డీలర్లకు కమిషన్ రూపంలో కూడా కొంతమేర వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటికే డీలర్లు తమకు కమిషన్‌ను పెంచాలని పదేపదే డిమాండ్‌చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ప్రజాపంపిణీ దుకాణాలు కేవలం ఎనిమిది తొమ్మిదిరోజులు మాత్రమే తెరుచుకుంటున్నాయని, మరికొన్ని అయితే ప్రతి మూడునెలలకోసారి మాత్రమే తెరుస్తున్నారని, మిగిలిన సమయాల్లో ఈ షాపులు మూసివేసి ఉంచుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. పైలట్‌ప్రాజెక్టుగా నాలుగు రాష్ట్రాల్లో ఈపథకాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. అంతేకాకుండా ఇందుకోసం మేరా రేషన్ యాప్‌ను కూడా అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్‌ను జోషి ప్రారంభించారు. వీటితోపాటే ఎఫ్‌సిఐతో ఉన్న కాంట్రాక్టు నియమావళి, రేషన్‌షాపులపరంగా ఆహార ఉత్పత్తుల నాణ్యత నియమావళి చేతి పుస్తకాలను కూడా ఆవిష్కరించారు. ఆహారమంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజీవ్‌చోప్రా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సిడ్బిద్వారా సులభరీతిన రుణాలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే వృత్తినైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో డీలర్లకు వ్యవస్థ నిర్వహణల్లో సామర్థ్యం కూడా పెంచుతున్నట్లు తెలిపారు.

నాలుగు రాష్ట్రాల్లో పైలట్ పథకం విజయవంతం అయితే ఈ మొత్తం పథకాన్ని దేశవ్యాప్తంగా నిరంతరాయంగా అమలుచేయాలనిచూస్తున్నట్లు ఆహార మంత్రిత్వశాఖప్రకటించింది. అలాగే అఖిలభారత రేషన్‌షాప్ డీలర్ల సమాఖ్య ఈ కార్యాచరణను స్వాగతించింది. తమకు ఇదొక పెద్ద ఉపశమనం అని గిట్టుబాటు కాక సతమతం అవుతున్న రేషన్ డీలర్లకు ఈ నిర్ణయం ఎంతో మేలుచేస్తుందని వెల్లడించింది. సీనియర్ ఎఫ్‌సిఐ అధికారులు, రాష్ట్ర ఆహారశాఖ కార్యదర్శులు, ప్రపంచ ఆహారపథకం నిపుణులు, ప్రతినిధులు ఈ ప్రారంభ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఈ బీ2బీ ప్లాట్‌ఫామ్ ఉడాన్ వినియోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఆహార మంత్రిత్వశాఖ; చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు సిడ్బిలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుని ఎఫ్‌పిఎస్ డీలర్లద్వారా ఆహార ఉత్పత్తుల విక్రయాలకు బీజం వేసినట్లు ప్రకటించింది. జన్‌పోషన్ కేంద్రాలను ఆధునీకరించడం ద్వారా వాటిని విభిన్న రకాల కొత్త ఉత్పత్తులను కూడా విక్రయించే కేంద్రాలుగా మార్చనున్నట్లు తెలిపింది. ప్రతి భారతీయుడికి కూడా నాణ్యతతో కూడిన సేవలు, ఉత్పత్తులు అందించడమే తమ లక్ష్యం అని ఉడాన్ సహ వ్యవస్థాపకుడు సిఇఒ వైభవ్ గుప్తా చెప్పారు.

ప్రస్తుతంప్రారంభించిన 60 కేంద్రాల్లో 3500 ఉత్పత్తులు అందుబాటులోకితెచ్చామని అన్నారు. ఎఫ్ఎంసిజి కేటగిరీలోని అన్ని ఉత్పత్తులను జన్‌పోషన్ కేంద్రాల్లో అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.



# ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లకు భారత్ డీల్!

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ నాలుగురోజుల అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమెరికాలో నాలుగురోజులుపాటు పర్యటించనున్నారు. శుక్రవారంనుంచి ఈ నాలుగురోజుల పర్యటన కొనసాగుతుంది. రక్షణరంగ భాగస్వామ్యం, పరస్పరసహకారం వంటి అంశాలపై అక్కడి రక్షణ మంత్రి ల్లాయిడ్ ఆస్టిన్, జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్‌తదితరులతో చర్చలుజరుపుతారు. ఈచర్చల్లో భాగంగానే 31 ఎంక్యూ-9బి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు కూడా ప్రణాళికఉంది. స్ట్రైకర్ ఇన్‌ఫ్రాంట్రీ కంబాట్ వాహనాలు, సంయుక్త భాగస్వామ్యంలో ఉత్పత్తి చేసేందుకు అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు. జిఇఎఫ్414 ఇంజన్లను భారత్ ఇప్పటికే కొనుగోలుచేస్తోంది. అంతేకాకుండా రాజ్‌నాథ్ చర్చలన్నీ కూడా ప్రత్యేకించి అక్కడి రక్షణమంత్రి ఆస్టిన్‌తోనే ఉంటాయని అజెండా ఖరారుచేసారు. భారత్ అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింతగా పటిష్టం అయ్యేందుకు వీలుగా ఈ పర్యటన జరుగుతుందని రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

భారత్ అమెరికా సంబంధాలు, రక్షణరంగంలో ఒప్పందాలు మరింతపెరుగుతున్న తరుణంలో ఈ పర్యటన మరింతప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అమెరికా రక్షణరంగ పారిశ్రామిక వేత్తలతోకూడా సుదీర్ఘచర్చలుజరుపుతారు. ప్రస్తుతం కొనసాగుతున్న భవిష్యత్తు రక్షణరంగ ఒప్పందాలపై ఈ అజెండా కొనసాగుతుంది. అలాగే భారతసంతతి ప్రజానీకంతోకూడా ముఖాముఖి నిర్వహిస్తారు.



## గగనతలంలో యుద్ధ విమానం నుంచి జారిపడ్డ సామగ్రి..

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత వైమానిక దళానికి చెందిన యుద్ధవిమానం గగనతలంలో ఉండగా అనుకోని పరిస్థితి ఎదురైంది. అందులో నుంచి సామగ్రి జారిపడిందని ఐఎఎఫ్ వెల్లడించింది. సాంకేతిక లోపమే ఇందుకు కారణమని తెలిపింది. బుధవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సామగ్రి జారిపడిన ప్రదేశం నిర్మానుష్యంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పేర్కొంది. దీనిపై ఐఎఎఫ్ విచారణకు ఆదేశించింది. అయితే పడిపోయిన ఆ సామగ్రి ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఎయిర్ స్టోర్ పడినప్పుడు పెద్ద శబ్దం వినిపించడంతో ఏం జరిగిందో తెలుసుకునేందుకు దగ్గర్లోని స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఒక వస్తువు ముక్కలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

# 151మందిఎంపిలు, ఎమ్మెల్యేలపై లైంగికహింస కేసులు



## సంచలనం కలిగించిన ఎడిఆర్ నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పార్లమెంటులో సుమారు 151 మందికిపైగా సిట్టింగ్ ఎంపిలు, అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలపై మహిళలపై నేరాల కేసులు నమోదయినట్లు తేలింది. వీరంతా తమతమ ఎన్నికల అఫిడవిట్లలో ఈ అంశాలనుసైతం వెల్లడించారు. వీటిలో పశ్చిమబెంగాల్‌లోనే ఎక్కువ సంఖ్యలో ప్రజాప్రతినిధులు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసుల్లో ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) మొత్తం 4693 అఫిడవిట్లను పరిశీలించింది. వీరంతా సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. 2019 నుంచి 2024మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో దాఖలుచేసిన అఫిడవిట్లు ఇందుకు దోహదంచేస్తున్నాయి. సంస్థ మొత్తం 16 మంది ఎంపిలు, 135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు నమోదయిన కేసుల్లో నిందితులుగా ఉండటం గమనార్హం. బెంగాల్‌లో అయితే 25 మంది సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇలాంటి అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 21 మందిపైనా, ఒడిశాలో 17 మంది ప్రజాప్రతినిధులపైనా ఈకేసులు నమోద య్యాయి. కోల్‌కత్తా ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించడంతో ఈ వివరాలను ఎడిఆర్ వెలికితీసింది.

అలాగే థాణెలో కూడా ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్కూలు టాయిలెట్ క్లీనర్ అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన కూడా బాద్లాపూర్ మెట్రో స్టేషన్‌లో విధ్వంసానికి దారితీసింది. ఐపిసి సెక్షన్ 376 కింద నమోదయిన కేసులు 16 మంది సిట్టింగ్ ఎంపిలు,ఎమ్మెల్యేలపై ఉన్నాయి. ఈ కేసులప్రకారం నేరం రుజువు అయితే కనీసం పదేళ్లపాటు జైలుశిక్ష పడుతుంది. ఈమొత్తం సంఖ్యలో ఇద్దరు ఎంపిలుంటే 14 మంది ఎమ్మెల్యేలున్నారు. ఒకే బాధితురాలిపై పదేపదే వేధించిన సంఘటనలపైనా కేసులున్నాయి. ఇక రాజకీయ పార్టీలపరంగాచూస్తే భారతీయ జనతాపార్టీకి చెందినప్రజాప్రతినిధులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

54 మంది ఎంపిలు ఎమ్మెల్యేలపై ఈ కేసులున్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీపరంగా 23 మందిపై ఉంటే తెలుగుదేశం పార్టీపరంగా 17 మంది ప్రజాప్రతినిధులపై ఈకేసులున్నాయని ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా ఐదుగురు చొప్పున సిట్టింగ్‌ప్రజాప్రతినిధులపై అత్యాచారం కేసులున్నాయి. ఇటువంటి నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వకుండా కఠిన నిబంధనలు అమలుచేయాలని ప్రత్యేకించి మహిళలపై అత్యాచారాలు, ఇతర నేరాలకు పాల్పడిన వారికి టికెట్లు నిరాకరించాలని సిఫారసులుచేసింది. అంతేకాకుండా ఎంపి ఎమ్మెల్యేలపై ఈకేసులు విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేసింది. అలాగే ఓటర్లు కూడా ఇలాంటినేరాలు కేసులు ఉన్న నాయకులకు ఓట్లు వేయకుండాచైతన్యంతో వ్యవహరించాలని కూడావిజ్ఞప్తిచేసింది.

# షేక్ హసీనాను అప్పగించండి..



## భారత్‌కు బంగ్లా డిమాండ్

**ఢాకా, ఆగస్టు 21:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిగా మార్చడంతో ప్రధాని పదవి నుంచి దిగిపోయి ఆ దేశాన్ని వీడారు షేక్‌హసీనా. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెపై బంగ్లాలో హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ న్యూఢిల్లీని డిమాండ్ చేసింది. 'మన పొరుగు దేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడి నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బిఎన్‌పి పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందలమంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు హసీనాపై 31 కేసులు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలపైనే నమోదవడం గమనార్హం.

మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు కిడ్నాప్‌కు సంబంధించి మరో కేసు నమోదైంది. ఆమెతో పాటు హసీనా కుమారుడు సాజిద్ వాజెద్ జాయ్, కుమార్తె సైమా వాజెద్, సోదరి షేక్ రెహానాను కూడా ఈ హత్య కేసుల్లో సహ నిందితులుగా పేర్కొన్నట్లు బంగ్లా పోలీసులు వెల్లడించారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.

## ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళ బ్రన్యాస్ కన్నుమూత



**వాషింగ్టన్, ఆగస్టు 21:** ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా భావిస్తున్నమరియా బ్రన్యాస్ 117 ఏళ్ల వయసులో కన్నుమూశారు. అమెరికాలో జన్మించిన స్పెయిన్ దేశస్థురాలైన బ్రన్యాస్ తాను కోరుకున్నట్లే ఎలాంటి బాధ లేకుండా నిద్రలోనే మరణించారు. ఆమె కుటుంబసభ్యులు ఒ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. గతేడాది ఫ్రాన్స్‌కు చెందిన లూసిల్ రాండన్ (118) మరణించిన అనంతరం వయోవృద్ధుల అధ్యయన బృందం బ్రన్యాస్‌ను ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ప్రకటించింది. బ్రన్యాస్ తరువాతి స్థానంలో జపాన్‌కు చెందిన టొమికో ఇతోకా (116) ఉన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో 1907 మార్చి 4న బ్రన్యాస్ మరియా జన్మించారు. 113 ఏళ్ల వయసులో ఆమె కరోనా నుంచి కోలుకున్నారు.

# కమలా హారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది..



## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా

**వాషింగ్టన్, ఆగస్టు 21:** కమలాహారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది. అధ్యక్ష విధులు నిర్వర్తించడానికి కమల సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెకు మద్దతు పలికారు. ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వచ్చిందని, ఆమె అమెరికాకు కాబోయే అధ్యక్షురాలని ధీమా వ్యక్తంచేశారు. ఒక అత్యున్నతమైన అధ్యక్షుడిగా జో బైడెన్ చరిత్రలో నిలిచిపోతారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. షికాగోలో జరుగుతున్న డెమోక్రటిక్ పార్టీ జాతీయ సదస్సులో భాగంగా ఒబామా మాట్లాడారు. ఆయన సతీమణి మిషెల్ ఒబామా కూడా హారిస్‌కు మద్దతు పలికారు. ఈ సరికొత్త ఆర్థిక వ్యవస్థలో కోట్లాదిమంది ప్రజల అవసరాలను గుర్తించే లీడర్ కావాలి. కమల అలాంటి ప్రెసిడెంట్‌గా ఉంటారు. ఆమె చేయగలరు. ఈ అధ్యక్ష ఎన్నికల పోరు హోరాహోరీగా ఉండనుంది.

అమెరికాలో గృహతనఖా సంక్షోభం తర్వాత ఇంటి యజమానులకు న్యాయపరమైన పరిష్కారం కోసం అప్పుడు అధికారంలో ఉన్న మా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె మీ సమస్యలపై దృష్టిసారిస్తారు. తనసొంతఓటర్ల గురించి మాత్రమే కాకుండా తననువ్యతిరేకించేవారి సమస్యలను తీర్చుతారు. అలాగే ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్ వాల్జ్ రాజకీయాల్లో ఉండాల్సిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ప్రసంగం డెమొక్రాట్లను ఉత్సాహపరిచింది. కమల, నేను ఒకే విలువలపై మా జీవితాలను నిర్మించుకున్నాం. కమల తల్లి 19 ఏళ్ల వయసులో భారత్ నుంచి అమెరికాకు వచ్చారు. తన బిడ్డకు న్యాయం గురించి నేర్పారు. కూర్చొని ఫిర్యాదు చేయవద్దు. ఏదైనా చేయమని సలహా ఇచ్చారు. ఆ మాటలతోనే హారిస్ ఎంతో కష్టించారు.

ఆమె తన సొంత సమస్యల గురించి కాకుండా ప్రజల ఆందోళనలపై దృష్టిసారిస్తారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ విభజన రాజకీయాలను ఒబామా ఖండించారు. అదంతా పాతతరం రాజకీయం అని విమర్శించారు. అమెరికాకు మరో నాలుగేళ్ల గందరగోళం అవసరం లేదన్నారు. ట్రంప్ ప్రజలను భయపెట్టేలా ప్రతిదీ చేశారని మిషెల్ ఒబాబా తీవ్రంగా మండిపడ్డారు. ఆయన స్త్రీద్వేషి అని, జాతి వివక్షను రెచ్చగొట్టేలా అబద్ధాలు వ్యాప్తి చేస్తారని విమర్శించారు.

# బద్లాపూర్ నిరసనలు రాజకీయ ప్రేరేపితం

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, ఆగస్టు 21:** బద్లాపూర్‌లోని పాఠశాలలో మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. నిందితుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు బద్లాపూర్ రైల్వేస్టేషన్‌లలో పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ఆందోళనలు రాజకీయ ప్రేరేపితమైనవని విమర్శించారు. పాఠశాలలో జరిగిన ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి. నిరసనలో పాల్గొన్నవారు స్థానికులు కాదు. రాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ వారి డిమాండ్లు అంగీకరించారు. నిరసనలో కొందరు ప్రభుత్వం చేపట్టిన లడ్కీ బహిన్ యోజన ప్లకార్డులు పట్టుకున్నారు అని తెలిపారు. ఇక బద్లాపూర్ రైల్వేస్టేషన్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని సెంట్రల్ రైల్వే జిఆర్పీ డిసిపి మనోజ్ పాటిల్ పేర్కొన్నారు. రైళ్ల రాకపోకలు సాధారణంగా కొనసాగుతున్నాయన్నారు. వదంతులు వ్యాపించకుండా కొన్ని రోజులు ఇంటర్నెట్ సేవలు నిలిపివేశామన్నారు. రైల్వే స్టేషన్‌లో పోలీసు బలగాలను మోహరించామని వెల్లడించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో జరిగిన ఘటనపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. శాంతి భద్రతలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు విమర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రైల్వేట్రాక్ పక్క ఇడి అధికారి మృతదేహం

### అవమాన భారంతో అలోక్‌రంజన్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు చెందిన అధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఢిల్లీలో సాహిబాబాద్‌లోని రైల్వే ట్రాక్ పక్కన ఆయన మృతదేహం లభ్యమైంది. అధికారిపేరు అలోక్‌రంజన్ అని పోలీసులు వెల్లడించారు. అలోక్‌రంజన్‌ది ఘజియాబాద్. డిప్యుటేషన్‌పై ఇడిలో పనిచేస్తున్నారు. అంతకు ముందు ఆయన ఆదాయపు పన్ను విభాగంలో విధులు నిర్వర్తించారు. ఇటీవల ఒక అవినీతి కేసులో సిబిఐ ఆయన్ను రెండుసార్లు విచారించింది. అయితే నేరం చేసినట్లు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఆయన్ను వదిలేసారు. లంచం తీసుకున్న కేసుల్లో ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్‌సింగ్‌ను సిబిఐ అరెస్టుచేసిన క్రమంలో అలోక్‌పేరు వెలుగులోకి వచ్చింది. రూ.20 లక్షలు లంచం తీసుకుంటుండగా సింగ్‌సిబిఐ చేతికి చిక్కారు. ఈ కేసులోనే అలోక్‌పేరు వినిపించింది. ఎఫ్ఐఆర్‌లోనూ ఆయన పేరుచేర్చారు. ఈక్రమంలోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది.

# బద్లాపూర్ రేపిస్టు ఇక తప్పించుకోలేడు..



## పిపిగా న్యాయవాది ఉజ్వల్ నికమ్!

**ముంబయి, ఆగస్టు 21:** మూడు, నాలుగేళ్ల ఇద్దరు బాలికలపై పాఠశాల టాయిలెట్‌లో ఒక స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన మహారాష్ట్రలో తీవ్ర ప్రజాగ్రహానికి దారితీసింది. ఆందోళనలతో బద్లాపూర్ ప్రాంతం స్తంభించింది. ఈ కేసు విచారణకు ప్రముఖ సీనియర్ న్యాయవాది, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఉజ్వల్ నికమ్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్నో కేసుల్ని వాదించిన అనుభవం ఆయన సొంతం. ఇటీవల లోక్‌సభ ఎన్నికల వేళ ఉజ్వల్ నికమ్ పేరు వినిపించింది. ముంబయి నార్త్ సెంట్రల్ స్థానంలో వరుసగా రెండుసార్లు గెలిచిన సిట్టింగ్ ఎంపి పూనమ్ మహాజన్‌ను ఈ సారి పక్కనపెట్టి ఉజ్వల్‌కు బిజెపి టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు వర్ష ఏక్‌నాథ్ గైక్వాడ్‌పై పోటీపడి, ఓటమి చవిచూశారు. ఇదిలా ఉంటే 1993 ముంబయి సీరియల్ బాంబు పేలుళ్ల, టి సిరీస్ మ్యూజిక్ సంస్థ అధినేత గుల్షన్ కుమార్ హత్య కేసు, 2008 ముంబయి దాడులకేసుల్లో నిందితులను కటకటాల్లోకి పంపడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన ఉజ్వల్ నికమ్ అలుపెరగకుండా శ్రమించారు. ఇదిలా ఉండగా ఇద్దరు బాలికలు మూత్ర విసర్జనకు వెళ్లిన సమయంలో టాయిలెట్‌ను శుభ్రంచేసే వంకతో వారి వద్దకు వెళ్లి స్వీపర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని ఒకబాలిక తన తల్లిదండ్రులతో చెప్పడంతో విషయం వెలుగులోకివచ్చింది. పాఠశాలకువెళ్లడానికి భయ పడిపోతున్న మరో బాలికను వైద్యుల వద్దకు తీసుకెళ్లినపుడు ఆ చిన్నారిపైనా ఇలాంటి దుశ్చర్య జరిగినట్లు తేలింది. ఈ కేసు నమోదు చేసే విషయంలో తొలుత పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వార్తలు రావడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. అలాగే పాఠశాల యాజమాన్యం కూడా ఈ ఘటన బయటకు రాకుండా చూడాలని ప్రయత్నించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# కత్తెర కోసం 36 విమాన సర్వీసులు రద్దు

## న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో అధికారుల తనిఖీలు



**టోక్యో, ఆగస్టు 21:** వాతావరణం అనుకూలించకపోవడం లేదా భద్రతాపరమైన అంశాలపై విమానసర్వీసులు రద్దుకావడం లేదా జాప్యం కావడంచూస్తాం. కానీ జపాన్‌లోని అత్యంత రద్దీగా ఉండే న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో ఇటీవల వందల సంఖ్యలో విమానసర్వీసులకు ఆటంకం ఏర్పడింది. ఒక కత్తెర కనిపించకపోవడమే ఈ జాప్యానికి కారణమని తెలుసుకుని ప్యాసింజర్లు అవాక్కయ్యారు. హక్కైడో ద్వీపంలోని న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో గత శనివారం రిటైల్ స్టోర్‌నుంచి ఒక కత్తెర కనిపించకుండా పోయింది. విమానాశ్రయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ముమ్మంరతనిఖీలుచేసారు. ఎయిర్‌పోర్టుకువచ్చే ప్రయాణీకుల భద్రతా తనిఖీలను ఆపి మరీ దాదాపు రెండు గంటలపాటు దానికోసం క్షుణ్ణంగా వెతికారు. దీని కారణంగా 36 విమానసర్వీసులను రద్దుచేయాల్సి వచ్చింది. మరో 201 విమానసర్వీసులు ఆలస్యమయ్యాయి. దీనిపై అధికారులు విచిత్రమైన వివరణ ఇచ్చారు. ఎవరైనా ఉగ్రవాది కత్తెరను దొంగిలించి దాన్ని ఆయుధంగాచేసుకునే ప్రమాదం ఉంది. అందుకే ఈ సోదాలుచేసామని అధికారులు చెప్పారు. మరో ట్విస్ట్ ఏంటంటే కనిపించకుండాపోయిన ఆ కత్తెర అదే దుకాణంలో దొరికింది. ఆస్టోర్‌లో మేనేజ్‌మెంట్ వ్యవస్థ సరైనదిగా లేకపోవడంతో ఈసంఘటన జరిగిందని విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. ఈఘటనపై దర్యాప్తు చేయాలని జపాన్ రవాణా మంత్రిత్వశాఖ ఎయిర్‌పోర్టు అధికారులను ఆదేశించింది.

# సెబీ ఛైర్ పర్సన్ మాధవి బుచ్ రాజీనామా చేయాలి

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా - గురుదేవ్ సింగ్ సప్పల్




విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్ పర్సన్ మాధవి పూరి బుచ్ తక్షణమే రాజీనామా చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ ఇన్చార్జ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు గురుదేవ్ సింగ్ సప్పల్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం విశాఖపట్నంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సెబీ సంస్థకు చైర్ పర్సన్గా వ్యవహరిస్తూ ఆదాని విదేశీ గ్రూప్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి కేంద్రంలో అధికార బిజెపి గ్రూప్ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చిన్నస్థాయి పెట్టుబడిదారులకునష్టం కలిగేలా తానే స్వయంగా సెబీ, సంస్థలో ... జరిపిన విచారణ పేరుతో అవన్నీ తన భర్త సంబంధించినవిగా మాధవి తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో స్టాక్ మార్కెట్లో ఉన్న చిన్న చిన్న పెట్టుబడిదారుల సైతం, సెబీ చైర్ పర్సన్ పై విశ్వసనీయత కోల్పోయారని తెలిపారు. తక్షణమే సెబీ చైర్ పర్సన్ మాధవి బుచ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అధికార పార్టీపై నమ్మకం లేనందున ఒక సంయుక్త పార్లమెంట్ కమిటీ వేసి విచారణ చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 22న గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్నామని తెలిపారు. మీడి యా సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి కృపారాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దక్షిణ నూతనేనాయుడు, ఏపీ స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు విశాఖ జిల్లా కాంగ్రెస్ నాయకులు శివకుమార్, గంగాధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జలతరంగ్ ఛాంపియన్షిప్ పోటీలు



విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఐఎన్ఎస్ కళింగలో ఇంటర్ డిపార్ట్మెంట్ జలతరంగ్ ఛాంపియన్షిప్ను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్నేహపూర్వకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో తన శక్తులు అద్భుతమైన కనబరిచారని తెలిపారు. అగ్నివీరులు కూడా ఇందులో పాల్గొన్నారని విభాగాలకు చెందిన వారి సహోద్యో గులతో కలిసి ఎంతో ఉత్సాహంతో పోటీ పడ్డారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధురవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త

మధురవాడ సబ్స్టేషన్ నందు గల 11కెవి నగరంపాలెం ఫీడర్పై మరమ్మత్తుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలుపుదల చేయబడును ఆ ప్రాంతాలు గణేష్నగర్, పోర్ట్కాలనీ, కళానగర్, బొట్టవానిపాలెం, స్వతంత్ర నగర్, డాక్యార్డ్ కాలనీ వాంబే కాలనీ, శ్రీనివాస్ నగర్, నగరపాలెం మొదలైన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు. కావున ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్ 3, పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.

# 29న జరిగే సదస్సుకు పక్కా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఈనెల 29న నోవాటెల్ ఆరిక వ్యవస్థ అమలు విధానంపై సదస్సు జరుగనుందని ఈకార్యక్రమానికి పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సదస్సుకు కేంద్ర పర్యావరణ అటవీ శాఖల కార్యదర్శి అదనపు కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పర్యావరణ అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు రాష్ట్ర ఇతర ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ప్రతినిధులు కార్యదర్శులు అధికారులు వెను సుమారు 150మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఆగస్టు 29న నోవాటెల్ లో ఉదయం 9గంటలకు రిజిస్ట్రేషన్ ఉంటుందని 10గంటల నుంచి 10.40గంటల వరకు జరుగుతాయని అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆరిక వ్యవస్థ అమలు విధానం సదస్సు పై జీవీఎంసీ కమిషనర్ పి సంపత్కుమార్ పోలీస్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 29న జరిగే కార్యక్రమానికి సంబంధించి ముందురోజు నుంచి కార్యక్రమం ముగిసిన వరకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులకు విధులను కేటాయించడం జరిగిందని సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమానికి ఇన్ ఛార్జ్గా జేసీ వ్యవహరిస్తారని చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు ప్రతినిధులు కార్యదర్శులు ఉన్నతాధికారులు ఎయిర్పోర్ట్ హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని వారికి ఎయిర్పోర్ట్ హెల్ప్ డెస్కు వద్ద పోలీస్ అధికారులు ట్రాఫిక్ తదితర ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ ప్రతినిధులు వచ్చే రహదారులు హోటల్ వద్ద పరిశుభ్రమైన పారిశుధ్యం ఏర్పాటు చేయాలని జీవిఎంసీ కమిషనర్కు కోరారు. కార్యక్రమానికి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని జనరేటర్ సిద్ధం చేయాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. వచ్చే అతిథులు, ప్రతినిధులు, అధికారులు అవసరమైన గదులు తదితర ఏర్పాట్లు డీఆర్ఓ చేస్తారన్నారు. వహనాలు డిటిసి మెట్రో లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయాలని పిఏ సిస్టమ్ ఏర్పాట్లు ప్రెస్ కవరేజ్ ఏర్పాట్లను డిడి, ఐ అండ్ పిఆర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు హోటల్ వద్ద అంబులెన్సు వైద్య శిబిరం ఇతరులు తదితర ఏర్పాట్లు డిఎంహెచ్ఓ అల్పాహారం భోజన ఏర్పాట్లు డిఎస్ఓ చేయాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏసీపీ కె ప్రభాకర్ డిఆర్ఓ కె మోహన్ కుమార్, ఆర్డిఓ పి హుస్సేన్ సాహెబ్, డిఐపిఆర్ఓ ఎస్ వి రమణ, డిఎఫ్ఓ సూర్యప్రకాశరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఉమెన్స్ త్రోబాల్ టోర్నమెంట్ -2024

విశాఖపట్నం ఆగస్టు 21, ప్రభాతవార్త

సిఎంఆర్ టెక్స్టైల్స్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తమ మహిళా ఉద్యోగులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుటకు ఉమెన్స్ త్రోబాల్ టోర్నమెంట్ను నిర్వహించారు ఇందులో తమ గ్రూపు అనుబంధ సంస్థలు అయిన సిఎంఆర్ షాపింగ్ మాల్ సిఎంఆర్ జ్యూయలర్, సిఎంఆర్ ఫ్యాషన్స్ కంచి కామాక్షి, మావూరి షాపింగ్ మాల్ మొత్తం 40స్టోర్స్ నుంచి 800మందికి పైగా ఎంప్లాయిస్ ఈ ఉమెన్స్ త్రోబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఈ పోటీలు నిర్వహించటం జరిగింది. ఫైనల్స్ను సిఎంఆర్ ఫంక్షన్ హాల్ వెంకోజీపాలెంలో బుధవారం నిర్వహించారు. సిఎంఆర్ ఫ్యాషన్స్ మద్దిలపాలెం (సిఎంఆర్ సెంట్రల్) వారు విజేతలుగా నిలిచారు. సిఎంఆర్ జ్యూయలర్స్ గోపాలపట్నం టీమ్ రన్నర్గా నిలిచింది. విజేతలకు మావూరి హరిక సిఎంఆర్ టెక్స్టైల్స్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చేతుల మీదుగా రూ.1,50,000/-(ఒక లక్షాయాభైవేల రూపాయలు) క్యాష్ ప్రైజ్ అదేవిధంగా సర్టిఫికెట్లు, షీల్డులు అందజేయటం జరిగింది.

# విశాఖలో భారత్ బంద్ పాక్షికం

విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి ఇచ్చిన పిలుపు మేరకు విశాఖలో చేపట్టిన భారత్ బంద్కు అంత స్పందన కనిపించలేదు. ర్యాలీలు, నిరసనలు తెలియజేయగలిగిన ఆ సమితి పిలుపునిచ్చినప్పటికీ నగర వ్యాప్తంగా దుకాణాలు, పాఠశాలలు కూడా నడిచాయి. ఆంధ్రయూనివర్శిటీ పరీక్షలు మాత్రం వాయిదా వేశారు. చదురుమదురు సంఘటనలు మినహా ఎక్కడా కూడా బంద్ ప్రభావం కనపడలేదు.

# మహోన్నతమైనది శ్రీవైఖానస ఆగమం

జగదాంబ, ఆగస్టు21, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర శ్రీవైఖానస మండలి, శ్రీవైఖానస యూత్ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్లో గల అంబికాబాగ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ ఇఒ పి.శ్రీనివాసులురెడ్డి సహకారంతో శ్రీవిఖనస మహాముని జయంతిని మంగళకర్తన వేదమంత్రాలతో సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో వేంచేసియున్న శ్రీవిఖనస మహాముని విగ్రహానికి అభిషేకం నిర్వహించి అనంతరం సర్వాంగసుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీవిఖనస మహాముని ఉత్సవ మూర్తిని పల్లకిపై ఉంచి ఆలయం చుట్టూ మాడవీధుల్లో తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినముఖ్యఅతిథిగా వైఖానసాగమంలో గౌరవ అధ్యక్షులు శ్రీమాన్ ఆర్ సింగరాచార్యస్వామి వారు ప్రసంగిస్తూ ఆగమాలన్నింటిలోకెల్లా శ్రీవైఖానస ఆగమం మహోన్నతమైనదన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన కార్యవర్గాన్ని అభినందించారు.అధ్యాత్మికంగా విశేష సేవలు దిసున్న ఎస్.రామకృష్ణమా చార్యులు, పి.వెంకటలక్ష్మినరసింహాచార్యులు, శాస్త్రీయ సంగీత సాధకురాలు కృష్ణవేణిశ్రీ, ఐ.వెంకటలక్ష్మిలకు విశిష్ట సేవా పురస్కారాలను అందచేశారు. సంగీత జనకుల శిష్యలు ఆలపించిన వాగ్గేయకార సంకీర్తనలు అందరిని అలరించాయి.శ్రీవైఖానసమండలి ప్రతినిధులు ఆలయ ఇఒకు కృతజ్ఞలు తెలిపారు.

# అలరించిన చంద్రమౌళి బ్రదర్స్ మధుర సినీ గీతాలు



జగదాంబ, ఆగస్టు 21, ప్రభాతవార్త

చంద్రమౌళి బ్రదర్స్ నిర్వహణలో బుధవారం సాయంత్రం పౌరగ్రంథాలయంలో నిర్వహించిన స్వరతరంగాలు సినీ సంగీత విభావరి ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని పోషక్ మీడియా స్టేట్ ఛైర్మన్ సన్మూర్తి ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాప్రగడ, రాగమాలిక సత్యనారాయణ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరానికి చెందిన ప్రముఖ గాయకులు ఫణిభూషణ్, ఉమాభూషణ్ గళాల నుంచి సంస్థ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు పాత చిత్రాల్లోని గీతాలను మధురంగా ఆలపించి ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో గాయనీమణులు జ్యోతి, యమునా,గిరిజాపాపారి తదితరులు ఆలపించిన సినీ గీతాలు ఉత్తా హంగా ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధకళారంగాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని గాయనీ, గాయకులను అభినందించారు. ఈకార్యక్రమానికి రూపావాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# నేడు శ్రీశివసాయి సంగీత సంస్థ సినీ సంగీత విభావరి

జగదాంబ, ఆగస్టు 21, ప్రభాతవార్త

అందమే...ఆనందం శీర్షిక నగరంలోని శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ 23వ సినీ సంగీత విభావరిని ఈనెల 22వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఘంటసాల, పి.సుశీల, ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన పలుచిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపిస్తారని,కార్యక్రమానికి సంగీత ప్రియులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# చింతూరు కేంద్రంగా బాల్యవివాహల నిర్మూలన కమిటీ సమావేశం



## ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ పివో

చింతూరు ఆగష్టు21 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో బుధవారం డివిజన్ స్థాయి బాల్యవివాహల నిర్మూలన కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ బాల్యవివాహల నిర్మూలనకు వివిధ ప్రభుత్వ శాఖలు తీసుకోవలసిన చర్యలను ఆయన వివరించారు. ఐసిడియస్, వెలుగు, వైద్యఆరోగ్య శాఖలు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకోని రావాలని, ఆడపిల్లకు 18సం॥మగవారికి 21సంవత్సరాలు నిండిన తరువాతె వివాహం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిడిపివో విజయగౌరి మాట్లాడుతూ తమ శాఖ ద్వారా బాల్యవివాహల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. బాల్య వివాహల వల్ల జరిగే అనర్ధాలను ఆమె వివరించారు. ఆర్ధికంగా ఇబ్బందులు పడటంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయ ని, వెలుగు ద్వారా స్వయం సహాయ సంఘాల ద్వారా అవగాహన కల్పించటానికి ముందుకు రావాలని కోరారు. గ్రామాల్లో పెండ్లి వేడుకలను నిర్వహించే పూజారులు కూడా ఇద్దరి వయసులను పరిగణలోకి తీసుకోని వివాహం జరిపించాలని, వివిధ పాఠశాలలు, కళాశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. నిరక్షరాస్యత, సోషల్మీడియా ప్రభావంతో బాల్యవివాహలు జరుగుతున్నాయని అవగాహన కల్పించటానికి అందురు కృషిచేయాలని డిప్యూడి డియంఅండ్హెచ్ఓ పుల్లయ్య అన్నారు. వివిధశాఖల అధికారులతో పాటు యన్.జి.వోలు ఈ కార్యక్రమములో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావే శంలో ఎటిడిడబ్ల్యువో కె.సుజా త, ఎయస్ఐ మల్లిఖార్జున, చింతూరు కూనవరం భాస్కర్, ఎపియం చిం తూరు నాయుడు, ఇవోపిఆర్డి చింతూరు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, ఐసిడియ స్ సైపర్వైజర్లు తదితరులు పాల్గోన్నారు.

# మహిళా డాక్టర్పై అత్యాచార ఘటనకు నిరసనగా భారీ ర్యాలీ

చింతూరు ఆగష్టు21 ప్రభాతవార్త



కలకత్తలో వైద్య విద్యార్ధినిపై అత్యాచారం చేసి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ వైద్యులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, చింతూరు యువకులు ఐటిడిఎ నుండి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. మహిళలకు రక్షణ కల్పించాలని, నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేసి వైద్యవిద్యార్ధిని ఆత్మకు శాంతాచేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమములో బిజేపి నాయకులు రమణారెడ్డి, సిపిఎం నాయ కులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యాధికారులు చింతూరు యువకులు కాశి, అయ్యప్ప, సతీష్, రియాజ్, షాబీర్, దుర్గ, ప్రవీణ్కుమార్(కప్పు), నరేంద్ర తదితరులు పాల్గోన్నారు.

# పంచాయతీ పరిధిలో దోమల మందు పిచికారీ



చింతూరు ఆగష్టు21 ప్రభాతవార్త

చింతూరు గ్రామపంచాయితీ పరిధిలోని వాడబజారు, గొల్లబజారు, తదితర కాలనీల్లో దోమల నిర్మూలనకు, ఈగల నిర్మూలనకు బైటెక్స్ మందును పిచికారి చేస్తున్నారు. చింతూరు పంచాయితీ కార్యదర్శి ప్రసాద్ దగ్గరుండి పిచికారి చేయిస్తున్నారు. వరదలు తగ్గిపోయిన తరువాత వైరల్ సంబంధిత వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉండటం, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో జ్వరాలు విజ్రుంభించటంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్యఆరోగ్యశాఖ అధికారుల సూచనల మేరకు ముందస్తు చర్యలకు శ్రీకారం చుడుతున్నట్టు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు.

# పశువుల్లో గాలి కుంటువ్యాధి నివారణకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమ ప్రారంభం

## డా.సిహెచ్.తరుణ్కుమార్



రాజవొమ్మంగి, అగష్టు 21, ప్రభాతవార్త

పశువుల్లో ఎక్కువగా వచ్చే నోటి, కాళ్ళు పుండ్లు పడే గాలికుంటు వ్యాధి నివారణకు ఫుట్ అండ్మౌత్ వ్యాక్సి న్ వేసే కార్యక్రమాన్ని బుధవారం రాజవొమ్మంగి పశువైద్య శాల వద్ద డా.చెరుకూరి తరుణ్కుమార్ ప్రారంభి ంచారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ మండ లంలో అన్ని పశువులకు సరిపడా 11 వేల డోసులు వ్యాక్సి న్ వచ్చిందన్నారు. వచ్చేనెల తొమ్మిదో తేదీ వరకూ ప్రతీ గ్రామంలోసచివాలయ పశువైద్యసహాయకులు ద్వారా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. రైతులు వ్యాక్సిన్ వేయడానికి సహకరించాలని డా.తరుణ్ కుమార్ కోరుతున్నారు. ఒక్క రోజులో 400 పశువులకు వ్యాక్సిన్ వేసినట్లు డా.తరుణ్ కుమార్ తెలిపారు, జెడ్డంగి పశువైద్యశాల వద్ద లైవ్స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు పర్యవేక్షణలో సచివాలయాల పశువైద్య సహాయకులు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఈనెల 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు



కూనవరం, ఆగష్టు 21, ప్రభాతవార్త:

ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటానికి ప్రభుత్వ నిర్ణయంగా చెప్పవచ్చు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామ పంచాయతీలు సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని చెప్పవచ్చు. గ్రామ సభల ద్వారానే ఆయా గ్రామ పంచాయతీల్లో పనులను గుర్తించడం జరుగుతుంది. ఆ రోజు జరిగే గ్రామ సభలు అన్ని ప్రభుత్వ శాఖలు పాల్గొనున్నాయి. గ్రామ సభలలో చేసిన తీర్మానపు పనులను ఆయా శాఖల అధికారులు స్వీకరిస్తారు. ప్రధానంగా వ్యవసాయం, పశు సంరక్షణ, గ్రామీణ రోడ్ల పనులకు ప్రాధాన్యత ఉంటుంది. వ్యవసాయానికి సంబంధించి భూమి అభివృద్ధి పనులు, నీటి కుంటలు తదితర పనులు, అలాగే పశు సంవర్ధకశాఖ నుండి గోకులాలను అభివృద్ధిపర్చడం, అలాగే గ్రామీణ రోడ్ల అభివృద్ధి పనులు ప్రాధాన్యత ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ మూడు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్న లక్ష్యంగా ఉంది. అలాగే ఈ పనుల విషయంలో ఉపాధిహామీ కూలీల పని దినాలు మెరుగు పర్చాలన్న లక్ష్యంతో పనులుంటాయి. ఈ పనుల వల్ల ప్రజలకు అధిక ప్రయోజనాలుండే విధంగా కొనసాగే అవకాశం ఉంది. గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంగానే ప్రభుత్వ నిర్ణయంగా చెప్పవచ్చు.

**కూనవరం మండలంలో..**

అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23న గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎంపిడిఓ లక్ష్మీరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి మండల స్థాయి అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. 23వ తేదీ ఉదయం 9గంటలకు పోచవరం, మర్రిగూడెం, పెదార్కూర్, అభిచర్ల, లింగాపురం గ్రామ పంచాయతీల నందు మద్యాహ్నం 12 గంటలకు వెంకటాయపాలెం, చూచిరేవులగూడెం, జగ్గవరం, చిన్నార్కూర్, కూటూరు గ్రామ పంచాయతీల నందు, మద్యాహ్నం 3గంటలకు కాచవరం, కొండ్రాజుపేట, కరకగూడెం, రేగులపాడు, కూనవరం గ్రామ పంచాయతీ నందు, సాయంత్రం 4గంటలకు టేకుబాక గ్రామ పంచాయతీ నందు గ్రామ సభలు జరగనున్నాయని తెలిపారు.

# గీతంలో ఎంటర్ప్రెన్యూర్ దినోత్సవం



## స్టార్టప్ ఆలోచనలకు పురస్కారం

విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (విడిసి) ఆధ్వర్యం లోప్రపంచ ఎంటర్ప్రెన్యూర్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం ఇన్చార్జి వైస్చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు మాట్లాడుతూ దేశంలో స్టార్టప్ సంస్కృతి పెరుగుతోందని, యువతను ప్రోత్సహించ డానికి ప్రభుత్వం కేంద్రబడ్జెట్లోప్రత్యేక కేటాయింపులు చేసిందన్నారు. విద్యార్థులు ప్రస్తుత స్టార్టప్ వాతావరణాన్ని ఉపయోగిం చుకుని జీవితంలో ఉన్నతస్థానంలో చేరాలని కోరారు. గీతం సిఒఒ ఎన్.క్రిష్ మాట్లాడుతూ విద్యార్థులకుప్రాంగణ నియామకాలతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికిగీతంవిశాఖ, హైదరాబాద్, బెంగుళూరు ప్రాంగణాలలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటుచేసామన్నారు. దాదాపు 100 కోట్లరూపాయలతో గీతం విడిసి విభాగాలు పనిచేస్తున్నాయని వాటిని విద్యార్థులు ఉపయోగిం చుకోవాలని సూచించారు.

**నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకుడికిసన్మానం:**

ప్రపంచ ఎంటర్ప్రెన్యూర్దినోత్సవం సందర్భంగా విశాఖ కేంద్రంగా నేటివ్ అరకు కాఫీ సంస్థను స్థాపించికాఫీ ఉత్పత్తులతో ఆకర్షిస్తున్న వ్యవస్థాపకుడు రామ్కుమార్ వర్మను గీతం ఇన్చార్జి వైస్చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు, సిఒఒ ఎన్.క్రిష్ సన్మానించారు. ఈ సందర్భంగా రామ్కుమార్ వర్మ మాల్లడుతూ 17 సంవత్సరాల క్రిందటసేల్స్మేన్గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించానని తదనంతరం పలు కార్పొరేట్సంస్థల్లో వివిధ స్థాయిల్లో పనిచేసానన్నారు. ఐబిఎం వంటికంపెనీలో డిజిఎంగా పనిచేస్తున్న కాలంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా మారాలన్న ఆలోచనతో నేటివ్ అరకు కాఫీ పేరిట సంస్థనుప్రారంభించి అందించడం, పలు గిరిజనగ్రామాలను దత్తత తీసుకుని సహాయం చేస్తున్నాననివివరించారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ వీభూతి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా, పి.పప్పు, గీతం ఎంటర్ప్రెన్యూర్ క్లబ్ అధ్యక్షుడు, సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా నూతన స్టార్టప్ ఆలోచనలతో ముందుకు వచ్చిన గీతం విద్యార్థులను సన్మానించి జ్ఞాపికను అందించారు.

# బెస్ట్ హెల్త్కేర్ బ్రాండ్గా అమృతాంజన్ హెల్త్ కేర్

విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

భారత హెల్త్కేర్ పరిశ్రమలో 131ఏళ్ల చరిత్ర గల లక్ష్య ఆధారిత వినూత్న సంస్థ అమృతాంజన్ హెల్త్కేర్కి ఈటీ నౌ బెస్ట్ హెల్త్కేర్బ్రాండ్స్ 7వ విడత కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ఉత్తమ హెల్త్కేర్ బ్రాండ్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా వేయి పైచిలుకు ఇతర హెల్త్కేర్ బ్రాండ్లను కఠినతరమైన ప్రమాణాలతో మదింపు చేసి ఎంపిక చేసిన ప్రక్రియలో సంస్థకు ఈ పురస్కారం దక్కింది. కేవలం పరిమితి సంఖ్యలో బ్రాండ్స మాత్రమే ప్రమాణాలను అందుకున్న నేపథ్యంలో ఈ పురస్కారానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. వివిధ హెల్త్కేర్ కేటగిరీలవ్యాప్తంగా అమృతాంజన్ హెల్త్కేర్కి విస్తృత ఉత్పత్తులు పోర్టు ఫోలియో ఉంది. సైన్స్ ఆయుర్వేదం విశిష్ట మేళవింపుతో పాటు క్లినికల్ ట్రయిల్స్ దన్నుతో సంస్థ ఉత్పత్తులు మెరుగ్గా ఉపశమనం కలిగిస్తాయి బ్రాండ్ క్లినికల్ ట్రయిల్స్ ద్వారా సమర్ధవంతమైన ఉపశమనాన్ని అందిస్తుంది. నొప్పుల ఉపశమన సొల్యూషన్స్ను వినియోగదారులందరికీ అందుబాటులో ఉంచే దిశగా రోల్ ఆన్పెయిన్ రిలీఫ్, తొలసారి హైడ్రోజెల్ పెయిన్ ప్యాచ్ వంటి సౌకర్యవంతమైన ఫార్మాట్లలో కంపెనీ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది.

# నేడు లబ్బర్తిలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

రాజవొమ్మంగి, అగష్టు 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమం గురువారం ఉదయం 8.33ని.లకు జరుగుతుందని ఆలయ కమిటీ, గ్రామస్థులు తెలిపారు. విగ్రహప్రతిష్ట అనంతరం అన్నదానం జరుగుతుందన్నారు. భక్తులు అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందాలని కమిటీవారు కోరుచున్నారు.

# ఐదు సంక్షేమ వసతి గృహాలను అధికారులు తనిఖీలు



రాజవొమ్మంగి, అగష్టు 21, ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్ దినేష్కుమార్, పిఒ కె.సింహాచలం ఆదేశాలతో మండలంలో గల ఐదు సంక్షేమ వసతిగృహాలను బుధవారం అధికారుల బృందం రెండో రోజు తనిఖీలను కొనసాగించారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో టాయిలెట్లు, డైనింగ్ హాలు, స్టోర్రూమ్తో బాటుఅన్నింటిని యంఇఓలు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, సిడిపిఓ ఎల్.దేవమణిలు తనిఖీలను చేసారు. పాఠశాల మధ్య శిధిలభవనాలువలన ప్రమాదం ఉన్నట్లు గుర్తించారు. ఏడు మరుగుదొడ్లుకు రిపేర్లు చేయాల్సిఉందన్నారు. అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నతపాఠశాలను తనిఖీ చేసారు, అన్ని విభాగాలను చూసారు. ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని అధికారులు బృందం పరిశీలనలో గుర్తించారు. జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలను తనిఖీలు చేసారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలను తనిఖీలు చేసి పాఠశాల ఆవరణలో మూడు ఎకరాలు విస్తీర్ణంలో దట్టంగా ఉన్న చెట్లు, పిచ్చిమొక్కలను చూసారు. రాజవొమ్మంగి బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. మరుగుదొడ్లు రిపేరు చేయాల్సి ఉందని యంఇఓ కె.సత్యనారాయణ దొర అన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓలు సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, సిడిపిఓ లండా దేవమణి, సిఆర్పీలు సతీష్, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, ప్రధానోపాద్యాయులు రమేష్బాబు, కొప్పు విక్టోరియా రాణి, వారాత్రి శైలజ, సుబ్రమణ్యేశ్వరి, వార్డెన్లు విశ్వారెడ్డి, జర్తా వెంకటలక్ష్మి, కారం సత్యనారా యణమ్మ, కొడెం భవాని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# పదోతరగతి ఫలితాల్లో జిల్లాస్థాయి ప్రగతిని సాధించాలి

## యంఇఓ కె.వి.వి.సత్యనారాయణదొర



రాజవొమ్మంగి, అగష్టు 21, ప్రభాతవార్త

పదోతరగతి ఫలితాల్లో జిల్లాస్థాయి ప్రగతిని సాదించడానికి ఉపాద్యాయులు అందరూ సంయుక్తంగా కృషి చేయాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణదొర అన్నారు. బుధవారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలను అధికారుల బృందంతో తనిఖీలు చేసారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి అద్యక్షతన ఉపాద్యాయులుతో సమావేశాన్ని నిర్వహించారు. సిలబస్ అప్డేట్గా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మూడు ఎకరాల విస్తీర్ణంలో దట్టంగా పెరిగిన చెట్లు, పిచ్చిమొక్కలను అధికారులు చూసారు. విద్యార్ధినుల పఠనాశక్తిని యంఇఓ సత్యనారాయణదొర పరిశీలించారు. విద్యార్ధినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దోమలు వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈనెల 24, 27 తేదీల్లో జరిగే పరీక్షలపై దృష్టి సారించి అత్యున్నత మార్కులను పొందాలని అన్నారు. ఉపాద్యాయులు కూడా విద్యాభోదనతో బాటు విద్యార్ధినుల ఆరోగ్య పరిస్ధితులను ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో యంఇఓలు కె.వి.వి.సత్యనారాయణదొర, తూము సూరయ్యరెడ్డి, సిడిపిఒ ఎల్.దేవమణి, ప్రధానోపాద్యాయులు సుబ్రమణ్యేశ్వరి, సిఆర్పీలు చవల సతీష్, కొప్పిలి సత్యనారాయణరెడ్డి, ఉపాద్యాయులు లక్ష్మీబాయి, ఆర్.శాంతిపాప, స్రవంతి, సత్యవతి, గౌతమి, ఫ్లారెన్స్మణి, వరలక్ష్మి, బాస్కరరావు, వార్డెన్ కె.భవాని, ఎఎన్ఎమ్ నాగదేవి, అటెండర్ లక్ష్మి, ఉపాద్యాయులు అందరూ పాల్గొన్నారు.

# స్కోడా నూతన ఎస్యువి లాంచ్

ఆరిలోవ, ఆగష్టు 21, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా తన సరికొత్త కాంపాక్ట్ ఎస్ యు వి పరిచయం చేయబోతోందని దాని పేరుని అధికారికంగా ప్రకటి ంచపడుతున్నదని ఈ కొత్త కారు గురించి ఫిబ్రవరిలో అధికారి కంగా ప్రకటన చేశారని అలాగే ఈ కొత్త కారుకి పేరు పెట్టె బాధ్యతను కూడా వినియోగదారులకే ఇచ్చారని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్ కూడా నిర్వహించారని వేలాది మంది వ్యక్తుల ఎంపికను ప్రతిబిం బిస్తూ, స్కోడా ఆటో ఇండియా యొక్క కొత్త కాంపాక్ట్ ఎస్ యు వి ని కైలాక్ అని పిలుస్తారన్నారు. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేటా మాట్లాడుతూ కొత్త ఎస్ యు వి కైలాక్ భారతదేశ ప్రజల కోసం రూపొందిం చబడిందని దేశంలో అతిపెద్ద ఈవెంట్గా చెప్పుకునే ఈ కార్యక్రమంలో అలాగే మా ప్రతీ విజయంలో ప్రతీ మైలురాయిలో అందరూ భాగం కావాలని మేమందరం కోరుకుంటున్నా మని, నేమ్ యువర్ స్కోడా క్యాంపెయిన్లో పాల్గొన్న వారిలో ప్రధానంగా వినియోగ దారుల్లో ఇది మా సంస్థ ఇది మా కారు అనే భావాన్ని పెంపొందించడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని 200,000 కంటే ఎక్కువ ఎంట్రీలతో ఫలితాలు అద్భుతంగా వచ్చాయన్నారు.


**PUBLIC NOTICE**

The public in general are hereby informed that my clients 1) Madem Madhavi , 2) Smt. Bagavathi Narasamma rep. by her GPA Holders i) Sri. Kamal Dudheria ii) Sri. Sanapala Vinod Kumar & 3) Sunkari Ravanamma are the absolute joint owners and possessors of total land admeasuring 480 Sq.yards., in Sy. no. 9/5A, dry land, situated at Kapparada Village, Within Municipal Corporation of Visakhapatnam. and St.PAUL'S LUTHERAN CHURCH, rep.by : 1) Mr.Nethal Sumion and 2) Mr. Villuri Edmomd Allestein have entered into an agreement of Sale, Dt. 03.01.2024 with my clients to purchase the said land as they failed to pay remaining sale consideration amount within the time prescribed, the agreement, of Sale, Dt. 03.01.2024 automatically stand cancelled as per the recitals.

Further it came to the notice of my clients that, despite cancellation of Agreement of Sale, Dt. 03.01.2024, the St.PAUL'S LUTHERAN CHURCH rep.by its Pastor Mr.Nethal Sumion and 2) Mr. Villuri Edmomd Allestein are trying to projecting themselves as agreement holders of the above said land and negotiating with third parties. Hence my clients are cautioning to the public in general as not to deal/enter with them in respect of any piece of above said land as my clients are not responsible for such deed/s and are liable for legal action would be taken by my clients.

Syed. S. Khadri & MD. Asif
Advocates
Mob : 8522012019, 8919465352
Office : 38-39-86 3/7, 7 Sk
Residency Bapuji Nagar 104 area
Visakhapatnam-530007



వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, KAVITHA THYADI W/O HARIKRISHNA PANDA POOJARI R/O 7-4-96, PENTAVEEDI, KASIBUGGA, PALASA, SRIKAKULAM, changing my name from KAVITHA THYADI to KAVITHA PANDA POOJARI W/O HARIKRISHNA PANDA POOJARI henceforth being called as **KAVITHA PANDA POOJARI** for all purposes. (Ro.No.20592)

★ I, BUDHA LAKSHMAN KUMAR S/o BUDDA CHANDRA R/O 63-1-35, BURMA COLONY, MALKAPURAM, VIZAG changing my name from BUDHA LAKSHMAN KUMAR to BUDDA LAKSHMAN KUMAR S/o BUDDA CHANDRA henceforth being called as **BUDDA LAKSHMAN KUMAR** for all purposes. (Ro.No.20611)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 01-01-2024

ఋణగ్రహీత చిరునామా: కుమారి నిధి సింగ్, తండ్రి: జైబీర్ సింగ్, డి.నెం.21-34/20, విమాన్ నగర్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం జిల్లా-530009. మరియు వేరొక చిరునామా: కుమారి నిధి సింగ్, తండ్రి: జైబీర్ సింగ్, ఎఫ్ నెం.సి-107, కళ్యాణ్స్ పాత్ర టెక్నోపోలీస్, ఆనందపురం, ఎన్హెచ్-5, ఆనందపురం, విశాఖపట్నం జిల్లా-530052.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 02-01-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.02-01-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.36,32,849/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.03.01.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.21.03.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.25-03-2023న (ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.02-01-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

కుమారి నిధి సింగ్ గారిచే తనఖాపెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం & యస్ఆర్ఓ, వేములవలస గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.127/1లోని మొత్తం 4-145 సెంట్లులో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల ఖాళీ స్థలం అందు "కళ్యాణ్స్ పాత్ర టెక్నో పోలిస్", బ్లాక్-సి, క్రింద అంతస్తులోని 1375 చ॥అ॥లు (కామన్ ఏరియా, బాల్కనీలతో సహా) పరిధిలో గల ఫ్లాట్ నెం.107 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో సహా గల ఆస్తి కుమారి నిధి సింగ్ పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5074/18, తేది:18-09-2018 ప్రకారం) స్థలంకు హద్దులు: తూర్పు: ఎన్హెచ్-5, దక్షిణం: రోడ్డు, పడమర: ప్రభుత్వ భూమి, ఉత్తరం: భీమరశెట్టి అనసూయ మరియు ఇతరులకు చెందిన డ్రై భూమి. బ్లాక్-సి, క్రింద అంతస్తులోని ఫ్లాట్ నెం.107కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది: 21-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ఎమ్మెల్సీగా బొత్స ప్రమాణం
# అభినందనలు తెలిపిన జగన్

విశాఖపట్నం, ఆగస్టు 21 , ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ సీనియర్‌నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తన చాంబర్‌లో బొత్సతో ప్రమాణం చేయించారు. అంతకు ముందు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బొత్స మర్యాద పూర్వకంగా కలిశారు. బొత్సను వైసీపీ అధినేత జగన్ అభినందించారు. ఈ గెలుపుకు కారణం అయిన ఉత్తరాంధ్ర నాయకులను ఆయన అభినందనలు తెలిపారు. విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి కన్నబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పలువురు మాజీ మంత్రులు ,ఎమ్మెల్సీలు జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. కాగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే మూడేళ్లపాటు బొత్స ఆ పదవిలో ఉంటారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 22 ఆగస్టు, 2024


# ఘోర అగ్నిప్రమాదం




- అచ్చుతాపురంలోని ఓ ఫార్మా కంపెనీలో పేలిన రియాక్టర్
- 14 మంది కార్మికులు మృతి.. 50 మందికి గాయాలు
- ఆసుపత్రులకు క్షతగాత్రుల తరలింపు... పలువురి పరిస్థితి విషమం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- ఘటనపై హోంమంత్రి ఆరా











9లో







అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ... పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా సిఎం ఇప్పటికే యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఎవరూ అధైర్యపడొద్దు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం

## విశాఖ
# అవినీతి ఖాకీ

రూ. 10వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై దేవుడమ్మ



9లో



## స్పీకర్ అయ్యన్న చేతులమీదుగా
# టెట్, డిఎస్సి స్టడీమెటీరియల్ పంపిణీ

- గొలుగొండ మండలం ఏఎల్‌పురం అల్లూరి పార్కులో అందుబాటులో పుస్తకాలు
- అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచన


8లో

## బాబా హోమ్లీ క్యాన్సర్ ఆసుపత్రిలో..
# క్యాన్సర్ చికిత్సలు అందిస్తాం

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక సమావేశం



9లో



# నేడు అచ్చుతాపురానికి చంద్రబాబు రాక

విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ఎస్ఈజెడ్‌లో రియాక్టర్ పేలిన ఘటనలో దాదాపు 14 మంది వరకు మృత్యువాత పడటంతోపాటు పాటు కొంతమంది గాయపడ్డారు. వీరిని పరామర్శించేందుకు సిఎం చంద్రబాబు గురువారం నగరానికి రానున్నారు. రియాక్టర్ పేలిన స్థలంతోపాటు మృతుల కుటుంబాలను పరామర్శిస్తారు. అనంతరం తిరిగి విజయవాడకు బయలుదేరి వెళతారు. ఈ సమాచారం సిఎంవో నుంచి వచ్చింది. దీంతో అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- విన్నర్‌గా నిలిచిన సిఎంఆర్ సెంట్రల్ (మద్దిలపాలెం) జట్టు
- రన్నర్‌గా సిఎంఆర్ జ్యూయలర్స్ (గోపాలపట్నం) జట్టు
- విజేతలకు డైరెక్టర్ మావూరి హారిక చేతులమీదుగా షీల్డులు అందజేత

# సిఎంఆర్ ఉమెన్స్ త్రోబాల్ టోర్నీ-24





6లో

## జివిఎంసి ఉన్నతాధికారులతో కమిషనర్ సంపత్‌కుమార్
# సమీక్ష సమావేశం



9లో

# అరకులోయలో బంద్ ప్రశాంతం

- స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు
- పట్టణంలో భారీ ర్యాలీ

8లో

## ప్రభుత్వానికి, పాఠశాలలకు వారధులు యాజమాన్య కమిటీలు

**అందరి సహకారంతో సమస్యల పరిష్కారం అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని గంటా పిలుపు**

ఆనందపురం, ఆగస్టు, 21, ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల అనంతరం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 98 శాతం ఘన విజయం నమోదు చేయడం అభినందనీయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి కూటమిని 94 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారని, పాఠశాల కమిటీ ఎన్నికల్లో అంతకు మించిన ఫలితాలను ఇచ్చారని చెప్పారు. కొత్తగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులతో ఆనందపురం మండలం పెద్దిపాలెంలోని చెన్నా ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుఎవఎఅ. నియోజకవర్గంలోని ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి వాటికి ప్రోత్సాహకాలు ప్రకటించడానికి విధివిధానాలు తయారు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రంపాలెం, ఎల్లపువానిపాలెం, బోని, పద్మనాభం, అడివివరం తదితర పాఠశాలల కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, డి.వి.ఎన్.రాజు, కె.రామానాయుడు, చిక్కాల విజయ్ బాబు, పి.వి.నరసింహం, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జలగెడ్డ శ్మశానవాటికపై గంటాను కలసిన భీమిలి మత్స్యకారులు

భీమునిపట్నం ఆగస్టు,21, ప్రభాతవార్త



మత్స్యకారుల స్మశానవాటికపై మాకు న్యాయం జరిగేవిధంగా చేయాలని భీమిలి జోన్ 3 వ వార్డులో ఉన్న ఎగువపేట మత్స్యకారులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని కలసి వినతిపత్రం అందించారు. ఐదు శతాబ్దాల క్రితం నుండి జలగెడ్డ స్మశానవాటికను మా ఎగువపేట గ్రామం ఉపయోగిస్తుందని అన్నారు. స్మశానవాటికను మేము దైవ మందిరలుగా కొలుస్తామని చెప్పారు. మా పూర్వికులు స్వర్గస్తులైన తరువాత వారిని మా ఇంటి దైవలుగా బావించి స్మశాన వాటిక నుండి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపుగా తోడుతీసుకొస్తామని అన్నారు. ఇది ఎన్నో ఏళ్లుగా వస్తున్న మా మత్స్యకారుల ఆచారం అని చెప్పారు. అలాంటి దేవాలయం లాంటి స్మశానవాటికను కొంతమంది కబ్జా చేసి అసాంఘిక కార్యకలాపాలకు నాంది పలికారని చెప్పారు. మా పెద్దల మనోభావాలు దెబ్బతినేవిధంగా వారు చేస్తున్నారని చెప్పారు.మాకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తప్పకుండా మీకు న్యాయం జరిగేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, సభ్యులు పిసి అప్పారావు, మైలపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు, కారి చిన్న ఉమ్మిడి మసే ను బ్రి కొండ దూడ రాజు గంటా ఎల్లజీరావు వాసపిల్లి భార్గవ్ పుక్కళ్ళ నల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కశింకోట సీఐగా బాధ్యతలు స్వీకరించిన స్వామినాయుడు.



కసింకోట ఆగస్టు, 21, ప్రభాతవార్త

కసింకోట సీఐగా అల్లు స్వామినాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సోమనాయుడు గతంలో ఇదే పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి కొన్ని నెలల పాటు కసింకోట స్టేషన్ ఎస్ఐగా పనిచేశారు. తర్వాత ఏ. కోడూరు, ముంచింగి పుట్టు, మునపాక పోలీస్ స్టేషన్లో స్టేషన ఎస్ఐగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారు. తర్వాత అనకాపల్లి ట్రాఫిక్ ఎస్ఐగా పని చేశారు. అక్కడనుండి సీఐగా పదోన్నతి పొంది కొయ్యూరు బదిలీపై వెళ్లారు. అక్కడినుండి మరల రాజవొమ్మంగి సిఐ గా పనిచేశారు. సౌమ్యుడుగా అటు సిబ్బంది, ఇటు ప్రజల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మునగపాక అంటేనే ఉద్యమాలకు పుట్టినిల్లు. నిత్యం ఉద్యమాలతో దద్దరిల్లిన మునపాకలో కూడా స్వామినాయుడు మార్కు వేసుకున్నారు. స్వామి నాయుడు కోసం మునగపాక లో కమ్యూనిస్టు నాయకులు ఉద్యమాలు కూడా మానుకున్నారు. ఇప్పుడు కసింకోట సీఐగా బాధ్యతలు స్వీకరించారు. పోలీసు సిబ్బంది, పలువురు మండల ప్రజలు సిఐ స్వామి నాయుడును కలసి అభినందనలు తెలిపారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎం వినోద్ బాబు బదిలీపై వెళ్లారు.

## అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా హిమగిరి



అరకులోయ, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎల్ హిమగిరి బుధవారం పదివే బాధ్యతలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ హిమగిరి బదిలీ పై అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు చేపట్టారు. కాగా ఇది వరకు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సి హెచ్ రుద్రశేఖర్ విశాఖపట్నం హెడ్ కార్యాలయంకు బదిలీ పై వెళ్ళారు.

## ప్రసూతి మరణాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త

జిల్లాలో ప్రసూతి మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రసవ సమయంలో మాతృ మరణాలుపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆమె సమీక్షించారు. నవంబర్ 2023-24 వరకు జరిగిన 13 ప్రసూతి మరణలపై సమీక్షించారు. రక్తపోటు, రక్తహీనత వంటి సాధారణ పరీక్షలతో పాటు డెలివరీకు వచ్చిన ప్రతి గర్భిణులకూ జ్వర పరీక్షలు నిర్వహించాలి అని అన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ బాలాజీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, డిఐఓ డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డిపిఎంఓ డాక్టర్ లూసి కార్డిల్య, డిపిహెచ్ఎన్ఓ నాగమణి, జిల్లాలోని సిహెచ్ సి, పీహెచ్ సి ల డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హయగ్రీవ మంత్రోపదేశం

అనకాపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ అష్టలక్ష్మీ పీఠ వ్యవస్థాపక చార్యులు, గోదా వరణ మండలి శ్రీ వేణుగోపాల రఘునాథాచార్య స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆలయ మండపంలో విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్య మంచి భవిష్యత్తు కొరకు హయగ్రీవ మంత్రోపదేశం ని విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బద్రీనాథ్, కో చైర్మన్ డాక్టర్ గంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ ప్రధాన ఉప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవ వేడుకలు



మాధవధార, ఆగస్టు, 21, ప్రభాతవార్త

స్థానిక గాజువలేరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తమాన పారిశ్రామికవేత్తలు, అధ్యాపకులు, వ్యాపార మరియు ఆవిష్కరణ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా , ఎమ్.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం , ప్రొఫెసర్ కె.ఎస్.ఎస్. రామరాజు విచ్చేశారు. "ఆవిష్కరణ, ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడం" అనే ఈ ఏడాది ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవ థీమ్ పై ప్రొఫెసర్ రామరాజు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు ఈ కార్యక్రమంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, భవిష్యత్ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్రను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. నరేంద్ర, డీన్ (ఆర్‌ఈడీ), సి.హెచ్. వేణు లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్స్), డాక్టర్ జి. రవి కిషోర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి, డాక్టర్ పి. రవి కుమార్, మేనేజ్మెంట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్, సీతం విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. టువంటి అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ సత్య విద్యాసంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ మరియు సత్య విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ శ్రీమతి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి తమ సందేశాలు తెలియజేశారు.

## శాసన మండలిలో బొత్సకు ప్రతిపక్ష హోదాపై వైకాపా వర్గాల్లో ఆనందం...

నక్కపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త



ఏపీ శాసనమండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇటీవల శాసన మండలి కి ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేయడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఆనందం నింపింది. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి ఆలోచనతో అనుభవజ్ఞులైన బొత్స సత్యనారాయణ కు శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎంపిక చేయడం ఉత్తరాంధ్రా కే గర్వకారణం అని అన్నారు. ఆయనతో పాటు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## మరిడిమాంబ ఆలయ నిర్వహణ ధర్మకర్తల మండలికి అప్పగింత



నర్సీపట్నం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

నర్సీపట్నం మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్వహణ బాధ్యతలను బుధవారం దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవోల సమక్షంలో ఆలయ నిర్వహణ బాధ్యతలను వ్యవస్థాపక ధర్మకర్తల మండలికి బుధవారం అప్పగించారు. వ్యవస్థాపక ధర్మకర్త అయిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దేవాదాయశాఖ నుంచి ఈ బాధ్యతలను స్వీకరించారు. రెండేళ్ల క్రితం ఈ ఆలయాన్ని దేవదాయ, ధర్మాదాయశాఖ ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆలయానికి సంబంధించిన పత్రాలు వారసత్వ హక్కు ఉండటంతో తిరిగి నిర్వహణ భారాన్ని మారడంతో ఈ బాధ్యతను ధర్మకర్తల మండలికి అప్పగించడం జరిగింది.

## ట్రాఫిక్ సీఐగా వెంకట నారాయణ

అనకాపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణ ట్రాఫిక్ సీఐగా ఎం. వెంకట నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ట్రాన్స్కో విజిలెన్స్ విభాగంలో పనిచేస్తూ అనకాపల్లికి ట్రాఫిక్ సీఐగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన ట్రాఫిక్ సీఐ పి. పైడపునాయుడు వీఆర్ కు బదిలీ అయ్యారు.

## ఆదివాసీ చిన్నారుల మృతిపై జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌తో విచారణ చేపట్టాలి

**ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం:**

పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త



కోటవురట్ల ఆశ్రమాల్లో ఆదివాసీ చిన్నారుల మృతిపై జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తో విచారణ చెప్పాటలని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కోటవురట్ల ఆశ్రమాల్లో ఆదివాసీ చిన్నారులు మృతి చెందారని, విద్యార్థులను దతత్తు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కల్పించి నాణ్యమైన విద్య అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసింది. అనకాపల్లి జిల్లా కోటవురట్ల ఆశ్రమాల్లో విషాహారం స్వీకరించి అస్వస్థతతో బాధపడుతున్న ఆదివాసీ విద్యార్థులను ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చిన్నం నాయుడు, మరియు ఆంధ్ర యునియర్సిటీ గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు సింహాద్రి, సత్యనారయణ పాటు విశాఖ జిల్లా నాయకులు కోటి బాబు తో కూడిన రాష్ట్ర ప్రతినిధి బృందం విశాఖ పట్నం కె జి హెచ్ లో వైద్యం పొందుతున్న ఆదివాసీ విద్యార్థులను పిల్లల వార్డు లో పరామర్శించారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ 25 లక్షలు నష్టపరిహారం చెల్లించి ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

**గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్:**



పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, కోటవురాట్ల మండలం కైలాసపట్నం లో క్రిస్టియనిటీ ట్రస్ట్ అనాధశ్రమం లో విషహారం తిని 100ల మంది ఆసుపత్రి పాలైన ఘటన తెలుసుకుని బుధవారం పాడేరు జిల్లా ఆసుపత్రి లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) నాయకులు వెళ్లి విద్యార్థులకు పరామర్శించి ఎలా జరిగిందన్నా విషయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల కుటుంబ సభ్యులకు 25లక్షల ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే పాడేరు జిల్లా ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్నా 8 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని మెడికల్ స్టాఫ్ తో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు వి. కృష్ణరావు, పి. చిన్నాబాబు, పి. రాజు, దానియెల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశం

పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త



పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సర్పంచ్ లకే పార్వతమ్మ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద అమృత వెల్ఫేర్ సొసైటీ వారు ప్రభుత్వ పథకాలపై సచివాలయ సిబ్బందితో సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి లగిసపల్లి, వంజంగి పంచాయితీలు నుండి మొత్తం 17 గ్రామాల నుండి 92 మంది ప్రజలు వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలకి అర్హులు అయి ఉండి వాటిని పొందలేని వారు హాజరయ్యారు.దీనిలో భాగంగా ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా, ఉపాధిహామీ జాబు కార్డ్, రేషన్ కార్డ్, పెన్షన్స్, ఆధార్ కార్డు, రోడ్డు సమస్యల మీద సచివాలయం సిబ్బందికి దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో లగిసిపల్లి సర్పంచి పార్వతమ్మ మాట్లాడుతూ ఇక మీదట ఎటువంటి పనులు అయినా గ్రామసభ ద్వారా తీర్మానం చేయబడుతుందని కావున ప్రతి గ్రామ సభలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మురళి మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించారు.సర్పంచ్ పార్వతమ్మ , అమృత సంస్థ సిబ్బంది డైరెక్టర్ మురళి,లగిసపల్లి సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అరకులోయలో భారత్ బంద్ ప్రశాంతం



### మూత బడిన దుకాణాలు

అరకులోయ, ఆగస్టు, 21, ప్రభాతవార్త

ఏ బి సి డి లుగా వర్గీకరించిన ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని కోరుతూ భారత దేశ మాల మహానాడు కమిటీ పిలుపునిచ్చిన భారత్ బంద్ బుధవారం అరకులోయ లో ప్రశాంతంగా జరిగింది. భారత్ బంద్‌లో భాగంగా అరకులోయ మాల మహానాడు కమిటీ నాయకుడు జె కె రత్నరాజు ఆధ్వర్యంలో నాయకులు ర్యాలీ నిర్వహించారు. అలాగే భారత్ బంద్ కారణంగా అరకులోయ లో దుకాణాలు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అరకులోయ కమిటీ నాయకులు లెనిన్ రాజు, పైడి రాజు , మద్దిరాల కిరణ్ కుమార్, చంద్రశేఖర్ ప్రసాద్ , తిరుగుళ్ల చంద్ర రావు, దిడ్ల రాజేంద్రప్రసాద్, కొల్లా బత్తుల రవికుమార్, ఏలూరి నవీన్ కిరణ్, దాసరి లక్ష్మణ్, కోరాడ రమేష్, చేరికూరి మోజెస్, మంద శ్రీను, ఎం కిరణ్ కుమార్ , బాబి తదితరులు పాల్గొన్నారు .

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 21, ప్రభాతవార్త



మండలంలోని సొవ్వ, పోతంగి పంచాయతీల్లో బుధవారం జాతీయ పశువ్యాధినియ నియంత్రణ పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. పశుసంవరక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో పశువులకు వ్యాక్సినేషన్ చేశారు. సుమారు 430 పశువులకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సుబ్బారావు, త్రినాధరావు, సంజీవ్, అప్పారావు, మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ..



నక్కపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు ఉన్నారు.

## అల్లూరి పార్కులో డీఎస్సీ, టెట్ స్టడీ మెటీరీయల్... అందజేసిన స్పీకర్ అయ్యన్న

గొలుగొండ ఆగస్టు, 21, ప్రభాతవార్త



డీఎస్సీ టెట్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్‌ను అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్‌కు అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ద్వారా సరఫరా జరిగిన స్టడీ మెటీరియల్‌ను అయ్యన్నపాత్రుడు ఏ ఎల్ పురం టిడిపి నాయకులు ద్వారా అల్లూరు పార్క్‌లో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. అల్లూరి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ చిరంజీవి రావు నో స్థానిక నిరుద్యోగ యువత కోరిక మేరకు స్టడీ మెటీరియల్ అందించాలని కోరారు. ఎమ్మెల్సీ ద్వారా స్టడీ మెటీరియల్ అయ్యన్న ఇంటికి చేర్చగా అక్కడనుండి మాజీ జెడ్పిటిసి ఎల్ పురం తీసుకొచ్చారు. త్వరలో ప్రకటించబోయే డీఎస్సీ టెట్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులకు అల్లూరు పార్కులో ఈ స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరలో ప్రకటించబోయే డీఎస్సీ టెట్ పరీక్షలకు సిద్ధం కావాలని జడ్పిటిసి తారక వేణుగోపాల్ అన్నారు.

## కోటీ 80 లక్షల ఎన్ఆర్ఇజీ.ఎస్ నిధులతో పెదగూడ జంక్షన్ - డీంబుగూడ వరకు తారు రోడ్డు పనులు

ముంచంగిపుట్టు, ఆగస్టు, 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పెద్ద గూడ పంచాయతీలోని పెదగూడ జంక్షన్ నుండి డీంబుగూడ జంక్షన్ వరకు 1కోటీ 80 లక్షల ఎన్.ఆర్.ఇజీ.ఎస్ నిధులతో సుమారు ఐదు కిలోమీటర్ల తారు రోడ్డు పనులు పెద్ద గూడ పంచాయతీ సర్పంచ్ మండి.బాబూరావు ఆధ్వర్యంలో రోడ్డు పనులు సరవేగంగా సాగుతున్నాయి. బుధవారం రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బాబురావు పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పక్కాగా పాటించాలని సంబంధిత రోడ్డు నిర్మాణ దారులకు సూచించారు.గడిచిన కొన్నేళు ్లగా డింబుగూడ గ్రామ ప్రజలు సరైన రహదారి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్య నిధులు మంజూరై రోడ్డు పనులు సరవేగంగా సాగుతూ ఉండడంతో పాటు తమ గ్రామానికి పక్కా తారు రోడ్డు సదుపాయం కలగడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులు వేగవంతం అవ్వడానికి కృషిచేసిన సర్పంచ్ బాబురావుకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫుడ్ పాయిజన్ బాధిత విద్యార్థులను పరామర్శించిన సీపీఎం నాయకులు

నర్సీపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త





కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలోని ఓ ఆశ్రమంలో ఫుడ్ పాయిజన్ జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఏకలవ్య లేదా ఏపీ రెసిడెన్షియల్ సీట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాదం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవటమే ఈ సంఘటనకు కారణమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు బాధితులను పరామర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆశ్రమలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవటమే ఈ సంఘటనకు కారణమని, భవిష్యత్తులో పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమాచారం అడిగితే సమాచార హక్కు చట్టం ద్వారా పక్కాగా ఇవ్వండి..

**తప్పుడు సమాచారం ఇస్తే ఊరుకునేది లేదు... మండల పరిషత్ సమావేశంలో సభ్యులు మండిపాటు..**

నక్కపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త



మండల పరిషత్ ఆధ్వర్యంలో మండలంలో జరిగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజా ప్రతినిధులుగా ఎటువంటి సమాచారం అడిగిన పక్కా సమాచారం అందజేయాలని తప్పుడు సమాచారం ఇవ్వాలని చూస్తే ఊరుకునేది లేదని న్యాయం పూడి ఎంపిటిసి ఆకేటి గోవిందరావు మండిపడ్డారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వలన పూర్తి స్థాయిలో చర్చ జరిగినప్పటికీ విద్య వైద్యం త్రాగునీటి విషయాలపై చర్చ జరిగింది. ఈ చర్చిలో ఆకేటి గోవిందరావు తోపాటు వేంపాడు ఎంపిటిసి కుంచె మధు లు కలిసి అధికారులు సక్రమమైన సమాచారం ఇవ్వడం లేదని, ఇలా ఇవ్వకపోతే ఎంతవరకైనా వెళ్తామని భవిష్యత్తులో అలా చేయవద్దని అడిగిన సమాచారం మేరకు పక్కా సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండిఓ వీ. శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు కలసి భవిష్యత్తులో ఎటువంటి జరగకుండా లేవనెత్తు అంశాలు నోట్ రూపంలో ముందుగా అందజేస్తామని చెప్పారు. చిన్న తేనార్ల ఎంపిటిసి అప్పలస్వామి స్మశాన వాటిక సమీపంలో బోరు వెయ్యమని చెప్పినప్పటికీ నేటికీ వేయలేదని ఆర్డబ్ల్యూఎస్ జేఈని నిలదీశారు. ఆ సమయంలో కొంత సేపు గందరగోళం నెలకొన్నప్పటికీ అధికారులు కలుగజేసుకొని కొద్ది రోజుల్లో బోరు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉద్దండపురం గ్రామంలో నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లులు చెల్లించకుండా బిల్లులు చెల్లించకుండా ఎలా ప్రారంభోత్సవం చేస్తారని పొడగట్ల వెంకటేశ్వరరావు నిలదీశారు దీనిపై పరిశీలన చేయాలని కోరారు. వేంపాడు ఎంపిటిసి కుంచె మధు నక్కపల్లి ప్రభుత్వాసుపత్రిలో స్వీపర్లుగా పనిచేసే వారే వైద్యం చేస్తున్నారని, వాళ్ల చేతులతోనే సిలిన్ బాటిల్స్ ఎక్కిస్తున్నారని ఇది సరైనది కాదని రోగికి ఏమైనా జరిగితే ఎవరో బాధ్యులని వైద్యులను నిలదీశారు. స్పందించిన వైద్యురాలు శిరీష అటువంటివి ఏమీ జరగకుండా చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తాసిల్దార్ అంబేద్కర్, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఎంఈఓ నరేష్ ,జేఈ నాగభూషణం ఏవో ఉమా ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, బచ్చల రాజు, లొడగల చంద్రరావు, గంట తిరుపతిరావు తో పాటు పలువురు ఉన్నారు.

## సమాజ సేవకుడు.. నిజమైన నాయకుడు లోకుల గాంధీ..!

**ఘనంగా మూడోవర్ధంతి - సేవా భూషణ్ అవార్డుల ప్రదానం**



కొయ్యూరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

సమాజ సేవకుడే నిజమైన నాయకుడని దివంగత బిజెపి నేత లోకుల గాంధీ తన శైలితో నిరూపించారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని శరభన్నపాలెంలో దివంగత బిజెపి నేత లోకుల గాంధీ మూడవ వర్ధంతిని ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు ఎంపీపీ బడుగు రమేష్, జిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్, జడ్పిటిసి వారా నూకరాజు తదితరులు మాట్లాడారు. తొలుత గాంధీ స్మారక మందిరాన్ని సందర్శించి ఆయన స్మారక ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.

**లోకుల గాంధీ సేవా భూషణ్ అవార్డుల ప్రదానం :**

నిత్యం ఏదో రూపంలో, ఏదో ఒక సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు అనాథలకు, అనారోగ్యలకు, అభాగ్యులకు చేయూతనిస్తున్న దాతలను ఈ సందర్భంగా సన్మానించారు. ఆర్ఎస్ డిటి దుమంతి సత్యనారాయణ, హెచ్ డబ్ల్యు ఓ టి.మల్లేష్ లకు లోకుల గాంధీ సేవా భూషణ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దుమంతి సత్యనారాయణ, టి.మల్లేష్ చేసిన సేవలను కూడా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లోకుల కిరణ్, ఈశ్వరరావు, రమేష్, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అలాగే బిజెపి నేతలు రీమల చంద్రరావు, అరిమెల రాజు, సుబ్రహ్మణ్యం, వైసిపి నేత ముసిలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఎస్ఐ ఎల్.లక్ష్మణరావు శ్రీకాకుళం జిల్లా లావేరు ఎస్ఐగా బదిలీ

పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త



పాడేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జి.లక్ష్మణరావు ను పోలీసు శాఖ ఉన్నతాధికారులు శ్రీకాకుళం జిల్లా లావేరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు ఎస్ఐ గా ఇంకా ఎవరిని నియమించలేదు.బదిలీ అయిన ఎస్ఐ లక్ష్మణరావు పాడేరు ఎస్ఐ గా 2021 సంవత్సరం జులై నెల 21 వ తేదీన విధుల్లో చేరి సుమారు మూడు సంవత్సరాలు 38 నెలలు పాడేరు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఉన్నారు. పాడేరు ఎస్ఐ గా దిగ్విజయంగా లక్ష్మణరావు విధులు నిర్వహించారు.

## పట్టణ సీఐగా విజయకుమార్



అనకాపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవాం

అనకాపల్లి పట్టణ సీఐగా టీవీ. విజయకుమార్ బుధవారం విధుల్లో చేరారు. విజయనగరం సోషల్ సైబర్ సెల్ లో పనిచేస్తూ బదిలీపై ఆయన అనకాపల్లి విచ్చేశారు. గతంలో అనకాపల్లి రూరల్ ఎస్ఐగా, విశాఖపట్టంలో ట్రాఫిక్ విభాగంలో కూడా పనిచేశారు. ఇక్కడ పట్టణ సీఐగా పనిచేసిన జి.శంకరరావు విజయనగరం జిల్లా చీపురపల్లికి బదిలీపై వెళ్లారు. నూతన సీఐ విజయ కుమార్ కు భాద్యతలను గత సీఐ శంకరరావు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐను పట్టణ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆందోళన..

**భారత్ బంద్‌కు సహకరించిన విద్యాసంస్థలు**



గొలుగొండ ఆగస్టు, 21, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ చేయవచ్చు అంటూ ఇటీవలే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ యూత్, ఎయిమ్ అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ వద్దని అందరికీ సమానమైన రిజర్వేషన్లు ఉండేలా సమైక్య నినాదంతో ఆందోళన నిర్వహించారు. జోగుంపేట,ఏ ఎల్ పురం గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. సమైక్యవాదమే తమ నినాదమని వర్గీకరణ విషయంలో పునరాలోచన చేయాలని ఈ సందర్భంగా అన్నారు. భారత్ బంద్ పిలుపుమేరకు మండలంలో కూడా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా విద్యాసంస్థలను, కార్యాలయాలను, దుకాణాలను బందుకు సహకరించాలని కోరుతూ ముగించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయానికి వినతి పత్రం కూడా అందజేశారు. కార్యక్రమంలో ఏ ఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాత, మాజీ జెడ్పిటిసి చిట్ల చలపతిరావు ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమాలు ఆయా సంఘాల సభ్యులతో నిర్వహించారు.

## 'డ్రైవింగ్ ' రూల్స్ దాటితే కఠిన చర్యలు..!



**వాహన తనిఖీల్లో మంప ఎస్సై లోకేష్ కుమార్ హెచ్చరిక**

కొయ్యూరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

మండలంలోని మంప పోలీస్ స్టేషన్ పరిధి మంప, రేవళ్ళ జంక్షన్ లలో మంప ఎస్సై లోకేష్ కుమార్, మరియు వారి సిబ్బంది బుధవారం సాయంత్రం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. అందరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన ఇతర పత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. వాహన చట్టాల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు ఎస్ఐలకు బదిలీ

పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వి ఆర్ లో ఉన్న రంజిత్ ఎస్సై ను శ్రీకాకుళం జిల్లాలో పోలాకి పోలీస్టేషన్ ఎస్ఐ గా బదిలీ చేస్తూ ఆశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు.అలాగే అరకు ఎస్ఐ ఆర్.సంతోష్ శ్రీకాకుళం జిల్లాలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసారు.అల్లూరి జిల్లా డిఎస్‌బిలో ఉన్న దుర్గాప్రసాద్ ఎస్ఐ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పోలీస్ స్టేషన్ బదిలీ చేసారు.

## 23న నక్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న రాజయ్యపేట, తమ్మయ్య పేట, బోయపాడు గ్రామాలకు ఉదయం 8:30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## రేపు ఎన్ ఏ డి జంక్షన్ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మాధవధార, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2 పరిధిలో ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో గల 11 కేవి జర్నలిస్ట్ కాలనీ ఫీడర్ మరియు శాంతి నగర్ ఫీడర్ పరిదిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా,నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ పరిధిలో గల ఎన్ ఏ డి జంక్షన్ చుట్టూ ప్రక్కల గల సుబ్రహ్మణ్య స్వామి గుడి వీధి,ఎన్ ఏ డి జంక్షన్,గౌరీ నగర్,గణేష్ నగర్,అంబేద్కర్ నగర్,శాంతి నగర్,నేతాజీ నగర్,గురజాడ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## 25న చెకుముకి సైన్స్ సంబరాలు

నర్సీపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి చీడిపల్లి తలుపులు తెలిపారు. బుధశారం చెకుముకి సంబరాలు సంబంధించి జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంబరాలకు విద్యార్థులు హాజరు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, విశ్రాంత గ్రంధాలయాధికారి, జెవివి యాక్టివిస్ట్ జి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్ధారితులకు హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స



పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

జిల్లాలో నిర్ధారించబడిన క్యాన్సర్ రోగులకు విశాఖపట్నం హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రిసెర్చ్ సెంటర్ హెచ్ బీ సి హెచ్ ఆర్ సి నందు చికిత్సలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. బుధవారం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 27 వ తేదీ నుండి జిల్లా యంత్రాంగం, వై ఎస్ జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలలో ఇప్పటివరకు పాడేరు డివిజన్ పరిధిలో అన్ని పీహెచ్ సి లు కవర్ చేస్తూ 61 క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరాలు నిర్వహించారని, 5,274 మంది మహిళలు, 2,324 మంది పురుషులతో కలిపి 7,598 మందిని క్యాన్సర్ స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించారని కలెక్టర్ వివరించారు. అందులో 1,785 మందికి మ్యామోగ్రాం పరీక్షలు, 2,310 మందికి ప్యాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కాగా క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించిన 26 మందికి బయాప్సీ పరీక్షలు చేయాల్సి ఉందని, అదేవిధంగా 145 కేసులను అల్ట్రా సౌండ్ స్కేనింగ్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో క్యాన్సర్ నిర్ధారణ జరిగిన వారికి వై.ఎస్.జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ హెచ్ బీ సి హెచ్ ఆర్ సి నందు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 122 మందికి డయాబెటిస్, 172 మందికి హైపర్ టెన్సన్, 16 మందికి గ్లాకోమా ఉన్నట్లు నిర్ధారించారని కలెక్టర్ వివరించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన చింతపల్లి మండలం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని, అదేవిధంగా 23వ తేదీన చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వై ఎస్ జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి వై యస్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరాలలో రొమ్ము, గర్భాశయ మరియు నోటి క్యాన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తించడం, తద్వారా దాదాపు 100% నయం చేయడం ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ, వైద్య అధికారులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సహకరించిన జిల్లా కలెక్టర్ కు, ఐటిడిఎ పిఒ కు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంలో సహాయపడిన డాక్టర్లకు, సాంకేతిక సిబ్బందికి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత, డిసిహెచ్ఎస్ డా. కృష్ణారావు, ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. విశ్వామిత్ర, పలువు

## అనారోగ్యంతో మృతి చెందిన విశ్రాంత ఉద్యోగి సమరెడ్డి..

### గున్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం



ముంచంగిపుట్టు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కించాయి పుట్టు పంచాయితీ దుర్గాగూడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి సమరెడ్డి గున్నయ్య కుటుంబ సభ్యులకు మండల విశ్రాంత ఉద్యోగుల సేవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం 2000 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని భార్య దమయంతికు అందజేశారు. ఈ సందర్భంలో విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం అల్లూరి జిల్లా డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు గంపరాయి మోహన్ రావు గౌరవ అధ్యక్షులు చిట్టపులి ప్రసాద్ రావులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి గున్నయ్య ఈనెల 19వ తేదీన అనారోగ్యాన బారిన పడి మృతి చెందారని వారన్నారు.విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం కమిటీ సభ్యులు దుర్గాగూడ గ్రామంలో మృతుని కుటుంబం సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్య చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు మండల అధ్యక్షులు అంబిడి రామానుజులు విశ్రాంత ఉద్యోగులు సమరెడ్డి సన్యాసయ్య సమరెడ్డి గంగారావును పాల్గొన్నారు.

## వాకర్స్ఇంటర్నేషనల్ -2025 కాన్ఫరెన్స్ ఛైర్మన్‌గా కమల్ బ్కెడ్



మురళీనగర్, ఆగస్టు, 21, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-101 'కాన్ఫరెన్స్ ఛైర్మన్'గా 2025 ఏడాదికి ప్రముఖ సంఘ సేవకులు, మానవతామూర్తి, ఏసీఎన్ టెక్నాలజీస్ అధినేత కమల్ బ్కెడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మురళీనగర్ వాకర్స్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు సెక్రెటరీ జనరల్ రాళ్ళపల్లి సత్యనాథమ్ కమల్ బైడ్ పేరును ప్రతిపాదించగా జిల్లా-101 గవర్నర్ ఎలెక్ట్ కె. ద్వారకానాథ్, వివిధ క్లబ్‌ల నుంచి హాజరైన ప్రతినిదుల హర్షధ్వానాల మధ్య కమల్ బ్కెడ్ అంగీకరించి అందరికీ కృతజ్ఞతలను తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్స్ అధినేతలు గొర్లె నాగార్జున, శివకుమార్, సీ హెచ్. విజయప్రసాద్, మాధవధార మహిళా వాకర్స్ పూర్వ అధ్యక్షుల కె.మాధవి, శిరీష ధర్భా, చోళ్ళంగి ప్రసాద్, డి.లక్ష్మణ రావు, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరాజు, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు చింతలపాటి వంశీ కృష్ణ వర్మ తదితరులు కమల్ బ్కెడ్‌ను ఘనంగా సత్కరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-101 డైరెక్టరీ-2025 ముద్రించుటకు అనుమతి పత్రాన్ని కమల్ ఆవిష్కరిస్తూ, వాకర్స్ ఉద్యమంలో తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## శిష్టకరణాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి కొల్లు రవీంద్ర కువినతి



గాజువాక, ఆగస్టు, 21, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజు ,గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రను బుధవారం తెలుగుదేశం శిష్టకరణ సాధికారిక సమితి జిల్లా, నియోజకవర్గ కన్వీనర్లు బలివాడ సత్యారావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, స్టేట్ మెంబర్ బాసంగి తిరుపతి రావు ఆధ్వర్యంలో కలిసి సమాజం లో శిష్ట కరణ సామాజిక వర్గం సమస్యలు,శిష్ట కరణాలను ఓ.బి.సి. జాబితాలో చేర్చవలసిన ఆవశ్యకత గురించి వివరిస్తూ వినతిపత్రం అందచేయడం జరిగింది. రాబోయే కాలంలో ప్రకటించనున్న నామినేటడ్ పదవుల్లో శిష్టకరణాలకు ప్రాధాన్యత కల్పించే విదంగా ఆయన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా న్యాయం చేస్తానని హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణాల సామాజిక వర్గం ప్రతినిధులు మణిపాత్రుని సత్యనారాయణ, డి. వరప్రసాద్, కె. గౌరి ప్రసాద్, ఎన్. వెంకటేశ్వరరావు పట్నాయక్, ఏం. ఎస్. ప్రసాద్, పి. ఫణింద్ర,మంత్రి సత్యారావు,కె. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.రు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన ఇద్దరు అరెస్ట్


### వివరాలు వెల్లడించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి



విశాఖ క్రైమ్, ఆగస్టు, 21, ప్రభాతవార్త

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేస్తున్న నిందితులను నగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సీపీ డా.శంఖబ్రత బాగ్చి బుధవారం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫోన్ నంబరు ద్వారా ఓ ఎవర్తి ఫిర్యాదును అందుకున్న సిపి తక్షణం స్పందించి, దిశా మహిళా పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, విచారణకు ఆదేశించారు. విచారణలో బాధితులు ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధి కావడంతో కేసును ఆనందపురం పోలీసు స్టేషన్ బదిలీ చేసి చేశారు. అన్ రెగ్యులేటడ్ డిపాజిట్ స్కీమ్స్ యాక్ట్ 2019 కింద కేసు నమోదు చేసి, ప్రత్యేక డికోయ్ టీమ్ ను ఏర్పాటు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు గతంలో రైల్వే శాఖ నందు కోచ్ క్లీనింగ్ సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కోసం పలుమార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు. తరువాత తాను అందులో ఉద్యోగిగా అందరినీ నమ్మించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. ఇటీవల నిందితుడిపై అనుమానంతో ఓ యువతి సిపి నంబరుకు పై విషయంపై ఫిర్యాదు చేసింది. సిపి ప్రత్యేక చొరవ తీసుకుని డికోయ్ టీమ్ తో సదరు నిందితుడితో పాటుగా నిందితుడికి సహాయం చేస్తున్న మరొక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నగరంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే మోసపోవద్దని, ఉద్యోగాలు తమ అర్హతలు ద్వారా మాత్రమే పొందగలరని, కావున ఎవరైనా అటువంటి ప్రతిపాదనలతో డబ్బులు వసూలుకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయమని ఈ సందర్భముగా సిపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర



గాజువాక, ఆగస్టు, 21, ప్రభాతవార్త

ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కను సందర్శించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఆయన హిల్ టాప్ గెస్ట్ హౌస్‌లో విశాఖ ఉక్కు సీఎండీ అతుల్ భట్‌తో పాటు పలువురు డైరెక్టర్లను కలుసుకున్నారు. సమావేశ మందిరంలో ఉన్న మోడల్ రూమ్‌ను పరిశీలించగా, డైరెక్టర్ ఆపరేషన్స్ ఇంచార్జ్,అరుణ్ కంతి బ్యాగచి సంబంధింత ప్లాంట్ వివరాల్ని మంత్రికి తెలియజేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ లు స్టీల్ ప్లాంట్ లో ఉన్న పవర్ ప్లాంట్ లు, రా మెటీరియల్స్, వివిధ ఉత్పత్తుల సంబంధించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు, ఆ తరువాత బ్లాస్ట్ ఫర్నేస్-3ని సందర్శించి వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. గుర్తింపు యూనియన్ నాయకులు వరసాల శ్రీనివాసరావు. బి ఎఫ్ 3 వద్ద రాష్ట్ర మంత్రి దృష్టికి ప్రస్తుతం ప్లాంట్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. సరిపల్లి గర్భాం మ్యాంగనీస్ లీజును పొడిగించినందుకు కార్మిక సంఘాల తరపున మంత్రికి వరసాల ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని గనుల్ని స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాస్ ఫర్నేస్ విభాగాధిపతులతో పాటు విశాఖ ఉక్కు అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాపులుప్పాడ మాజీ సర్పంచ్ కన్నుమూత



భీమునిపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపులుప్పాడ మాజీ సర్పంచ్ కోడిబోయిన.రమణ ఈ రోజు సాయంత్రం శివైక్యం చెందారు ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోదరులు శ్రీ ముత్తంశెట్టి మహేష్ పలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో భారత్ బంద్ పాక్షికం..



నర్సీపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన భారత్ బంద్ నర్సీపట్నంలో పాక్షికంగా జరిగింది. ఉదయం దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. సినిమా థియేటర్లు, పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. కళాశాలలు, పాఠశాలలు ముందుగా తెరుచుకున్నప్పటికీ ఆందోళన కారులు ఆందోళన చేయడంతో పాఠశాల, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బస్సులు కదల్లేదు.

## హాస్టల్స్‌లో చెకింగ్స్.. నిర్వాహకుల గుండెల్లో గుబుల్స్..!

### కైలాసపట్నం విషాహార నేపథ్యంలో మండలంలో ముమ్మర తనిఖీలు



కొయ్యూరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

"అప్పిగాడి పెళ్లి సుబ్బిగాడి చావుకి వచ్చిన" చందంగా అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, కైలాస పట్నంలో జరిగిన విషాహార విషాద సంఘటన, మండలంలోని గిరిజన సంక్షేమ తదితర హాస్టల్ నిర్వాహకులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. దీనికి కారణం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్, టి డబ్ల్యూ డిడి కొండలరావు తదితర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి మండలంలోని వివిధ హాస్టల్స్ లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాలను, హాస్టల్స్ పరిసరాలు, భోజనశాలల పరిశుభ్రతను, తాగు నీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తహసిల్దార్ తిరుమలరావు, మంప ఎస్సై లోకేష్, రాజేంద్రపాలెం వైద్యాధికారిని డాక్టర్ మనోజ్ఞ, సి హెచ్ ఓ ప్రశాంత్ ఒక బృందంగానూ, అలాగే కొయ్యూరు సీఐ వెంకటరమణ, ఎంపీడీవో మేరీ రోజ్, కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తదితరులు మరొక బృందం గాను ఏర్పడి గత రెండు రోజులుగా మండలంలోని అన్ని హాస్టల్స్ లో తనిఖీలు నిర్వహిస్తుండటంతో హాస్టల్ నిర్వాహకులు అప్రమత్తం అవుతున్నారు.

## విపిజెప ఫోటోగ్రఫీ ప్రదర్శన బావోద్వేగాన్ని కలిగిస్తుంది : జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్



విశాఖపట్నం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఫోటోగ్రఫీ ప్రదర్శన బావోద్వేగాన్ని కలిగిస్తుందని, ప్రదర్శనలో ఫోటోలు సమాజ శ్రేయస్సు కు వారధిగా నిలిచాయని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వైజాగ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా విశాఖ మ్యూజియంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను సందర్శించారు.ఈ ఫోటో ప్రదర్శనలో ఫోటోలను తిలకించిన కమిషనర్ మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు తీసిన ఫోటోలు అందర్నీ ఆకర్షిస్తూ సందేశాత్మకంగా, సమాచారపరంగా,సమాజ హితంగా భావోద్వేగానికి గురి చేస్తూ ఆలోచింపచేసే లా ఉన్నాయని, వారి సృజనాత్మకత అభినందనీయమని ప్రశంసించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీల్లో అవార్డులు పొందిన విశాఖ నగరానికి చెందిన ఫోటో జర్నలిస్టులు డెక్కన్ క్రానికల్ పి.ఎన్ మూర్తి, కె.మురళి కృష్ణ, ద హిందూ కె.ఆర్.దీపక్, వి.పి.రాజు, సాక్షి పి.లీలామోహన రావు, ఎండి నవాజ్, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎన్.కనక, ఎ.శరత్ కుమార్, ఇండియన్ ఎక్స్ప్రెస్ జి.సత్యనారాయణ, ఫ్రీ లాన్సర్ బలివాడ గోపికృష్ణ లను దుశ్శాలువలతో కమిషనర్ సత్కరించి భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అభినందించారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ ను వైజాగ్ ఫోటో జర్నలిస్టులు దుశ్శాలువతో సత్కరించి పర్యావరణహిత వినాయకుని ప్రతిమను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, మ్యూజియం క్యూరేటర్ కె.వి రమణ, వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అధ్యక్షులు పి.ఎన్.మూర్తి, సెక్రటరీ జి.తిరుపతిరావు, కోశాధికారి టి.రాజా ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఉన్నతాధికారులతో కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

నగరంలో ప్రజలకు కల్పించే మౌలిక వసతులపై జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించడమైనదని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలకు అందించే తాగునీటి కొళాయి కనెక్షన్లు ఎన్ని ఉన్నాయని, ప్రజలకు అందించే తాగునీటి పై ప్రతిరోజు నాణ్యతా పరీక్షలు నిర్వహణపై ఆరా తీశామన్నారు. జీవీఎంసీ ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూర్చుకోవాలో అధికారులను అడిగి తెలుసుకొని, ఎస్ హెచ్ జి గ్రూపులను బలోపేతం చేసి వారికి ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించేలా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించడమైనదని కమీషనరు తెలిపారు.ఈ సమీక్షా సమావేశం లో అదనపు కమీషనర్లు డా.వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, డి.వి.రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు వినయకుమార్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డి.సి(ఆర్) శ్రీనివాసు, పి.డి, యు.సి.డి ఎం.వి.డి ఫణిరాం, పర్యవేక్షక ఇంజినీర్లు వేణుగోపాల్, వై.క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


## చీఫ్ ఇంజనీర్ దృష్టికి సమస్యలపై 1535 విన్నపం !!




మోతుగూడెం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

గత ఐదేళ్లా కాలంలో సీలేరు కాంప్లెక్స్ సీలేరు డొంకరాయి పోల్లూరు మోతుగూడెం జలవిద్యుత్ ప్రాజెక్టులలో విధి నిర్వహణ కొనసాగిస్తున్న ఉద్యోగులకు కల్పించాలసిన మౌళిక వసుతుల పట్ల నిర్లక్ష్యం వహించటంతో ఇక్కడ పనిచెస్తున్న వారు త్ఱీవ్ర ఇబ్బందులకు గురౌచున్నారు.సంస్థకు ఇక్కడ సమస్యలను ఉన్నతస్థాయి అధికారులకు విన్నవించుకున్నా ఏ.పి.జెన్ కొ సంస్థ ఆర్థిక సమస్యలతో ఏమి చేయలేని పరిస్థితులు ఇక్కడ నెలకొన్నయి. దాంతో ఈ ప్రాంతాలలో పనిచేసే వారు ఆరోగ్యపరంగా గాని, వైద్యపరంగా గాని నివాసగృహాలు పరిసరాల పారిశుధ్యం పైగాని ఇతరత్ర మౌళిక వసతుల లోపాలతో సతమతమౌతు ఇబ్బందులకు గురౌచున్న సందర్భాలు అనేకం నెలకొన్నాయి. ప్రధానంగా ఏపి.జెన్ కొ సంస్థ ఉద్యోగుల కోసం మెరుగైన వైద్యం అందించుటలో కార్పోరేట్ స్థాయి సంస్థలకు వైద్యసేవలు అందించమనీ అప్పచెప్పినా అనుభవజ్ఞులు కాని వైద్యులతొ ఇక్కడ ప్రాదమిక వైద్యం మాత్రమే అందుతుందని అలా కాకుండా ఇక్కడ యం.డి స్థాయి పట్టబద్రులైన వైద్యులు తో వైద్యసేవల అందించేలా చర్యలు తిసుకొవాలని ఏపీ పవర్ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఇ -1535 సీలేరు కాంప్లెక్స్ కార్యవర్గం తొ మల్లూరి లక్ష్మణరావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుతూ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు ను కలసి పలు సమస్యలతొ కూడిన వినతి పత్రన్ని అందించారు.అంతే కాకుండా ఆరోగ్య దృడత్వానికి అవసరమైన జిమ్ (యోగశాలలొ) వినియోగానికి పనికిరాని ఎక్వుమ్మెంట్ని తొలగించి నూతన జిమ్ పరికర ఎక్వుప్మేంట్ ను ఏర్పాటు చేయలని స్కూల్ విద్యార్థులకు సరైన ఆటస్థలం న్ని ఎర్పాటు చేయలని కళ్యాణమండపం కళభారతి క్రికెట్ క్రిడా మైదానం లను వాడుకకు అనుగుణంగా అవసరమైన చోట చైన్లింక్ మెస్ వేసి ఉద్యోగులకు వినియోగానికి అనువుగా ఉండేలా సంరక్షించుకునేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లొ కె. రామారావు రీజినల్ అధ్యక్షులు, ఇమంది నరసింహుమూర్తి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సిహెచ్. చంద్రశేఖర్ బ్రాంచ్ కార్యదర్శి, తదితరులు సీ ఇ ని కలిసి స్థానిక సమస్యలపై మెమోరాండం ఇవ్వటం జరిగిందన్నరు. సానుకూలంగా స్పందించి సిఇ సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.చివరిగా పలువురు ఉద్యోగులు ఆవేదన ను ఏపి జెన్ కొ సంస్థకు తెలియచెయుచున్నా సందర్భంగా ఓ సూచన!కు సాక్ష్యంగా ఇక్కడ పరిస్థితులు గత ఐదేళ్ల గా ఏ విధంగా వున్నయంటే ఉద్యోగులు నివసించే క్వాటర్స్ సైతం మరమ్మత్తులకు గురై పైకప్పులనుండి గొడల వెంట నీరు దిగి దుర్గందం వెదజల్లుతున్నా అలాగే పిల్లలతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొన్నాయి చివరకు ఇలాంటి అపార్ట్‌మెంట్లకు పెయింటింగ్ పనులు చేసి 10 ఏళ్లు కావస్తున్నా కొట్లారూపాయల ఆ భవనాలు అలా మట్టికొట్టుకుపోయి బూత్ బంగ్లాలను తలపిస్తున్నాయి!! ఆధునికరణ పనులు చేపట్టక పోవడంతో పాడుబడిన నివాసల నడుమ ఇక్కడ విదినిర్వహణ చేస్తున్న ఉద్యోగులు అలానే నివసిస్తు ఆనారోగ్యలకు గురౌతు అపరిశుభ్రత వాతావరణం తో తప్పని పరిస్థితులలో సంస్ద లాభాపేక్షకే విదినిర్వహణ కొనసాగించే పరిస్థితి నెలకొంది.!!ఇక నైనా ఏపి జెన్ కొ సంస్థ ఆరోగ్యకరమైన వాతావరణం తో ఉద్యోగులకు కావలిసిన అన్ని మౌళికసదుపాయాల కల్పించాలని కోరుకుందాం.

## టీడీపీ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేసిన స్పీకర్ అయ్యన్న.



నర్సీపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తలకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశంసాపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అఫీషియల్ యాప్ అయిన మన టీడీపీ యాప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారందరికి బుధవారం అయ్యన్న స్వగృహంలో ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సహంగా పని చేయాలని సూచించారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నిరసన




నర్సీపట్నం ఆగస్టు, 21, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను దాడులను అరికట్టాలని సిఐటియు శ్రామిక మహిళ కమిటీ, ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. గౌరీ మాట్లాడుతూ దేశంలో విపరీతంగా మద్యం, డ్రగ్స్ అలవాటు పడిన వారే ఈ దాడుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కేవి. సూర్యప్రభ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ప్రెసిడెంట్, సెక్రటరీ మహాలక్ష్మి, రమణమ్మ, సామ్రాజ్యం, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అరుణ, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత ఆహార బాధిత పిల్లలకి మెరుగైన వైద్యం అందిచండి: ఎబివిపీ డిమాండ్



పాడేరు, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కైలాసపట్నం గ్రామంలో ఉన్నటువంటి పరిశుద్ధాత్మ అగ్నిస్తుత ఆరాధన ఆశ్రమంలో కలుషిత ఆహార బారినపడి 92 మంది విద్యార్థులు అస్వస్థతకి గురై స్థానిక విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నటువంటి విద్యార్థులని మరియు వారి యొక్క తల్లిదండ్రులని ఏబీవీపీ విశాఖపట్నం బృందం పరామర్శించారు. అనంతరం పాడేరు డిప్యూటీ కలెక్టర్ తో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని పాడేరు డిప్యూటీ కలెక్టర్ వివి శర్మ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అంగినైని ఆనంద్, విశాఖపట్నం విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాయికుమార్, జిల్లా కన్వీనర్ నితిన్, రాష్ట్ర కార్యసమితి సభ్యులు కిరణ్ కుమార్, ప్రసాద్ , కోటి, విష్ణు, ఎల్లాజీ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం..



(నక్కపల్లి :ప్రభాతవార్త)

నక్కపల్లి పట్టణంలోని కారం మిల్లు వీధిలో ఉన్న శిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవం బుధవారం వందలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఆలయ పండితుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారు విశేష అలంకరణతో భక్తులు దర్శనమిచ్చారు పట్నంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి పెద్ద ఎత్తున మహిళలు భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ధర్మకర్త గంగిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన ఈ ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా వందలాది మంది భక్తులు ప్రసాదాలు స్వీకరించారు.

## విశాఖలో అవినీతి ఖాకీ

### రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై దేవుడమ్మ



విశాఖపట్నం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

విశాఖ నగరంలో మరో అవినీతి ఖాకీ వ్యవహారం బట్టబయలు అయ్యింది..రూ.10వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా మల్కాపురం ఎస్సై దేవుడమ్మ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడింది. మల్కాపురం పోలీస్ స్టేషన్లో శాంతి భద్రతల విభాగం సబ్ ఇన్స్పెక్టర్ గా కె. దేముడమ్మ విధులు నిర్వహిస్తున్నారు. ఓ చీటింగ్ కేసులో అరెస్టు చేయకుండా ఉండేందుకు రూ.50వేలను లంచంగా దేవుడమ్మ డిమాండ్ చేశారు. దీంతో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ తరుణంలో బుధవారం సాయంత్రం ఏడూ గంటల సమయంలో ఆమె రూ.10.వేలను లంచంగా తీసుకుంటున్న సమయంలో అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. ఇటీవల నూతనంగా నిర్మించిన ఇంట్లో దేముడమ్మ గృహ ప్రవేశం చేసినట్టు మల్కాపురంలోని సిబ్బంది చెబుతున్నారు. దేముడమ్మ తీరుపై కొంతమంది బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం దేముడమ్మను స్టేషన్ లోని ఛాంబర్ లో ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## అభిమానుల గుండెల్లో మెగాస్టార్ కలకాలం నిలిచి ఉంటారు



విశాఖపట్నం, ఆగస్టు, 21, ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు విశాఖ సాగర తీరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్, జనసేన సేన దక్షిణ నియోజకవర్గం నాయకుడు కందుల నాగరాజు మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి అభిమానుల గుండెల్లో కలకాలం నిలిచి ఉంటారన్నారు. మెగాస్టార్ స్ఫూర్తితో అనేకమంది సేవా కార్యక్రమాలు చేస్తుంటారని.. తద్వారా సమాజానికి అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తుంటారన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మెగాస్టార్ చిరంజీవి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. మరోవైపు అన్న స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఇటు సినీ రంగంలోనే కాకుండా.. రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. పవన్ కళ్యాణ్ లేకుంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని ఊహించడం కూడా సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఢిల్లీకి రాజు అయినప్పటికీ తల్లికి కొడుకే అన్నమాటను పవన్ కళ్యాణ్ అక్షరాలా నిజం చేశారన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ఇంటికి వెళ్ళినప్పుడు తన మాతృమూర్తి అంజనాదేవికి, అన్న మెగాస్టార్ చిరంజీవికి పాదాభివందనం చేసి కోట్లాదిమంది హృదయాలను పవన్ కళ్యాణ్ గెలుచుకున్నారన్నారు. తద్వారా కుటుంబ సంప్రదాయాలను మర్చిపోలేదని.. అనుబంధాలకు ఎంత విలువ ఉంటుందో పవన్ కళ్యాణ్ చెప్పకనే చెప్పారన్నారు. అటువంటి పవన్ కళ్యాణ్ లాంటి తమ్ముళ్ళు మెగాస్టార్ చిరంజీవికి ఎంతోమంది ఉన్నారని.. వారందరి అభిమానమే చిరంజీవిని సింహాసనంలో కూర్చోబెట్టిందన్నారు. కొంతమంది వ్యక్తులు తమ సొంత డబ్బా కొట్టుకోవడం కోసం మెగా కుటుంబ సభ్యులు తమతో ఫోటో దిగారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ వ్యక్తి ఎవరో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇక చిరంజీవి పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్న కంచర్ల అచ్యుతరావుకు మెగా అభిమానులు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. మెగా అభిమానులు అందరికీ చిరంజీవి పుట్టినరోజు ఒక పండుగ అన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను వేదికపై కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన డాక్టర్ సెల్ ఇంచార్జ్ బొడ్డేపల్లి రఘు, చిరంజీవి యూత్ అధ్యక్షుడు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ నటించిన చిత్రాలలోని సూపర్ హిట్ పాటలను ఆలపించడంతో పాటు డాన్సులతో దుమ్ము రేపారు.

## ఘోర అగ్ని ప్రమాదం

అనకాపల్లి, ఆగస్టు, 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. అచ్యుతాపురం లో ఎస్ ఎన్సియా అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో భోజనం సమయంలో రియాక్టర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో 14 మంది మృతి చెందగా, సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అధికారులు మాత్రం నలుగురు మాత్రమే మృతి చెందారని చెబుతున్నారు. అనకాపల్లి ఏరియా ఆసుపత్రి లో ఐదు మృతదేహాలు, ఉషా ప్రైమ్ ఆసుపత్రి లో ఒక మృతదేహం ఉంది. కంపెనీ రెండు షిఫ్ట్ లలో 381 మంది పని చేస్తున్నారు. భోజనం సమయంలో రియాక్టర్ పేలడం వలన ప్రమాద తీవ్రత తగ్గిందని, లేకుంటే మరింత మంది మృత్యువాత పడేవారమని కార్మికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో సన్యాసి నాయుడు (ప్లాంట్ ఎంజీఎం), రామిరెడ్డి (ల్యాబ్ హెడ్), చల్లపల్లి హారిక (కెమిస్ట్), పార్థసారథి (ప్రొడక్షన్ ఆపరేటర్), వై. చిన్నారావు (ప్లాంట్ హెల్పర్), మోహన్ (ఆపరేటర్), గణేష్ (ఆపరేటర్), హెచ్. ప్రశాంత్, ఎం. నారాయణ, రాజశేఖర్ మృతి చెందారు. మరో నలుగురు పేర్లు మాత్రమే తెలియాల్సి ఉంది. . ఇతర జిల్లాల నుంచి వచ్చి ఈ కంపెనీ లో పని చేయడం వలన మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను అచ్యుతాపురం లోని పవన్ సాయి ఆసుపత్రిలో 13 మంది, మెడ్ రైజ్ ఆసుపత్రిలో 14 మంది చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి 11 మందిని తరలించారు. మరో పదిమందిని అనకాపల్లి లో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన తెలుసుకున్న హెూం మంత్రి వంగలపూడి అనిత, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఫోన్ లో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అక్కడకు చేరుకుని పరిస్థితులను పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు. అగ్ని మాపక బృందం ఆరు ఫైర్ టెండర్లను ఉపయోగించి రెస్క్యూ కార్యక్రమాలు చేపట్టింది. అచ్యుతాపురం సమీప ప్రాంతాల నుంచి అదనపు అగ్నిమాపక శకటాలను, సిబ్బందిని రప్పించి మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదం సంభవించిన ఫ్యాక్టరీ ఇంటర్మీడియట్ రసాయనాలు, ఏపీఐ (యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాలు) తయారు చేస్తారు. 2019 ఏప్రిల్ లో ఈ కంపెనీ 200 కోట్ల రూపాయలతో 40 ఎకరాల్లో ప్రారంభించింది. కాగా మృతుల బంధువులు, క్షతగాత్రుల బంధువులు సాయంత్రం కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు. మృతుల వివరాలు కానీ, క్షతగాత్రుల వివరాలు కానీ కంపెనీ యాజమాన్యం తెలియచేయడం లేదని మండిపడ్డారు.

**విశాఖ కు తరలిస్తున్న మృతదేహాలు...**

కాగా అనకాపల్లి ఏరియా ఆసుపత్రి లో పోస్ట్ మార్టం, మెరుగైన చికిత్స అందించే అవకాశం లేనందున బుధవారం సాయంత్రం నుంచి అధికారులు విశాఖ ఆసుపత్రి కి తరలించారు. సీరియస్ కండిషన్ లో ఉన్న క్షతగాత్రులను కూడా విశాఖ తరలించేశారు. మృతదేహాలుకు విశాఖ లో పోస్ట్ మార్టం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## బిఎస్సీ విద్యార్థికి 'చారిటీబాక్స్' ఆర్థిక సహాయం



జగదాంబ, ఆగస్టు 21, ప్రభాతవార్త

పోర్టు రోడ్డులో సైకిల్‌పై టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్న వెంకటరావు గత ఏడాది లారీ ఢీకొనడంతో మృతిచెందారు. ఆయనకుమారుడు మణికీర్తన్ చదువుపై నీలినీడలు కమ్ముకోవడంతో ఆ కుటుంబం చాటీబాక్స్‌ను ఆశ్రయించిం ది. మణికీర్తన్ నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ బిఎస్సీ కంప్యూటర్స్ చదువుతున్నారు. తండ్రి మరణం కుమారుడి చదువుకు అడ్డుకాకూడదన్న ఉద్దేశ్యంతో 'చారిటీబాక్స్' మణికీర్తన చదువు భాద్యతను తీసుకుంది. రెండో సంవత్సరం ఫీజు 36 వేల రూపాయలు గత ఏడాది చెల్లించింది. ఇప్పుడు మూడో సంవత్సరం ఫీజు రూ.36వేలు చారిటీ బాక్స్ సభ్యులు కళాశాల సిబ్బందికి బుధవారం అందచేసారు. ఈ సందర్భంగా చారిటీబాక్స్ కార్యదర్శి దౌలూరు శంకరరావు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుంచి చారిటీ బాక్స్ కార్యదర్శిదౌలూరు శంకరరావు మాట్లాడుతూ గత రెండున్నరసంవత్సరాలుగా చారిటీబాక్సు అనేక సేవాకార్యక్రమాలు చేస్తుందన్నారు.భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో కె.శ్రీకాంత్, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 23న విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగదాంబ, ఆగస్టు 21, ప్రభాతవార్త

వడ్లపూడి 33/11కెవిఎస్ఎస్ 11 కెవి ఎపి పార్క్ ఫీడర్, ఓషన్ గ్రీన్ ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మలు తొలగింపు మరియు నిర్వాహణా పనుల నిమిత్తం ఈనెల 23వ తేదీ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఆపరేషన్ జోన్2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు ఒకప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాంతి ఆర్‌హెచ్ కాలనీ,అపరెల్ పార్క్ ఏరియా,వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీ,సైమన్‌నగర్,వుడా ఫేజ్5, ఓషన్ గ్రీన్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గనుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆహార నాణ్యతను పాటించకపోతే చర్యలు తప్పవు



చీపురుపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త : వసతి గృహాల నిర్వాహకులు విద్యార్థులకు అందజేసి ఆహార పదార్థాలు నాణ్యతను పాటించకపోతే నిర్వాహకులపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ ఎసిడిపి నోడల్ అధికారిణి విజయకుమారి హెచ్చరించారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలో గల రామాంజనేయ కాలనీలో కర్త సి స్వాన్ మాధ్యూ మెకర్తని చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నడుస్తున్న బాలుర బాలికల వసతి గృహాన్ని ఆమె తన సిబ్బందితో సందర్శించారు. ఇటీవల కాకినాడలో ఓ చిల్డ్రన్ హోమ్‌లో జరిగిన సంఘటన మరి ఎక్కడ జరగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పరిశీలన జరుగుతున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న ఆహార పదార్థాల కోసం వసతి సౌకర్యాలపై ఆమె ఆరా తీశారు. ప్రత్యేకించి పాడైపోయిన నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందజేయకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం తీసుకుంటున్న భద్రతపై మేనేజ్‌మెంటు అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న సంటలకు కూడా పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఐసిడిఎస్ ఇన్‌చార్జి పివో జి.పైడి మంగమ్మ, ఎల్‌సిపిఓకె విజయలక్ష్మి, ఓఆర్‌డబ్ల్యు కె.అప్పారావు, అంగన్వాడీ కార్యకర్తల బి.రాము, వసతి గృహ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి గ్రామ సభలను విజయవంతం చేయండి

### - ఎంపిడిఓ గిరిబాల



నెల్లిమర్ల,ఆగస్టు 21 ప్రభాతవార్త : 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గుర్తింపు కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 23 నిర్వహించనున్న గ్రామ సభలను విజయవంతం చేసే బాధ్యత మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులపైనే ఉందని ఎంపిడిఓ జి.గిరిబాల స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ మేరకు బుధవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ గిరిబాల మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులను గుర్తించి నివేదికలను తయారు చేయాలని అన్నారు. నివేదికలను సకాలంలో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఓ అరుణకుమారి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కార్తీక్, ఇఓపిఆర్‌డి కె.సింహాద్రి, పంచాయితీ కార్యదర్శులు,పలు శాఖల మండల స్థాయి అధికారులు,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల భయాందోళనకు గురికావద్దు



గరివిడి, ఆగస్టు 21 ప్రభాతవార్త : ఎయిడ్స్ పట్ల భయాందోళనకు గురి కాకుండా మందులు వాడి నివారించు కోవాలని గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి సమాజి కులకు సూచించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంటర్నేషనల్ యూత్ పెస్టి వల్ కార్యక్రమంలో భాగంగా ఎస్.ఎసి.ఒ ఆర్గనైజేషన్, ఎల్ డబ్యూల ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన ఎయిడ్స్ హెచ్ఐవి నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ పరీక్షలు చేయించుకుని మందులు వాడలమే మేలైన చికిత్స అన్నారు. భయంతో కృంగిపోకూడదని ఆమె స్పష్టం చేశారు. మందులు వాడి మెరుగైన జీవితాన్ని గడపాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర జయ ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ అరికట్టడంలో యువత కీలక భూమిక పోషించాలని ఉద్బోదించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి.హెచ్.ఒ సత్యం నాయుడు, ఐసిటిసి కౌనిసలర్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కమార్, వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి వరి పంటలో మేలైన వ్యవసాయ పద్ధతులు



పాచిపెంట, ఆగస్టు 21 ప్రభాతవార్త : వరి, పత్తి పంటలకు వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పాచిపెంట గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో రైతు దండి రమణమూర్తి వైసిన పత్తి పంటను పరిశీలించారు.

**రసం పీల్చు పురుగులకు జిగురు అట్టల ఏర్పాటు :** పత్తి పంటలలో ఇది ఒక నమూనా క్షేత్రంగా తయారు చేయబడిందని గట్లపై కూరగాయలు చుట్టూ ఆముదం మొక్కజొన్న బంతి మొక్కలతో పాటుగా అంతర పంటగా అపరాలు వేసి రసీం పీల్చు పురుగుల నివారణ కోసం జిగురు అట్టలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పచ్చ దోమ తెల్లదోమ తామర పురుగులు ఉనిని ఈ జిగురు ఆటల ద్వార తలుచుకుకోవచ్చని తద్వారా నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. అంతేకాకుండా వేప కషాయం పిచికారి ద్వారా కోరికి తినే పురుగుల గుడ్లను నివారించి పురుగు ఉధృతిని తగ్గించవ్చని తెలిపారు. కోస్టు వలసలో వరుసులలో వరి నాట్లు, వరుసులలో వరినాట్లు వేసుకుని పాయలు తీసుకోవడం ద్వారా దోమపోటు ఉదీతిని చాలా వరకు తగ్గించవచ్చని గాలి వెలుతురు దారాళంగా ప్రవహించడం వల్ల ఎక్కువ పీలకలు వచ్చి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోస్టువలస సర్పంచ్ చెల్లూరు సీతారాం గ్రామ వ్యవసాయ సహయకులు వినోద కుమార్ ఐసిఆర్ పి.విజయ్ పాల్గొన్నారు.

## పంట యాజమాన్యంలో సహజ ఎరువులతోనే ప్రయోజనం

### - జిల్లా వ్యవసాయాధికారి రామారావు



గజపతినగరం, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండలంలోని కొణిస గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ద్వారా ప్రదర్శన క్షేత్రం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయా ధికారి వి.టి.రామారావు , సహాయ సంచాలకుడు మహారాజన్ ఆధ్వర్యంలో జరిగింది. వినూత్న పద్ధతిలో వరి పంటలో పోషక యాజమాన్యం ద్వారా రసాయనిక ఎరువులు తగ్గించి సహజ ఎరువులను వినియోగించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు మాట్లాడుతూ సహజ ఎరువుల వాడకం, వ్యవసాయ యాంత్రీకరణ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.సహజ ఎరువుల ప్రాధాన్యం గురించి శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, లక్ష్మణరావు వివరించారు. వరిలో పోషక యాజమాన్యం గురించి వివరించారు. ఈ ప్రదర్శన క్షేత్రం సీరంరెడ్డి రామ్‌కుమార్ పొలంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మి,జిల్లా వనరుల కేంద్రం ప్రతినిధి గోవిందమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఎమ్మార్వో, ఎంపిడిఓ



దత్తిరాజేరు, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కేజీబివీ హైస్కూల్‌ను తహశీల్దార్ విజయబాస్కర్, ఎంపిడివో సుబ్ర హ్మణ్యం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వంటలను బుధవారం పరిశీలించారు. విద్యార్థులు తన ఆహారం కూరగయాలను పరిశీలించి సంతృప్తి చెందారు. స్కూల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు చదవటానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థులు అందరూ శతశాతం పాస్ అవ్వాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## పోలమాంబ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు



మక్కువ, ఆగుస్టు 21 ప్రభాతవార్త : మండలంలో శంబర గ్రామంలో పవిత్రి గోముఖీ నది తీరమున వెలసిన ప్రముఖ ఇలవెల్పు ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత అయిన పోలమాంబ అమ్మవారి ఆలయం ఎదురుగుడి నందు స్వస్తిశ్రీ కోది నామ సంవత్సరం శ్రాశణ మాసం సందర్భంగా ఈ నెల 23వ తేదీన 3వ శుక్రవారం సామూహిక ఉచిత కుంకుమ పూజలు ఆలయ అధికారులు నిర్వ హించనున్నారు. ఉదయం 9 గంటలకు ప్రముఖ రుత్వికులచే జరపపడుతుందని కాబట్టి భక్తులు, స్త్రీలు అందరూ కుంకుమ పూజ కార్యక్రమంలో పాగ్గని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్యవ ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.వి సూర్యనారాయణ కోరారు. పూజా కార్యక్రమంలో పాగ్గన్న భక్తులకు అమ్మవారి పసుపు కుంకుమ, గాజులు తమలపాకులు, తదితర పూజా సామాగ్రి దేవస్థానం నుంచి ఇవ్వబడును పూజలో పాల్గొని భక్తులు కలశం, కొబ్బరికాయ, ఆచమన పాత్ర, పూలు, అమ్మవారికి నైవేద్యం తీసుకురావాలని తెలిపారు.

## పారమ్మ కొండ రోడ్డు మంత్రి హయాంలోనే



సాలూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త : ఈ మద్యన పారమ్మకొండ దగ్గర శంకుస్థాపన చేసిన నూతన రహదారి మంత్రి స్వయంగా సీఎంతో చంద్రబాబుతో మాట్లాడి కోటి 60 లక్షలు నిధులు మంజూరు చేశారని ఇదితో మా దగ్గర సాక్ష్యాలు ఉన్నాయని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అవగాహనతో మాట్లాడాలని ఈ రోడ్డు వైసిపి ప్రభుత్వంలో మంజూరు అయ్యిందని తప్పుడు ఆరపణలు చేస్తున్నారని చెప్పారు. గతంలో జగన్ ప్రభుత్వంఒల కౌన్సిల్ అయిన పారమ్మ కొండ రోడ్డు టిడిపి ప్రభుత్వంలో ఇప్పుడు మంత్రి సంద్యారాణి చేతుల మీదుగా శంకుస్తాపన చేశారని భక్తులు సౌకర్యార్థం శరవేగంగా పూర్తి చేస్తారన్నారు. ఇది చూడలేక మాజీ డిప్యూటీ సీఎం చౌకుబారు విమర్శలకు గుప్పిస్తున్నారని అందరికీ తెలిసనని ఎద్దేవా చేశారు. టిడిపి కౌన్సిలర్ హర్షవర్ధన్, పప్పల మహేష్, డబ్బి కృష్ణ, కారిపు చంద్ర, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దాసరిపేటలో పొలంబడి



దత్తిరాజేరు, ఆగస్టు 21 ప్రభాతవార్త : దత్తిరాజేరు వ్యవసాయ సాగు పద్దతులు ద్వారానే రైతుల అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. బుధవారం దాసరిపేటలో పొలంబడి శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఏవో మాట్లాడుతూ ప్రతి బుధవారం 14 వారాలు పాటు వరి విత్తనం నాటిన మొదలు కోత వరకు యాజమాన్యం పద్దతులు వివరించడం రైతు పొలాల్లో అమలు పరిచి ఇంది గేపు సర్టిఫికేషన్‌తో దృవీకరణ చేయడం పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతుల తమ ఉత్పత్తులను అధిక ధరలకు అమ్ముకోవచ్చనని 30 మంది రైతులతో 25 ఎకరాలకు విస్తీర్ణంలో రెండు ఎకరాలు అద్యాయన క్షేత్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతుల ప్రాథమిక వివరాలు టేస్ లైన్ సర్వేలో సేకరించి రైతుల తమ ఉత్పత్తులను అధిక ధరలకు అమ్ముకోవడానికి ఎపిపిఒ రైతు ప్రొడ్యూషర్ ఆర్గనైజషన్‌తో సమన్వయం చేసుకుని పొలంబండి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ఎపిపిఓసిఈ ఓ దుర్గాప్రసాద్ ఎ.గణపతి రైతులు పాల్గొన్నారు.

## దోమలను నివారిద్దాం



రామభద్రపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త : దోమల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవా లని ఉపాధ్యాయులు రోటరీ జిల్లా చైర్మన్ జి.సి రాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు. దోమల నివారణ దినం సందర్భాన్ని పురస్కరించుకుని ఇన్‌చార్జి ప్రదానపాధ్యాయులు రెడ్డి వేణు దోమల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్లపై విద్యార్థులకు అవగాహన క్యాక్రమం నిర్వహించారు. జె.సి రాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఎక్కువగా దోమల వల్ల నీటి కలుషితం వల్ల వస్తాయన్నారు. దోమల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బోదకాలు, ఎల్లో పేపర్, చికెన్‌గున్యా, తదితర విషజ్వరాలు వస్తాయన్నారు.ప్రతి ఇంటిలో తప్పని సరిగా దోమ తెరలను వాడుకుని దోలమ నుంచి రక్షణ పొందాలన్నారు. కృష్ణంనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ



గజపతినగరం, ఆగస్టు 21 ప్రభాతవార్త : గజపతినగరం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్.ఐగా కె.లక్ష్మణరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్.ఐ యు. మహేష్ బదిలీపై బొండపల్లి స్టేషన్ కు వెళ్లగా, అక్కడ పని చేసిన లక్ష్మణరావు ఇక్కడ స్టేషన్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.

## నామినేటెడ్ పోస్టుకు దరఖాస్తు : వబ్బిన



శృంగవరపుకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త : ఎస్.కోట త్వరలో భర్తీ చేయనున్న నామిటెడ్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నాని ఎస్.కోట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు తెలిపారు. జనసేన పార్టీలో నాకు చాలా అనుభవం ఉందని గత పదేళ్ళుగా పార్టీ బలోపేతానికి కృషి చేశానని పార్టీ నిర్వహిం చిన కార్యక్రమాల్లో పాల్గొన్నానని అందువల్ల నామినేటెడ్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నానని అందువల్ల నాపేరు పరిశీ లించాలని కోరుతూ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సెంట్రల్ ఆఫ్ ఇన్‌చార్జి చక్రవర్తికు దర ఖాస్తును అందజేశానని వబ్బిన సన్యాసినాయుడు తెలిపారు.

## రాయల్ జిమ్ క్రీడాకారిణికి పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం



చీపురుపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణానికి చంఎదిన క్రీడాకారిణి ఎస్.రేణుక పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించినట్లు కోచ్ దుర్గా ప్రసాద్ తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 18వం తేదీన విశాఖపట్నంకి చెందిన శ్రీ విజయాంధ్ర వ్యాయామ మండలి వద్ద 60వ విశాఖపవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ 2024 పోటీలు నిర్వహించారని తెలిపారు. అంతర జిల్లాల నుంచి ఈ పోటీల్లో గరివిడి రాయల్ జిమ్‌కు చెందిన ముగ్గురు క్రీడాకరులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో మహిళల 83 కేజి జూనియర్ విభాగంలో ఎస్.రేణుక బంగారు పతకం సాధించి విజేతగా నిలిచిందనానరు. పురుషుల 93 కేజి సీనియర్ విభాగంలో కందుల శ్రీకర్‌కి వెండి పతకం సాధించారు. ఈ సందర్బంగా కోచ్‌పై దుర్గప్రసాద్‌కి జిమ్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. రాయల్ జిమ్ కోచ్ దుర్గా ప్రసాద్ సారథ్యంలో ఇలాంటి విజయాలు మరిన్ని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ఏ హోదాలో ఆయన్ను అక్కడ కూర్చోబెట్టారు?

### - ఎంపీపీ భర్త వేదికపై ఉండడంపై సర్పంచ్ అరుణ ప్రశ్న



గజపతినగరం, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం సభా వేదికపై ఎంపీపీ భర్త, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావును కూర్చుండ బెట్టారని మండలంలోని రామన్నపేట సర్పంచ్ రుంకాన అరుణకుమారి ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్‌ను ప్రశ్నించారు. మండల సర్వసబ సమావేశం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో జరిగింది.ఈ సమావేశంలో సర్పంచ్ అరుణ ప్రశ్నించడంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. వాదోపవాదాలు, అరుపులు, కేకలుతో సమావేశం దద్దరిల్లింది.ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుండగా రామన్న పేట సర్పంచ్ అరుణ లేచి బెల్లాన త్రినాధరావు వేదికపై కూర్చోవడాన్ని తప్పుపట్టారు. వైకాపా కి చెందిన సర్పంచ్‌లు పైడినాయుడు, లక్ష్మణరావు,సంగమయ్య, ఎంపీటీసీ గేదెల జగదీష్ తదితరులు అరుణతో వాగ్వాదానికి దిగారు.దీంతో సమావేశంలో కొద్ది సేపు గందరగోళంగా మారింది. వెంటనే బెల్లాన త్రినాధ వేదికపై ఉంచి కిందకు వచ్చి కూర్చున్నారు. జెడ్‌పిటిసి గార తవుడు వైస్ ఎంపీపి కర్రి శ్రీదేవి కలుగు జేసుకుని ఇరువుర్ని వారించడంతో సమావేశం యధావిధిగా కొనసాగింది.

## ఆడపిల్లల రక్షణపై కఠిన చట్టాలు అమలు చేయాలి



చీపురుపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త : ఆడపిల్లల రక్షణార్థం దోషులను కఠినంగా శిక్షించే విధంగా ప్రత్యేక చట్టాలను తీసుకురావా లని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ కోట్ల కృష్ణలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఇటీవలే కోల్‌కటా నగరంలో మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్ఘటనకు నిరసనగా బుధవారం చీపురుపల్లి నియోజకవర్గంలో క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశమంతటా మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు, విపరీతంగా పెరిగిపోతూ ఉన్న సందర్భంలో కోల్‌కటా నగరంలోకి పిజీ వైద్య విద్యార్థినిపై చోటు చేసుకున్న అమానీనీయ ఘటన ప్రతి ఒక్కరిని కలచివేసిందన్నారు. బుధవారం చీపురుపల్లిలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మూడు రోజుల కూడలి వరకు కొవొత్తుల ర్యాలీ నిర్వహించి మానవహారం చేశామన్నారు. ఇటువంటి అకృత్యాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టాలు అమలు చేయాలన్నారు. ఇటువంటి ద్రోహాలు ఎంతటి వారైనా వారికి ఖచ్చితంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి నాయక్ సిబ్బందితో సహ చీపురుపల్లి ఎన్డీఓ కూటమి నాయకులు రౌతు కామునాయుడు, గద్దె అనురాగ్‌బాస్ పార్టీ అద్యఒఉడు గవిడి నాగారాజు, పార్టీ పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ హారతి సాహు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతి



గజపతినగరం, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండలంలోని కెంగువ గ్రామానికి చెందిన ఇజ్జురోతు రాము నాయుడు (40) అనే రైతు బుధవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. పొలం పనుల నిమిత్తం పొలంలో మోటారు వేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్తానికులుతెలిపారు మృతుడు రామునాయుడుకు భార్య, ఇద్దరుపిల్లలు ఉన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## 23న మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు



కురుపాం, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండలంలోని అన్ని పంచాయతీలలో 23 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అప్పారావు తెలిపారు. గ్రామ సభ నిర్వహణకు గాను ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను, వాటి వివరాలను పంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ గ్రామ సభ, వార్డు సభల సిఫార్సులను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేయడం జరుగు తుందన్నారు. రగామ సభల్లో పలు పథకాలను సంబందించి అవగాహన కార్యక్రమాలు పనులకు ప్రతిపాదనలు స్వీకరిం చడం జరుగుతుందన్నారు. గ్రామ సభల నిర్వహణలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాలు పొందేవారి హక్కులు అర్హతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఇప్పటికే మంజూరు చేసిన పురోగతిలో ఉన్న పనులను గ్రామ సభల్లో చదివి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు.

## వైద్యశాస్త్రంలో రేడియాలజీ, ఆప్టోమెట్రీలకు ఎంతో ప్రాముఖ్యత



నెల్లిమర్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త : వైద్యశాస్త్రంలో రేడియోలజీ, ఆప్టెమెట్రీలకు అత్యంత ప్రాధాన్యం ఉందని పూర్వవిద్యార్దులు వెల్ల డించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బుధ వారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో లండన్‌లోని దూండి విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న సెంచూరియన్ పూర్వ విద్యార్ధి చిలక పాటి భరత్ కళ్యాణ్ రేడియాలజీ ప్రాముఖ్యత గురించి వివరించారు. రేడియోగ్రఫీ ఎ విజన్ ఫర్‌ది ఫ్యూచర్ అనే అంశంపై వర్చువల్‌గా ప్రసంగించారు. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రేడియాలజీ ప్రాముఖ్యత, రేడియాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్ర గురించి వివరించారు. మరో పూర్వ విద్యార్థి , శంకర్ ఫౌండేషన్‌కు చెందిన ఆప్టోమెట్రిస్ట్ గుంజా భవాని ఆప్టోమెట్రీ కోర్సు ఉపాధి అవకాశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం : బొబ్బిలి సిఐ



బొబ్బిలి, ఆగస్టు21, ప్రభాతవార్త : శాంతిబంద్రతలపై ప్రత్యేక దష్టిసారిస్తామని కొత్తకగా బాద్యతలు స్వీకరించిన బొబ్బిలి సర్కిల్ ఇన్స్‌క్టర్ కటకం సతీస్‌కుమార్, మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కింతలి నారాయణరావు బాద్యతలు తీసుకొ న్నారు. అనంతరం బొబ్బిలిడిఎస్పీ పిశ్రీనివసారావును మయర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలాను అందజేసారు. అనంతరం బొబ్బిలి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేయడంలో ఎటువంటీ బేదంలేకుండా చట్టాని అమలు చేయడంలో మావంతు కృసిచేస్తామన్నారు.

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి : మున్సిపల్ చైర్మన్

ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్‌లు ఆదేశించారు. ఈ మేరకు సచివాలయం వార్డు హెల్త్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో జ్వరాల కేసులు అధికమవుతుండడంతో తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకుంటున్నారు. మున్సిపాలిటీ కంటే పరిసర గ్రామాల నుంచే ఎక్కువ కేసులు వస్తున్నాయని వివరించారు. రోజుకు నాలుగు వార్డులు చొప్పున దోమల మందు పిచికారి చేస్తున్నామని, ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, ఫాగింగ్ చేస్తున్నామని, మురికి కాలువల్లో పూడికతీతకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని అన్నారు. వైరల్ వ్యాధుల పట్ల డ్వాక్రా సభ్యులతో స్కూల్ విద్యార్థులతో కలిసి భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పించాలని చెప్పారు. చేతులు శుభ్రపర్చడం, కాచిన నీరు త్రాగడం, తినేపదార్థాలపై మూతలు పెట్టడం వంటి సూచనలు చేయాలని, హోటల్ యజమానులకు తినుబండరాలపై మూతలు పెట్టి వేడి నీరు సరఫరా చేసేలా ఆదేశించాలని చెప్పారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

### ఆడపిల్ల పెళ్లికి పసుపు కుంకుమ కింద

## రూ. 20 వేలు సహాయం చేసిన ఎంజీఆర్



పాతపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

పాతపట్నం మండలం తీమర గ్రామానికి గత పదిహేను సంవత్సరాలుగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దత్తత గ్రామంగా తీసుకున్నారు. ఆ గ్రామంలో ఉన్న ఆడపడుచు, పడ్డాన జనార్ధనరావు శకుంతల దంపతుల కుమార్తె (అనిత) వివాహానికి బుధవారం 20వేలు రూపాయలు పసుపు కుంకుమ కింద ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు. ఆయనతో పాటు తీమర సర్పంచ్ ఇప్పిలి ధనుంజయ, పడ్డాన ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్‌లలో విక్రయాలు జరిపితే చర్యలు

ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో పలు అనధికార లేఅవుట్‌లలో విక్రయాలు జరిపితే చర్యలు తప్ప వని కమిషనర్ నల్లి రమేష్ చెప్పారు. ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా వేసే లేఅవుట్‌ల వివరాలను వెల్లడించారు. అమీన్ సాహెబ్‌పేట రెవెన్యూ గ్రామంలో పత్రి మహేష్‌కు చెందిన 1.90 ఎకరాలు, సర్వే నెంబర్ 39/1,2,3,4, వంజరాన కురయ్యకు చెందిన 0.90 ఎకరాలు సర్వే నెంబర్ 21/9,11,12,13,16,17, బెల్లుపడ రెవెన్యూ గ్రామ పరిధిలో ఉప్పాడ ఆనంద్‌కు చెందిన 1.71 ఎకరాలు సర్వే నెంబర్ 30/10,11, ఉప్పాడ ఆనంద్‌కు చెందిన 2.00 ఎకరాలు సర్వే నెంబర్ 4/2, గోల్డెన్ లాండ్స్‌కు చెందిన 10.30 ఎకరాలు సర్వే నెంబర్ 37/1,2,3,5,6, 38/1పి, 2పి, పత్రి మామయ్యకు చెందిన 3.66 ఎకరాలు సర్వే నెంబర్ 33/2,3, రత్తకన్న రెవెన్యూ గ్రామ పరిధిలో తాడి ఆదిరెడ్డికి చెందిన 5.19 ఎకరాలు సర్వే నెంబర్ 196/1లో లేఅవుట్‌ల నందు స్థలం లేక ప్లాట్ కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని అటువంటి అమ్మకం కొనుగోలు రిజిష్టర్ చేయబడవని, ఎటువంటి అనుమతులు మంజూరు చేయబడవని మౌళిక వసతులైన రోడ్లు, కరెంట్, డ్రైనేజీ, నీటి సదుపాయం కూడా కల్పించబడవని ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ప్రకటనలో హెచ్చరించారు.

## వీరఘట్టంలో బంద్ విజయవంతం

వీరఘట్టం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి దేశ వ్యాప్తంగా బుధవారం బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో వీరఘట్టంలో బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచే రోడ్లపై బైఠాయించి నిరసనలు తెలుపుతూ వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా రోడ్లపైన కూర్చుని నినాదాలు చేశారు. దీని కారణంగా ఇటు పాలకొండ అటు పార్వతీపురం వెళ్లే వాహనాలకు ఆటంకం కలిగింది. దీని కారణంగా కొంత మేరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మండల వ్యతిరేక పోరాట సమితి నాయకులు ముందుగానే షాపుల యజమానులకు,విద్యా సంస్థలకు బంద్ పాటిస్తున్నట్లు తెలియజేయడంతో వారంతా స్వచ్ఛందంగా మూసి వేసి బంద్‌కు సహకరించారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా స్థానిక ఎస్సై ఫక్రుద్దీన్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక పోరాట సమితి మండల నాయకులు జంపుచంద్రశేఖర్, దూసి శ్రీబాబు, స్సీ ఉద్యోగ సంఘ నాయకులు అన్ను వెంకటరావు, జంపు ఉమామహేశ్వరరావు, ఎస్సీ యువతీ యువకులు, కార్మికులు, దళిత మహిళలు పాల్గొన్నారు.

## అలుదులో విజయవంతమైన మెగా కంటి వైద్య శిబిరం



సారవకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మండలం అలుదు గ్రామంలో బుధవారం నిర్వహించిన వరుదు పరిమళ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులైన వంశీకృష్ణ, దేవిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో కంటి రోగులు పాల్గొని కంటి పరీక్షలను జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వరుదు పరిమళ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వంశీకృష్ణ,దేవిప్రసాద్‌లతో పాటు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి చెందిన ఆప్తాలమిస్ట్ శివల ప్రసాద్, క్యాంపు కోఆర్డినేటర్ రామారావు, సర్పంచ్ ఎస్.జండాశి, సారవకోట ఎంపీటీసీ సభ్యులు గునుపూరు రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్లుకు పలువురిని ఎంపిక చేశారు.


## ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో చట్టం చేయాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణపై షెడ్యూల్ కులాలు, తెగలు కేటగిరిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన కులాలు క్రిమిలేయర్ల ఉప వర్గీకరణ నిర్ణయాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేసి పార్లమెంట్‌లో ఒక ఆర్డినెన్స్ ప్రకటించాలని దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు చల్ల దేవరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బస్టాండ్‌లో ధర్నా మరియు మానవహారం చేపట్టారు. భారత్ బంద్ పిలుపు నేపథ్యంలో నగిరి మోహనరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దాసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతలపాటి బాబూరావు, కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్, కృష్ణంరాజు, పందిరి లోకేష్, గొలియా ప్రకాష్, దడ్డ గిరీష్, చక్రధర్, మద్దిల కేశవరావు, వెంకటరావు, రాజా, ఈశ్వరరావు, బర్రు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్వీపర్లుకు జీతాలు చెల్లించాలి



కాశీబుగ్గ, ఆగస్టు 21 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తోన్న స్వీపర్లకు వేతనబకాయిలు చెల్లించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి స్వీపర్ల ప్రతినిధులు పి.సుశీల, బి.స్వాతి డిమాండ్ చేశారు. పలాస మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంఈఓ సిహెచ్ శ్రీనివాసరావుకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాఠశాలల అభివృద్ధిలో స్కూళ్లలో శానిటేషన్ వర్కర్స్‌ని నియమించారని, వారికి గత నాలుగు నెలలుగా జీతాలు అందక నానా అవస్థలు పడుతున్నారన్నారు. అందులో పని చేసే అందరూ దళిత, గిరిజన అనగారిన వర్గానికి చెందిన వారని, నెలంతా చాకిరీ చేస్తే నెలకు జీతం ఇవ్వకపోతే కుటుంబం ఎలా గడుస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆదమ్మ, నరసమ్మ, బి.ఉమా, బి.శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో 265 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు

సంతబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :



జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి కేజీబీవీ పాఠశాలలో 265 మంది విద్యార్థినిలకు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించామని సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. దృష్టి లోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి కళ్లాద్దాల ద్వారా సవరించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 34 మందిని గుర్తించి ఉచిత కళ్లాద్దాలకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం-సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.సుజాత, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాస రావు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వలపై వ్యవసాయాధికారులు సోదాలు



కంచిలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మండలం డీజీపురం గ్రామంలో అక్రమ ఎరువులు నిల్వలున్నాయని అందిన సమాచారం మేరకు కంచిలి వ్యవసాయాధికారి బి.ధనుంజయ, విఆర్వో, విఎఎలు బుధవారం జరిపిన సోదాల్లో డీజీపురం గ్రామంలో లడ్డుకేశవపాత్రో ఇంటి దగ్గర 20-20-0-13 రకం 50 బస్తాలు మరియు 12 బస్తాల డీఎపి లభించాయి. ఈ ఎరువుల గూర్చి ఎంక్వైరీ చేయగా తన పొలం కోసం అని చెప్పడం జరిగింది. వారి భూవివరాలు కూడా పరిశీలించడం జరిగింది. అయితే ఎరువు కొన్న బిల్లులు వివిధ తేదీల్లో ఉండడంతో అతని దగ్గ ఉన్న ఎరువుకు డెటన్షన్ నోటీస్ ఇవ్వడం జరిగిందని, ఎరువుల యొక్క బిల్లులను పూర్తిగా పరిశీలించిన తర్వాత ఎరువులు వాడుకకు రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.


## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ వరదా శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) సబ్జెక్టులో ఖాళీనకు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 50శాతం మార్కులు తక్కువ కాకుండా ఉండాలని ఈ నెల 23లోగా ధరఖాస్తులు అందజేయాలని చెప్పారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

ఆముదాలవలస, ఆగస్టు 21 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. పొందూరు డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఆముదాలవలస మండలం తొగరాం డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చంద్రబాబును కోరారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలస జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మానానికి, బూర్జ మండలం నారాయణపురం ఆనకట్టు తిరిగి ఆధునీకరణ పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని సిఎం చంద్రబాబును రవికుమార్ కోరారు.

## ఐక్యూ జెడ్9 ఎస్‌ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీ ఫీచర్లతో జెడ్9ఎస్ సిరీస్ ప్రారంభం

టెక్కలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :

హై ఫెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన ఫుల్ లోడెడ్ ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్‌లో ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్ 9ఎస్ 5జీలను విడుదల చేయడం ద్వారా మరోసారి ఇండస్ట్రీ బెంచ్ మార్క్‌లను సెట్ చేసింది. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ ఫుల్లీ లోడ్ ఫర్ది మెగా టాస్కర్స్ ప్రధానంగా కళాశాల విద్యార్థులు మరియు యువ నిపుణులకు వేగవంతమైన కనెక్టివిటి మరియు అంతరాయం లేని వినోదం అవసరం. ఐక్యూజెండ్ 9ఎస్ సిరీస్ వారిని సులభంగా మల్టీ టాస్క్ చేయడానికి శక్తివంతం చేస్తోంది. వారి బిజీ షెడ్యూల్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి మరియు రోజంతా కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది.

## సీఐగా మీసాల చిన్నంనాయుడు



ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురం సీఐగా మీసాల చిన్నంనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎసిబి సీఐగా పని చేస్తూ సాధారణ బదిలీలో భాగంగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు స్పెషల్ బ్రాంచ్ సీఐగా బదిలీపై వెళ్లారు. చిన్నంనాయుడు గతంలో రూరల్ ఎస్సైగా మరియు టౌన్ ఎస్సైగా పని చేసిన అనుభవం ఉంది.

## హమ్మయ్య..! ఎట్టకేలకు పోలీస్ స్టేషన్‌కు బోర్డు ఏర్పాటు





వీరఘట్టం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

హమ్మయ్య... ఎట్టకేలకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఎస్సై ఫక్రుద్దీన్ పుణ్యమా అంటూ బుధవారం నేమ్ బోర్డును ఏర్పాటు చేశారు. వీరఘట్టం అంబేద్కర్ జంక్షన్ నుంచి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలంటే తెలిసిన వ్యక్తులకు తప్పా కొత్త వ్యక్తులకు తెలియదు. పోలీస్‌స్టేషన్ ముందు బోర్డు ఉండే తప్పా మెయిన్‌రోడ్డులో అయితే ఇంతవరకు బోర్డును ఏర్పాటు చేయలేదు. అయితే దీన్ని గుర్తెరిగి జిల్లా ఎస్సీ మాధవరెడ్డి ఆదేశాలతో స్థానిక ఎస్సై ఫక్రుద్దీన్ అందమైన బోర్డును తయారు చేసి ఏర్పాటు చేశారు. దీని కారణంగా పోలీస్ స్టేషన్ ఎక్కడ ఉందో ప్రజలు సులువుగా గుర్తించేందుకు ఫిర్యాదులు ఇచ్చేందుకు వీలుంటుంది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సైకి ప్రత్యేకంగా అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## పురుగుల మందు తాగి ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

కోటబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మండలం శ్రీజగన్నాథపురం పంచాయతీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గుంట సోమేశ్వరరావు మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకి పాల్పడ్డాడు. బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించగా శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం ఉపాధి హామీ 2023-24లో జరిగిన పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ గ్రామసభ పొడుగుపాడు గ్రామంలో నిర్వహించగా పలువురు అధికార పార్టీకి చెందిన నాయకులు సోమేశ్వరరావుపై ఆరోపణలు చేయగా దానికి ఆయన మనస్తాపంతో రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సోమేశ్వరరావు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేశాడని, అయితే 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక టీడీపీనాయకులు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు నుంచి తొలగించారని అయితే సోమేశ్వరరావు కోర్టును ఆశ్రయించగా సోమేశ్వరరావుకు విధుల్లోకి తీసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చినా నాయకులు పట్టించుకోకపోవడంతో మళ్లీ 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్‌గా తీసుకున్నారని వారు వివరించారు.

## కామర్స్ ఉపాధ్యాయులు పోస్టు భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

కోటబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ గ్రూప్‌లో కామర్స్ 1 అతిథి అధ్యాపకులుగా పని చేయడానికి ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోస్టుకు ఎంకాంలో 50శాతం ఉత్తీర్ణత ఉన్నవారు అర్హులని, ఆసక్తిగల అభ్యర్థులు ఒక సెట్ నకలు పత్రాలు, ఫోటోలతో సమా బయోడేటాను నేరుగా ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పట్టణంలో పోలీసు పహారా

ఆముదాలవలస, ఆగస్టు 21 ప్రభాతవార్త :





ఎస్సీల వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన విషయం తెల్సిందే. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును దళిత సంఘాలు వ్యతిరేకిస్తున్న విషయం తెల్సిందే. వర్గీకరణ వల్ల లాభం ఉండదని ఎస్సీల ఐక్యత దెబ్బతింటుందని సంఘాల వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపు నివ్వడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలు పట్టణంలో ముఖ్యమైన ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలో బంద్ ఛాయలు పెద్దగా కనిపించలేదు.



## కొత్తూరులో బంద్ సంపూర్ణం

కొత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు నిరసనగా భారత్ బంద్‌లో భాగంగా మండల కేంద్రమైన కొత్తూరులో బుధవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కొత్తూరు వారి ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ పాటించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పునకు నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన సంగతి విధితమే. అన్ని రంగాల్లో ఆర్థికంగా వెనుకబాటుకు గురైన ఎస్సీలపై మనువాదులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ వారిని ఏబిసిడిలుగా వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గొడ్డలిపెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక దళిత నాయకులు కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు తొంపల తిరుపతిరావు, ఉపాధ్యక్షులు వడమ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పడాల నాగభూషణరావు, కోశాధికారి బొడ్డేపల్లి రామకృష్ణ, సీనియర్ దళిత నేతలు దుర్గాశి జమ్మయ్య, బొడ్డేపల్లి కృష్ణారావు, ఎండునాయుడు, కింజరాపు సింహాచలం, గుడబండి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## హబిటేట్, రికార్డ్ ఆఫ్ రైట్స్‌పై అవగాహన

పాతపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

పాతపట్నం మండలం శోభ పంచాయతీ పరిధిలో గల కొమ్మలగూడ కమ్యూనిటీ హాల్‌లో కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అటవీ హక్కుల చట్టం 2006 ప్రాప్తికి హబిటేట్ మరియు రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. హబిటేట్ హకుక పొందితే కలిగే లాభాలు, పొందిన వ్యక్తిగత హక్కులు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ అంటే పుస్తకాల్లో నమోదు చేయాలి, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ పొందితే కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. పశువులు మేపుకునే స్థలంపై మరియు చేపలు పట్టుకునే హక్కుపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణలో కరడా శింగి, కొమ్మలగూడ, గులిమి శింగిగూడ, లక్ష్మిగూడ, బెన్నాడుగూడ, బూర్జగూడ, చింతగూడ మరియు రెంగూడ 10 గ్రామాల నుంచి 75 మంది ఆదివాసీ రైతులు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు. శోభ పంచాయతీలో గల గ్రామాల్లో ప్రతి గ్రామానికి పది మందికి తక్కువ లేకుండా హాజరై మీమీ గ్రామాల్లో ఉన్న ఉపాధిహామీ పథకంలో మీమీ వనరులు సద్వినియోగం పర్చుకునే దిశలో పనులను గురించి గ్రామసభలో లిఖితపూర్వకంగా ధరఖాస్తులు అందించాలని ఈ శిక్షణలో జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఎ.చిరంజీవిరావు, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, సమన్వయకర్త జి.జగన్నాథం మరియు మొబలైజర్ సవర కామేశ్వరరావు, కొత్తూరు వెలుగు అసోసియేషన్ సిబ్బందితో ఈ శిక్షణ నిర్వహించడం జరిగింది.



## సరిచేసిన విద్యుత్ స్తంభం

### - వార్త ప్రభావం

రాజాం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

రాజాం పురపాలక సంఘం పరిధిలో కొండంపేట వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభం ఒరిగిపోయి ఉండడంతో గతంలో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో ప్రభాతవార్త ప్రచురించిన సంగతి తెల్సిందే. ఈ కథానికి స్పందించిన విద్యుత్ సిబ్బంది ఒరుగుతున్న విద్యుత్ స్తంభాన్ని సరి చేశారు.

## రాజాం పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్

రాజాం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



రాజాం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.అశోక్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన దాడి మోహనరావు కాశీబుగ్గ టౌన్ సీఐగా బదిలీపై వెళ్లారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రత సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట విజిబుల్ పోలీస్ విధానం నిర్వహిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండడంతో వాటిపై దృష్టి సారిస్తానని తెలిపారు.

## కాశీబుగ్గ సిఐగా గాడి మోహనరావు బాధత్యలు స్వీకరణ



కాశీబుగ్గ, ఆగస్టు 21 ప్రభాతవార్త :

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గాడి మోహనరావు బాధ్యతలు స్వీకరించారు. 2006లో ట్రైనీ ఎస్సైగా కాశీబుగ్గలో బాధ్యతలు నిర్వహించానని, మున్సిపాలిటీ సమస్యలపై పూర్తి అవగాహన ఉండడంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పుర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సిఐ గాడి మోహనరావు మీడియాతో మాట్లాడుతూ కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమస్యలపై దృష్టి సారిస్తానని, అందరి సహకారంతో నేర రహిత పలాస చేయడానికి పాటుపడతానన్నారు.

## వైద్య విద్యార్థి అత్యాచారం, హత్యపై నిరసన

సంతకటి, ఆగస్టు21, ప్రభాత వార్త :



సంతకటి మండలం ప్రభాత వార్త మండలంలో బుధవారం సచివాలయం సిబ్బంది పశ్చిమ బెంగాలులో జరిగిన వైద్య విద్యార్థి అత్యాచారం హత్యపై సచివాలయ సిబ్బంది నిరసన తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు ర్యాలీ నిర్వహించారు. ఇలాంటివి జరగకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సచివాలయం సిబ్బంది అంబేద్కర్ కూడలి వద్ద మనవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

22-8pg10.qxd OK:22-8pg10.qxd 1/1/02 6:53 AM Page 1



## మూడో ర్యాంక్‌కు స్మృతి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానాన్ని మెరుగు పరచుకుంది. గతంలో ఉన్న దాని కంటే మరో స్థానంపైకి ఎగబాకింది. తాజా ర్యాంకింగ్స్‌లో స్మృతి 738 రేటింగ్ పాయింట్లతో మూడో ర్యాంక్‌కు చేరుకుంది. ఇక మహిళల



టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 648 రేటింగ్ పాయింట్లతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. అలాగే దీప్తి శర్మ 20వ ర్యాంక్‌లో, జెమీమా 33వ ర్యాంక్‌లో ఉన్నారు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన నటాలీ సివెర్ బ్రంట్ 783 పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది.




# మహిళల టి 20 వరల్డ్ కప్‌లో బిగ్ ఛేంజ్

## యుఎఇకి మారిన టోర్నమెంట్

### బంగ్లాకు షాకిచ్చిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింస చివరకు క్రికెట్‌ను కూడా ప్రభావితం చేసింది. ఇప్పుడు కీలక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈవెంట్‌ను సైతం ఈ దేశం నుండి తప్పించారు. మహిళల టీ 20 ప్రంచకప్ అక్టోబరు 3 నుండి బాంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉండగా, ఇప్పుడది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఎఈ)లో నిర్వహించనున్నారు. మహిళల టీ 20 వరల్డ్ కప్ అక్టోబరు 3 నుండి అదే నెల 20వ తేదీ వరకూ జరగనుంది. భారత్, ఆతిధ్య బంగ్లాదేశ్‌తో సహా మొత్తం 10 జట్లు ఇందులో పాల్గొంటాయి. కాగా ముందుగా ఈ ప్రపంచ టోర్నమెంట్ బంగ్దాదేశ్‌లో జరగాల్సి ఉండగా, దానికి సంబంధించిన సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. ఆ తర్వాత అకస్మాత్తుగా జూలై నెలలో రిజర్వేషన్లకు సంబంధించి హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బంగ్లాదేవ్‌లో విద్యార్థి ఉద్యమం ప్రారంభమైంది. అది క్రమంగా హింసాత్మక ప్రదర్శనలుగా మారింది. ఆపై బంగ్లాదేవ్ సైన్యం డిమాండ్‌తో ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం వదలి పారిపోయారు. అప్పటి నుండి బంగ్లాదేశ్ అంతటా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో ఇంకా బంగ్లాదేశ్‌లో అల్లర్లు కొనసాగుతుండటంతో అప్పటి నుండి అక్కడ జరగాల్సిన టోర్నమెంట్‌పై సంక్షోభ మేఘాలు కమ్ముకున్నాయి. ప్లేయర్ల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ క్రికెట్ మండలి మహిళల టీ 20 ప్రపంచ కప్ టోర్నీ వేదికను అక్కడ నుండి తరలించే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీని భారత్‌తో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, శ్రీలంకలో నిర్వహించే అవకాశాలను అన్వేషించింది. జింబాబ్వే కూడా ఈ టోర్నీని తమ దేశంలో నిర్వహించాలని కోరింది. కానీ ఇండియాలో నిర్వహించేందుకు క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో (బిసిసిఐ)తో సంప్రదించింది. అయితే అందుకు బిసిసిఐ అంగీకరించ లేదు. వర్షాకాలంతో పాటు, దేశంలో మరిన్ని టోర్నీలు నిర్వహించనునన నేపథ్యంలో మహిళల టీ 20 వర్ల్డ్ కప్‌ను కూడా నిర్వహించడం సాధ్యం కాదని తిరస్కరించింది. దీంతో దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వర్చువల్ బోర్డు సమావేశంలో చర్చించారు. దీనిపై బోర్డు సభ్యులందరూ ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లో ప్రపంచ కప్ నిర్వహించడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. టోర్నమెంట్ హోస్ట్ అయిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా వేదికను మార్చడానికి అంగీకరించింది. దీంతో ఈ మహిళల ప్రపంచ కప్ టోర్నీని యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించాలని బోర్డు తీర్మానించింది. వేదిక మారినప్పటికీ బాంగ్లాదేశ్ బోర్డు అధికారిక ఆతిధ్య దేశంగా కొనసాగుతుందని స్పష్టమైంది.



# మరో మహా సంగ్రామం

## పారాలింపిక్‌కు కౌంట్‌డౌన్.. భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

### 28 నుండి సెప్టెంబరు 8 వరకూ క్రీడలు

**ఢిల్లీ:** పారిస్ విశ్వక్రీడలు ముగిసిన కొద్ది రోజుల్లోనే అదే చోట మరో మహా సంగ్రామం మొదలు కానుంది. ఒలింపిక్స్ జరిగిన చోటునే పారాలింపిక్-2024 క్రీడలు జరగనున్నాయి. దీంతో పారిస్ తొలిసారి సమ్మర్ పారాలింపిక్స్‌కు ఆతిధ్యం ఇవ్వనుంది. మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న పారాలింపిక్ క్రీడలకు ఇప్పటికే కౌండౌన్ మొదలైంది. ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమైన ఈ పారాలింపిక్ పోటీలు సెప్టెంబరు 8వ తేదిన జరిగే క్లోజింగ్ సెర్మనీతో ముగియనున్నాయి. కాగా 2021 టోక్యో పారాలింపిక్స్‌లా కాకుండా ఈ సారి పోటీలను వీక్షించేందుకు ప్రేక్షకులను అనుమతిస్తారు. కరోనా కారణంగా గత పారాలింపిక్స్ జనాలు లేకుండానే సాగాయి. ఈ సారి పారాలింపిక్స్ మొత్తం 22 క్రీడా విభాగల్లో పోటీలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 4,400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. భారత్ నుండి ఈ సారి 84 మంది అథ్లెట్లు ఈ పారాలింపిక్స్‌లో భాగస్వాములు కానున్నారు. క్రితం టోక్యోలో జరిగిన పారాలింపిక్స్‌లో భారత్ తరపున 54 మంది మాత్రమే విశ్వక్రీడలకు పంపించింది. ఆ ఎడిషన్‌లో భారత్ 19 పతకాలు సాధించింది. వీటిలో 5 స్వర్ణం, 8 రజతం, 6 కాంస్య పతకాలు సాధించి ఆల్ టైమ్ హై రికార్డు నమోదు చేసింది. ఈ సారి జరిగే పారాలింపిక్స్‌లో గత ఎడిషన్ కంటే ఎక్కువగా కనీసం 25 పతకాలు సాధించాలనే లక్ష్యంతో క్రీడల బరిలోకి భారత్ అథ్లెట్లు దిగుతున్నారు.




## జపాన్ ఓపెన్ టోర్నీ సింగిల్స్‌లో..

# ముగిసిన భారత్ మహిళల తొలి పోరు

### అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ నిరాశే

**ఢిల్లీ:** భవిష్యత్ ఆశా కిరణాలుగా భావిస్తున్న ముగ్గురు భారత్ యువ క్రీడాకారిణులకు జపాన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీ నిరాశను మిగిల్చింది. జపాన్‌లోని యెకోహామా వేదికగా ప్రారంభమైన ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో బరిలోకి దిగిన ముగ్గురు భారత్ షట్లర్లు మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్, అషిమత చాలిహా తొలి రౌండ్‌ను కూడా దాటలేకపోయారు. అషిమత 16-21, 12-21తో టాప్ సీడ్ చైనీస్ తైపీకి చెందిన తైజుయింగ్‌చేతిలోను, మళవిక 21-23, 19-21తో ఉక్రెయిన్‌కు చెందిన పోలీనా బురోవా చేతిలోను, ఆకర్షి 13-21, 12-21తో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా యున్ చేతిలో ఓటమి చవిచూశారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 18-21తో ఇండోనేషియాకు చెందిన రెహాన్-లీసా కుసుమవతి జోడీ చేతిలో పరాజయం పాలైంది. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ స్టార్స్ పివీ సింధు, లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ఈ టోర్నీకి దూరంగా ఉన్నారు.




## రేసింగ్‌లోకి అక్కినేని నాగ చైతన్య టీమ్

### హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజి కొనుగోలు

**ఢిల్లీ:** తెలుగు సినీ హీరో అక్కినేని నాగ చైతన్య తనకు అత్యంత ప్రీతిపాత్రమైన రేసింగ్ రంగంలోకి అడుగు పెట్టారు. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్)లో పోటీపడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడంతో ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్) ఆధ్వర్యంలో జరిగే ఫార్ములా-4లో భాగమయ్యాడు. ఈ సీజనుకు సంబంధించి ఈ నెల 24 నుండి ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రారంభం కానుంది.

## క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో గుకేశ్ గేమ్ డ్రా




**ఢిల్లీ:** సింక్‌ఫీల్డ్ కప్ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ డ్రాతో ప్రారంభించాడు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన తొలి రౌండ్ గేమ్‌ను గుకేశ్ 28 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. డింగ్ లిరెన్, గుకేశ్ మధ్య ఈఏడాది నవంబరులో సింగపూర్ వేదికగా ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరూ తలపడటం విశేషం. ఇక భారత్‌కు చెందిన మరో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద కూడా తన తొలి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్‌తో జరిగిన గేమ్‌ను ప్రజ్ఞానంద 36 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. మొత్తం 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్లు అమెరికాకు చెందిన ఫాబియానో కరువానా, ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా, అమెరికాకు చెందిన వెస్లీ సో, నెదర్లాండ్స్‌కు చెందిన అనిశ్ గిరి, చైనాకు చెందిన డింగ్ లిరెన్, రష్యాకు చెందిన నెపోమ్‌నిషి, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి వాచెర్ లెగ్రాఫ్, నొదిర్‌బెక్ మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ గవర్నర్లలో శక్తికాంత దాస్ టాప్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బిఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్ర స్థానం దక్కింది. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్‌బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024 లో శక్తికాంత దాస్‌కు 'ఏప్లస్' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బిఐ వెల్లడించింది. ఏప్లస్ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంకు గవర్నర్‌లకు ఇవ్వగా, అందులో దాస్ అగ్ర స్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పని తీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏప్లస్ రేటింగ్ పొందిన కేంద్రబ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్‌సన్, స్విట్జ్‌ర్లాండ్ గవర్నర్‌థామస్ జె జోర్డాన్ ఉన్నారు.



# మేడిన్ ఇండియా టూవీలర్ల జోరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశీయంగా తయారైన ద్విచక్ర వాహనాల ఎగుమతులు ఈయేడాది ఏప్రిల్-జులైలో 12.48 లక్షల యూనిట్లు నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇదేకాలంతో పోలిస్తే 14శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. దేశీయంగా అమ్మకాలు తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కంపెనీలకు కాస్త ఊరట కలిగించే విషయం. అలాగే టూవీలర్ల తయారీ విషయంలో భారత్ అనుసరిస్తున్న నాణ్యత, భద్రత ప్రమాణాలకు ఈ గణాంకాలు నిదర్శనం. 2024 జులైతో ముగిసిన నాలుగు నెలల్లో మోటార్ సైకిళ్లు 13శాతం వృద్ధితో 10,40,226 యూనిట్లు వివిధ దేశాలకు సరఫరా అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా ఏకంగా 83శాతానికి పెరిగింది. స్కూటర్ల ఎగుమతులు 21శాతం అధికమై 2,06,006 యూనిట్లుగా ఉంది. టూవీలర్స్ ఎగుమతుల్లో బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ కో, హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా, ఇండియా యమహా మోటార్, హీరో మోటో కార్ప్, సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా టాప్ లో కొనసాగుతున్నాయి. ద్విచక్ర వాహనాల ఎగు మతుల్లో బజాజ్ ఆటో అగ్రస్థానంలో నిలిచింది. ఈ కంపెనీ 5శాతం వృద్ధితో ఏప్రిల్-జులైలో 4,97,114 యూనిట్లు నమోదు చేసింది. ఇందులో 4,97,112 యూనిట్లు మోటార్ సైకిళ్లు ఉండడం విశేషం. టివిఎస్ మోటార్స్ అండ్ స్కూటర్స్ 76శాతం దూసుకెళ్లి 1,82,542 యూనిట్లు, ఇండియా యమహా మోటార్ 28శాతం అధికమై 79,082యూనిట్లు, హీరో మోటోకార్ప్ 33శాతం పెరిగి 73,731 యూనిట్లను విదేశాలకు సరఫరా చేశాయి. సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా 30శాతం క్షీణించి 64,103 యూనిట్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ 2శాతం వృద్ధితో 28,278 యూనిట్లు, పియాజియో వెహికిల్స్ 56శాతం దూసుకెళ్లి 9,673యూనిట్ల ఎగుమతులను సాధించాయి. బైక్స్‌లో బజాజ్ ఆటో, టివిఎస్‌మోటార్ కో, హోండా, స్కూటర్స్‌లో హోండా, టివిఎస్ మోటార్, ఇండియా యమహా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.



# ఓరియెంట్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రముఖ ఐటి సొల్యూషన్స్ సంస్థ ఓరియెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బుధవారం ప్రారంభమైంది. శుక్రవారం 23వ తేదీ వరకు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. షేరు ధరల శ్రేణిని రూ.195-206గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.215 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఓరియెంట్ టెక్ రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.95 కోట్లు విలువ చేసే 46 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల నుంచి రూ.79.95 కోట్లు మూలధన వ్యయాలు, రూ.10.35 కోట్లు ముంబైలో కార్యాలయాల ప్రాంగణ కొనుగోలు కోసం కేటాయించనున్నట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు రూ.14,832తో కనీసం 72 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. యేళ్లుగా ఓరియెంట్ టెక్నాలజీస్ ఐటి ఇన్‌ఫ్రా, ఐటి ఆధారిత సర్వీసులు, క్లౌడ్, డేటా మేనేజ్‌మెంట్ సేవలకు చెందిన ప్రత్యేక విభాగాలకు వివిధ రకాల ఉత్పత్తులు, పరిష్కారాలను అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్‌లోని బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా, ఐటి, ఐటిఇఎస్, ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లోని కంపెనీలు ఓరియెంట్ టెక్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. కోల్ ఇండియా, మజ్‌గావ్ డాక్, జ్యోతిల్యాబ్స్, ఎసిబి, బ్లూచిప్, ట్రేడ్‌బుల్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థకు ముంబై, పుణె, అహ్మదాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో విక్రయ, సేవా కేంద్రాలున్నాయి. సింగపూర్‌లోనూ ఒక శాఖఉంది. 2024 జూన్ 30 నాటికి ఓరియెంట్ టెక్ ఆర్డర్ బుక్ విలువ రూ.101.20 కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కార్యకలాపాల ఆదాయం రూ.602.89 కోట్లుగా నమోదైంది. పన్నుల తర్వాత లాభం వార్షిక ప్రాతిపదికన 38.30 కోట్ల రూపాయలకు నుంచి 41.45 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎలారా కేపిటల్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్‌ఎస్‌ఇలో నమోదు కానున్నాయి.




# కియా, టెస్లా కార్ల రీకాల్..

**ముంబై, ఆగస్టు 21:** కార్ల తయారీలో పలు లోపాల కారణంగా దక్షిణ కొరియాలో లక్షలకుపైగా కార్లను ప్రముఖ వాహన తయారీ కంపెనీలు కియా, టెస్లా, ఫోర్డ్ మోటార్, జీఎం కంపెనీలు లక్షకుపైగా కార్లను వెనక్కి తీసుకున్నాయి. విడిభాగాలు, సాఫ్ట్‌వేర్ లోపాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఏడు వేర్వేరు మోడళ్లకు సంబంధించి మొత్తం 1,03,543 యూనిట్లను కంపెనీలు వెనక్కి తీసుకున్నాయి. టెస్లా మోడల్ వై కారులో హుడ్ సాఫ్ట్‌వేర్‌లో లోపం, కియా ప్రైడ్ కాంపాక్ట్ కార్లలో హైడ్రాలిక్ ఎలక్ట్రిక్ కంట్రోల్ యూనిట్, ఫోర్డ్ లింక్లన్ ఎంకెఎక్స్ ఎస్‌యువిలో బ్రేక్ బూస్టర్‌లో లోపాలు, జీఎం కాడిల్లాక్ లిరిక్ ఆల్ ఎలక్ట్రిక్ సెడాన్‌లో ఎలక్ట్రానిక్ బ్రేక్ కంట్రోల్ మాడ్యూల్‌లో లోపాలను గుర్తించిన కంపెనీలు వాటిని వెనక్కి పిలిపించాయి. ఆయన వాహనాలను ఉపయోగిస్తున్న వాహనదారులు వెంటనే వెనక్కి తీసుకున్నాయి. ఎయిర్ బ్యాగ్ మాడ్యూల్‌లో తప్పిదాలు, రెండో వరుస సీట్లలో ఎర్రర్ వంటి లోపాలను కూడా వీటిలో గుర్తించారు. అయితే ఇవే లోపాలు ఇండియాలోనూ ఉన్నాయా? లేవా? అన్న దానిపై ఆయా కంపెనీలు స్పష్టత ఇవ్వలేదు.



# డెకాథ్లాన్ రూ.933 కోట్లు పెట్టుబడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఫ్రెంచ్‌కు చెందిన ప్రముఖ స్పోర్ట్స్ రిటైలర్ డెకాథ్లాన్ ఇండియాలో తన కార్యకలాపాలను మరింత విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు బుధవారం తెలిపింది. రాబోయే కాలంలో దేశంలో దాదాపు రూ.933 కోట్లు పెట్టుబడికి కట్టుబడి ఉన్నామని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. కంపెనీ తన విస్తరణలో భాగంగా వచ్చే 5 సంవత్సరాలలో 190 స్టోర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉండాలని యోచిస్తోందని డెకాథ్లాన్ ఇండియా సిఇఒ శంకర్ ఛటర్జీ తెలిపారు. అలాగే వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో తమ వ్యాపారం రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు. దీంతో పాటు కంపెనీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి తన డిజిటల్ ఛానెల్‌ని మెరుగు పరచడానికి కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తుంది. డెకాథ్లాన్ సంస్థ ద్వారా అమ్ముడవుతున్న వస్తువులలో 68 శాతం స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే. డెకాథ్లాన్ గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో 8శాతం భారతదేశ తయారీ నుంచి వస్తున్నవే ఉన్నాయి. 2026 నాటికి డెకాథ్లాన్ ఇండియా దేశీయ తయారీని 85శాతానికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఛటర్జీ చెప్పారు. డెకాథ్లాన్ ప్రతి సంవత్సరం 10-15 కోట్ల స్టోర్‌లను జోడించాలని యోచిస్తోంది. విస్తరణలో భాగంగా ఆన్‌లైన్ అమ్మకాలను వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తుంది. డెకాథ్లాన్ గ్లోబల్ చీఫ్ రిటైల్, కంట్రీస్ ఆఫీసర్ స్టీవ్ డైక్స్ మాట్లాడుతూ, ఉత్పత్తుల అమ్మకాలలో భారత్ కంపెనీకి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ అనేక అవకాశాలు ఉన్నాయి. మరింత మంది భారత్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఐదేళ్లలో డెకాథ్లాన్‌కు భారత్ దాని మొదటి ఐదు ప్రపంచ మార్కెట్లలో ఒకటిగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు ఏవీ పెద్దగా లేకపోవడంతో సూచీలు స్వల్ప శ్రేణిలో కదలాడాయి. ఆఖర్లో కొన్ని ఎఫ్ఎంసిజి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కారణంగా సూచీలు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,667 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా 80,626.38-80,952.83 పాయింట్ల లాభనష్టాల మధ్య సూచీ కదలాడింది. చివరికి 102 పాయింట్ల లాభంతో 80,905 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 71 పాయింట్లు పెరిగి 24,770.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది. సెన్సెక్స్30 సూచీలో టైటాన్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,543 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.